ninadam.in

తెలుగు దినపత్రిక


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, సెప్టెంబర్ 13, 2025 | సంపుటి - 21 | సంచిక 359 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam





### ఉపరాష్ట్రపతిగా

# రాధాకృష్ణన్ ప్రమాణం

## రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము

## హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్12(నినాదం):**

భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు–, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

### రాష్ట్రపతి భవన్‌లో ధన్‌ఖడ్

రాజీనామా తరవాత తొలిసారి దర్శనం

వెంకయ్య నాయుడుతో కులాసా కబుర్లు

2

### దక్షిణ భారత కుంభమేళాగా

# గోదావరి పుష్కరాలు

- భక్తుల కోసం శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు
- తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు
- పుష్కరాలపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్12(నినాదం):**

గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు– చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు– చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు– పుష్కరాల ఏర్పాట్లు–, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు–, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు– మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి

▸▸తరువాయి2లో..

### ఉపరితల ఆవర్తనంతో

# బంగాళాఖాతంలో అల్పపీడనం



- తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం
- హైదరాబాద్ మూసీకి వరదపోటు
- మానేరు వాగులో చిక్కుకు పోయిన ట్రాక్టర్లు

**హైదరాబాద్, (నినాదం):**

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిరదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న రెండురోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడిరచింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఆదివారం వరకు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం,

▸▸తరువాయి2లో

### ఈ యేడాది చివర్లో

# భారత్‌కు ట్రంప్

క్వాడ్ దేశాధినేతల సమావేశాల్లో పాల్గొనే ఛాన్స్



**వాషింగ్టన్, నినాదం:**

రష్యా చమురు కొనుగోలు కారణం చూపి ట్రంప్ విధించిన భారీ సుంకాలతో భారత్–అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య సుంకాల వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు– చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఈ ఏడాది చివర్లో భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు– భారత్‌కు కాబోయే

▸▸తరువాయి2లో..

# పాఠశాలలో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటుకు చర్యలు

## విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్న సర్కార్

- ప్రతి విద్యార్థి గొప్పస్థాయికి చేరాలి
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

ప్రభుత్వ పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన ఏ ఐ లాబ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో 2 కోట్ల 30 లక్షలతో నిర్మించిన కేజీబీవీ జూనియర్ కళాశాల భవన ప్రారంభోత్సవం, వివిధ గ్రామాల్లో 70 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారుల నిర్మాణానికి, 72 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి భవనాలు, 7 గ్రామ పంచాయతీల్లో 1 కోటి 40 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్

▸▸తరువాయి2లో..

### సుప్రీంకోర్టు ఆవరణలో

# నిషేధాజ్ఞలు

## రీల్స్ తదితర కార్యకలాపాల నిషేధం



**న్యూఢిల్లీ, నినాదం:**

సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సెప్టెంబరు 10న జారీచేసిన ప్రకటనలో మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన

▸▸తరువాయి2లో..

# హ్యూమన్ ట్రాఫికింగ్ అండ్ బాండెండ్ లేబర్

## మీడియా అకాడమీ ఆధ్వర్యంలో 16న వర్క్ షాప్

**హైదరాబాద్, నినాదం:**




తెలంగాణ మీడియా అకాడమీ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా ఈనెల 16న మంగళ వారం ఉదయం 10:00 గంటలకు 'హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్' అంశాలపై ప్రత్యేక మీడియా వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం మీడియా ప్రతినిధులకు అవగాహన పెంపొందించేలా, ఈ నేరాల తీవ్రతను అర్థం చేసుకోవడం, బాధితుల పట్ల ప్రదర్శించే వైఖరి లక్ష్యంతో ఏర్పాటు చేసారు. ఈ వర్క్ షాప్‌లో 'హ్యూమన్

▸▸తరువాయి2లో..



### భారీ వర్షాల హెచ్చరిక

# కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా

**హైదరాబాద్, నినాదం:**

కామారెడ్డిలో 15న జరగనున్న సభను టీపీసీసీ వాయిదా వేసింది. భారీ వర్షాల సూచనతో సభను వాయిదా వేసినట్లు తెలిపింది. సభ తిరిగి ఎపుడు నిర్వహిస్తామనేది త్వరలో చెబుతామని ప్రకటించింది. బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి గడ్డ మీద నుంచే రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న బీజేపీ సర్కారు మీద సమర శంఖం పూరించేందుకు కాంగ్రెస్ సిద్ధమైన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలోనే సెప్టెంబర్

▸▸ 2లో..

### ఆదివాసీ కోయ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం

# సమ్మక్క, సారలమ్మ గద్దెల అభివృద్ధి

- మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సుస్పష్టం
- మేడారం జాతర అభివృద్ధిపై మంత్రుల రివ్యూ సమావేశం
- సమగ్రంగా సమీక్షించి.. సూచనలు అందజేసిన మంత్రులు



**హైదరాబాద్, నినాదం:**

ఆసియా ఖండంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ జాతరను మరింత విస్తృతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందు కదులుతుంది. ఆదివాసీ కోయ సంస్కృతి సంప్రదాయాలు, మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేపడుతున్నామని రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లానుపై శుక్రవారం సచివాలయంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారిక కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్.సి. అభివృద్ధి మైనారిటీ

▸▸తరువాయి2లో..



### కూకట్‌పల్లిలో జోయ్‌అలుక్కాస్

# 2వ షోరూమ్ ప్రారంభం

**హైదరాబాద్, నినాదం:**

ప్రపంచ ప్రసిద్ధ జ్యువెలరీ బ్రాండ్ జోయ్‌అలుక్కాస్, తెలంగాణలోని కూకట్‌పల్లిలో తమ రెండవ కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. ఈ షోరూమ్‌ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ కార్పొరేటర్ రోజా దేవి, జోయ్‌అలుక్కాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఆంటోని జోస్, థామస్ మాథ్యూ, సీఓఓ హెన్రీ జార్జ్, హెడ్–రిటైల్ రాజేష్ కృష్ణన్, హెడ్–మార్కెటింగ్ అనిష్ వర్గీస్, రీజినల్ మేనేజర్ సునీల్ పి.ఎస్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు– రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటు–పాట్లు– లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు– చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు– అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటు–ంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు– అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు– వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు– భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. అలాగే, మహా కుంభమేళాతో పాటు– గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## సమ్మక్క, సారలమ్మ గద్దెల అభివృద్ధి

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్ సమీక్షించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధునీకరణ పనులకు తుది ఆమోదం తెలిపిన తరువాత తక్షణమే పనులు ప్రారంభించి వంద రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు మంత్రులు సూచించారు. భక్తులకు మరింత సౌకర్యవంతముగా ఉండేలా చేపట్టే ఆధునీకరణ పనుల్లో గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని ఆదేశించారు. పనుల్లో ఆదివాసీ కోయ సాంప్రదాయం స్పష్టంగా కనిపించాలని... అందుకు సంబంధించిన విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారని గుర్తు చేశారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్

అమెరికా రాయబారి సెర్గీ గోర్ వెల్లడిరచారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నట్లు– తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వివరించారు. 2017లో భారత్, జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాలు క్వాడ్ కూటమిని ఏర్పాటు– చేశాయి. నాలుగు అగ్రదేశాలతో ఏర్పడిన కూటమి అధినేతలు 2021 సెప్టెంబరు 24న వాషింగ్టన్‌లో తొలిసారి భేటీ– అయ్యారు. ఇక గతేడాది సదస్సుకు అమెరికా ఆతిథ్యం ఇచ్చింది. ఈ సారి క్వాడ్ దేశాధినేతల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. నవంబరులో న్యూఢల్లీలో జరగబోయే సదస్సుకు ఆయా దేశాధినేతలు హాజరు కానున్నారు. ఈ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశం ఈ ఏడాది జనవరిలో అమెరికాలో జరిగిన విషయం తెలిసిందే.

## ఉపరితల ఆవర్తనంతో బంగాళాఖాతంలో అల్పపీడనం

సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో మానేరు వాగుకు ఇంతకింతకూ పెరుగుతూ భయంకరంగా ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం ఇసుక కోసం వెళ్లిన ట్రాక్టర్లు మానేరు వరదలో చిక్కుకున్నాయి. ఎనిమిది ట్రాక్టర్లు వరదల్లో చిక్కుకోవడంతో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిల్లపల్లి– ఒడేడ్ గ్రామాల మధ్య గల మానేరు వాగులోకి ఇసుకకోసం వెళ్లిన 8 ట్రాక్టర్లు వరదలో చిక్కుకున్నాయి. మొదట అంతగా వరద లేకపోవడంతో ఇసుకను తవ్వుతూ ఉన్నారు. ఉన్నట్లుండి ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగటంతో ట్రాక్టర్లను అక్కడే వదిలేసి డ్రైవర్లు, కూలీలు వెంటనే బయటకు పరుగెత్తారు. ప్రవాహం పెరుగుతుండటంతో పరిస్థితి భయంకరంగా తయారైంది. వరద ఉధృతికి ట్రాక్టర్లు ఒరిగి పోయిన దృశ్యాలు ఆంతోళన కలిగిస్తున్నాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు పోలీసులు. వెంటనే అక్కడికి చేరుకుని సిబ్బందితో కలిసి సహాయక చర్యలు స్థానిక పోలీసులు చేపట్టారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద పోటెత్తడంతో ఉస్మాన్ సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో జలమండలి అధికారులు గండిపేట జలాశయం ఆరు గేట్లను నాలుగు అడుగుల మేర పైకి ఎత్తి 2652 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న మూసీలోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలోకి 2000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని అధికారులు తెలిపారు. మరోవైపు గేట్లు– ఎత్తడంతో మూసీలో వరద ఉధృతి మరింత పెరిగింది. నార్సింగి, మంచిరేవుల మధ్య ఉన్న కల్వర్టు పైనుంచి ఈ వరద నీరు ప్రవహించడంతో అధికారులు ఇరువైపులా రాకపోకలను నిలిపివేశారు. మూసీలో వరద ప్రవాహం అధికంగా ఉండటంతో మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు లోతట్టు– ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ పరిధిలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. న్యాళ చెరువు, ఆకునూరు ఊర చెరువు సహా పలు కుంటలు వరదనీటితో నిండిపోయాయి. దీంతో పలు గ్రామాల్లో పంటపొలాలు నీట మునిగాయి. సోమారంలో ఆదర్శ పాఠశాల పరిసరాలు జలమయమయ్యాయి. అక్కడి వసతి గృహం చుట్టూ మోకాలి లోతు నీరు చేరింది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని బొమ్మకల్ వద్ద కల్వర్టుపై వరద ఉధృతి అధికంగా ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెనుకేపల్లి తుమ్మలచెరువు మత్తడి పడుతుండడంతో అటు–వైపు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటు–న్నారు. మరో మూడు రోజుల పాటు– భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదాపూర్ తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై తిరుపతి కోరారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దన్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం రాత్రి సైదాపూర్‌లో 102 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు– అధికారులు తెలిపారు.

# పాఠశాలలో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటుకు చర్యలు..

మొదటిపేజీ తరువాయి



ఇంటర్నెట్ ద్వారా ప్రతి గ్రామానికి సాంకేతికత అందించేలా ఆలోచనలు చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా విద్యారంగానికి అవసరమైన కీలక మార్పులు తీసుకురానున్నామన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యకు పెద్ద పీట వేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. నాణ్యమైన విద్యాబోధనకు డీఎస్సీ నిర్వహించి టీచర్ల నియామకం చేపట్టామని, 10 సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని తెలిపారు. విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి తమ కాళ్ళపై తాము నిలబడాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. నా కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బంది లేకపోవడం వల్ల నన్ను ఆంగ్లమాధ్యమంలో చదివానని, నాలాగే విద్యార్థులు ఇంగ్లీష్ లో చదవాలని, బాలికా విద్యకు ఇబ్బంది కలగకూడదని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో మన ప్రాంతానికి పెద్ద ఎత్తున కెజిబివి, మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు ఒక ప్లాన్ ప్రకారం ప్రతి రోజు ఏదో ఒక పుస్తకం ఖచ్చితంగా చదవాలని, చదివిన చదువు తప్పక ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందన్నారు. గ్రామంలో ఒక్కరు చదువుకున్నా వారు మాత్రమే కాకుండా మొత్తం గ్రామమే బాగుపడుతుందని తెలిపారు. 10 వతరగతి పరీక్షలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. కెజిబివిలో 10 వతరగతి విద్యార్థులకు టి ఫైబర్ ద్వారా ఏ.ఐ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగి మన గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

### అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి మంత్రి శ్రీధర్‌బాబు

గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణాలల్లో నాణ్యత పాటించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మహాముత్తారం మండలం బోర్లగూడెంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్ వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారు మూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, అంగన్ వాడి కేంద్రాలు, పంచాయతీ భవనాలు వంటి ప్రజా సదుపాయాలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. పేదల జీవితాల్లో మార్పుకు కృషి చేస్తున్నామని ఆ క్రమంలోనే రేషన్ కార్డులు, పేదలకు, సన్న బియ్యం, 200 లోపు యూనిట్లకు ఉచిత విద్యుత్తు, 500లకే సబ్సిడీపై సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఈ.జి.ఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కోట రాజాబాపు, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని తిరుమల సమ్మయ్య, డీఈఓ రాజేందర్, ఈ ఈలు, కెజిబివి ఎస్ ఓ పుష్పవతి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జనసంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

## రాష్ట్రపతి భవన్‌లో జగదీప్ ధన్‌ఖడ్

మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎట్టకేలకు దర్శనమిచ్చారు. ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. రాజీనామా అనంతరం ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించడం ఇదే తొలిసారి. ప్రొటోకాల్ ప్రకారం.. ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఆయన నిర్ణయం అందరినీ షాక్‌కు గురి చేసింది. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోయారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వచ్చారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. ధన్‌ఖడ్‌ను తాము చేరుకోలేకపోతున్నామని, ఆయన ఎక్కడ ఉన్నారంటూ ప్రశ్నించారు. ఆయన ఆరోగ్యంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసినప్పటి నుంచి ధన్‌ఖడ్ గురించి ఎలాంటి సమాచారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన భద్రతపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది..? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా..? అని ప్రశ్నించారు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ ఎంపీలు ప్రయత్నించినట్లు– చెప్పారు. కానీ, ఆయన్ని చేరుకోలేకపోతున్నట్లు– వెల్లడిరచారు. ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలో జూలై 21 రాజీనామా తర్వాత అదృశ్యమైన ధన్‌ఖడ్.. ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అధికారిక కార్యక్రమానికి హాజరై తనపై వస్తున్న వార్తలకు చెక్ పెట్టారు. ప్రమాణ స్వీకరం కార్యక్రమంలో మరో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పక్కనే కూర్చుని సంభాషిస్తూ కనిపించారు. ఎంతో ఉల్లాసంగానూ ఉన్నారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు– తెలిపారు.

## హ్యూమన్ ట్రాఫికింగ్ అండ్ బాండెండ్ లేబర్

ట్రాఫికింగ్ బాండెడ్ లేబర్‘ బాధితుల పునరావాసం, న్యాయపరమైన, సమాజపరమైన మద్దతు అంశాలపై నిపుణులు ప్రసంగించ నున్నారు. అలాగే, మీడియా పాత్ర, బాధితుల గౌరవాన్ని కాపాడుతూ సమగ్ర కథనాలను తయారు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి. సివిల్ సొసైటీ– ప్రతినిధులు, న్యాయ నిపుణులు, అనుభవజ్ఞులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ వేదిక జర్నలిస్టులు, ఎడిటోరియల్ టీంలకు అత్యంత ఉపయోగకరంగా ఉండనుంది. తెలంగాణ మీడియా అకాడమీ ఈ సమస్యపై జర్నలిజానికి అవసరమైన అవగాహనను పెంచే లక్ష్యంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ వస్తోంది. ఈ రంగంలో దేశవ్యాప్తంగా చేసిన అవిశ్రాంత సేవను మనందరికీ పరిచయం చేస్తూ, న్యాయ వ్యవస్థతో కలిసి పని చేస్తోంది. ఈ వర్క్ షాప్‌లో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు 15న మధ్యాహ్నం 1-00 గంట వరకు తమ పేరు, సంస్థ పేరు, హోదా మరియు పని చేస్తున్న ప్రదేశంతో పాటు– తమ మొబైల్ నెంబర్ ను ఈ కార్యాలయ మేనేజర్ సెల్ నెంబర్ 7093600977 కు వాట్సాప్ ద్వారా రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ముందుగా నమోదు చేసుకున్న మొదటి 70 మంది జర్నలిస్టులకు మాత్రమే ఈ వర్క్ షాప్ లో పాల్గొనుటకు అనుమతించబడును.

## కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా

15న కామారెడ్డిలో భారీ బహిరంగసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు– చేస్తోంది. భారీ సభ నిర్వహించడం బీజేపీ మీద ఒత్తిడి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. కామారెడ్డి సభకు కనీసం 2 లక్షల మందిని సమీకరించాలని పార్టీ నాయకులు టార్గెట్ గా పెట్టుకున్నారు. కామారెడ్డి, నిజామాబాద్, రాజన్న సిరిసిల్లా జిల్లాల నుంచి ప్రధానంగా జనాన్ని తరలించాలని భావిస్తు న్నారు. ఈ జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పీసీసీ లీడర్లు జనాలను తరలించే విషయంలో చర్చిస్తున్నారు. కామారెడ్డికి దగ్గరగా ఉండే మండలాలపై ఫోకస్ పెట్టాలని సూచిస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రానుండడంతో గ్రామ, మండలస్థాయి లీడర్లు కూడా ఉత్సాహం పడనిచ్చే అవకాశం ఉందని ఆశిస్తున్నారు. ఈ సభకు కాంగ్రెస్ జాతీయ స్థాయి నాయకులు హాజరు కావచ్చునని తెలుస్తోంది.

## సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు

ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్‌లో మాత్రమే నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కోర్టు ప్రాంగణంలో అధికారిక వినియోగానికి మినహా, వీడియోగ్రఫీ, రీల్స్ చేయడానికి, ఫొటోలు తీయడం కోసం ఉపయోగించే ఫోన్స్, కెమెరా, -ట్రైపాడ్, సెల్ఫీ స్టిక్ వంటి పరికరాలను న్యాయస్థానం నిషేధించింది. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై బార్ అసోసియేషన్ లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలి. మీడియా సిబ్బంది, నిబంధనలను అతిక్రమిస్తే ఆ మీడియాకి నెల పాటు– ప్రాంగణంలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వవచ్చు. కోర్టు సిబ్బంది లేదా రిజిస్ట్రీ, సంబంధిత ఉన్నత అధికారులు ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తూ.. వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం అని సర్క్యులర్‌లో పేర్కొంది.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

ప్రాంతీయ కార్యాలయం: 3-6-262/6, 3వ అంతస్తు, తిరుమల ఎస్టేట్, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029

అనుబంధము -8

**బంగారు వేలము ప్రకటన**

**వార్తాపత్రికలో ప్రచురణ కోసం వేలం అమ్మకపు నోటీసు**

దిగువ తెలిపిన రుణ గ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా, తమ లోన్ ఖాతాలలో గల బకాయిలను సకాలంలో చెల్లించడంలో మీరు విఫలమయ్యారు. ఈ విషయమై రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు పంపిన నోటీసులు బట్వాడా కాకుండా బ్యాంకుకు తిరిగి వచ్చాయి. కనుక, మీరు మీ రుణ ఖాతాలలోని బకాయిలు మరియు ఇతర సంబంధిత ఛార్జీలను తక్షణమే చెల్లించి, తాకట్టు పెట్టిన భద్రతా ఆస్తులను 26.09.2025 (తేది)న లేదా ఆలోగా విడిపించుకోవలసిందిగా విజ్ఞప్తి. తదుపరి ఎటువంటి నోటీసు లేకుండా, బ్యాంకు విచక్షణ మేరకు నిర్దేశించిన తేది 29.09.2025న (మ. 02.00 గం॥లకు) లేదా ఆ తరువాత ఏదైనా అనుకూలమైన తేదీన బ్యాంకు కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం ద్వారా ఆ భద్రతా ఆస్తులను రుణగ్రహీతల యొక్క ఖర్చులపై విక్రయించడం జరుగుతుందని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర.సం. | రుణము తేది | రుణ నెం. | రుణగ్రహీత పేరు మరియు చిరునామా | వేలం ప్రదేశం (బ్రాంచ్ చిరునామా మరియు సంప్రదించు నెం. |
|---|---|---|---|---|
| 1. | 12-09-2023 | 25680600007408 | శ్రీ తారక నాగ రాజు, నివాసం: 13-11-23, సరూర్‌నగర్, కెవి రంగారెడ్డి, హైదరాబాద్-500060 | బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆదర్శ్ నగర్ బ్రాంచ్, నివాసం: 1-1-336/88, ఆదర్శ్ నగర్, వివేక్ నగర్, చిక్కడపల్లి, హైదరాబాద్-500020. సంప్రదించు నెం. 9490174311. ఇ-మెయిల్: adahyd@bankofbaroda.com |
| 2. | 04-05-2024 | 09540600003318 | శ్రీ సంతోష్ ఇంగలె, నివాసం: 13-1-423 13, రాజ్గర్, ఖాన్‌పేట్, అప్పర్ ధూల్‌పేట్, హైదరాబాద్-500006 | బ్యాంక్ ఆఫ్ బరోడా, ఖైరతాబాద్ బ్రాంచ్, నివాసం: 6-1-84, సెక్రటేరియట్ రోడ్, పి బి నెం. 49, ఖైరతాబాద్, హైదరాబాద్-500004. సంప్రదించు నెం. 9988511992. ఇ-మెయిల్: khaira@bankofbaroda.com |
| 3. | 10-04-2025 | 25680600007710 | శ్రీ వెంకట సుబ్బయ్య బొమ్మ, నివాసం: 1 1 336 118, వివేక్‌నగర్, చిక్కడపల్లి, హైదరాబాద్-500020. | బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆదర్శ్ నగర్ బ్రాంచ్, నివాసం: 1-1-336/88, ఆదర్శ్ నగర్, వివేక్ నగర్, చిక్కడపల్లి, హైదరాబాద్-500020. సంప్రదించు నెం. 9490174311. ఇ-మెయిల్: adahyd@bankofbaroda.com |
| 4. | 10-04-2025 | 25680600007711 | శ్రీ వెంకట సుబ్బయ్య బొమ్మ, నివాసం: 1 1 336 118, వివేక్‌నగర్, చిక్కడపల్లి, హైదరాబాద్-500020. | బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆదర్శ్ నగర్ బ్రాంచ్, నివాసం: 1-1-336/88, ఆదర్శ్ నగర్, వివేక్ నగర్, చిక్కడపల్లి, హైదరాబాద్-500020. సంప్రదించు నెం. 9490174311. ఇ-మెయిల్: adahyd@bankofbaroda.com |
| 5. | 22-03-2024 | 64640600003029 | శ్రీ మల్లం శ్రీనివాస్, ఇంటి నెం. 8 3 231 ఎ 79 1, 2వ అంతస్తు, ఎస్‌కె నగర్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-500045 | బ్యాంక్ ఆఫ్ బరోడా, మధురానగర్ బ్రాంచ్, నివాసం: 8-3-678/42/23, నవోదయ కాలనీ రోడ్, గణపతి కాంప్లెక్స్ దగ్గర, ఎల్లా రెడ్డి గూడ, హైదరాబాద్, తెలంగాణ-500073 సంప్రదించు నెం. 9492263656 ఇ-మెయిల్: VJSRNC@bankofbaroda.com |
| 6. | 03-08-2021 | 64640600001164 | శ్రీ శ్రీ రాములు మంగలి, 8-3-231/ఎ/464/ఎ, శ్రీకృష్ణ నగర్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-500045 | బ్యాంక్ ఆఫ్ బరోడా, మధురానగర్ బ్రాంచ్, నివాసం: 8-3-678/42/23, నవోదయ కాలనీ రోడ్, గణపతి కాంప్లెక్స్ దగ్గర, ఎల్లా రెడ్డి గూడ, హైదరాబాద్, తెలంగాణ-500073 సంప్రదించు నెం. 9492263656 ఇ-మెయిల్: VJSRNC@bankofbaroda.com |
| 7. | 27-02-2023 | 06440600005413 | శ్రీ దాయల చంద్రశేఖర్, నివాసం: 3 4 52/1, లింగంపల్లి, రాఘవేంద్ర స్వామి టెంపుల్ లేన్ ఎదురుగా, కాచిగూడ, హైదరాబాద్-500027 | బ్యాంక్ ఆఫ్ బరోడా, బర్కత్‌పుర బ్రాంచ్, నివాసం: ఇంటి నెం. 3-4-490/బి, బర్కత్‌పుర, కాచిగూడ, హైదరాబాద్-500027. సంప్రదించు నెం. 9825550130. ఇ-మెయిల్: Barkat@Bankofbaroda.Com |
| 8. | 14-02-2024 | 06440600006025 | శ్రీమతి కెల్ల యేసు, నివాసం: 12 11 833 4 43, ఎల్ఎన్ నగర్, హనుమాన్ టెంపుల్ దగ్గర, వారాసిగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్-500061 | బ్యాంక్ ఆఫ్ బరోడా, బర్కత్‌పుర బ్రాంచ్, నివాసం: ఇంటి నెం. 3-4-490/బి, బర్కత్‌పుర, కాచిగూడ, హైదరాబాద్-500027. సంప్రదించు నెం. 9825550130. ఇ-మెయిల్: BARKAT@bankofbaroda.com |

తేది: 12.09.2025,
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



Protium

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**

(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)

నమోదిత కార్యాలయం: నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకము ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(ల) కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టగా వాటిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికముగా స్వాధీనం చేసుకున్నారు. ఇక మీదట ప్రోటియం ఫైనాన్స్‌గా రెఫర్ చేయబడును. సదరు సెక్యూర్డ్ ఆస్తులు "ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే మరియు అక్కడ ఏదైతే ఉందో అదే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును. మేము వెబ్‌సైట్: http://bankauctions.in/ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుచున్నామని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| 1. ఖాతా నెంబర్ 2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత 3. తనఖాదారుల పేరు | 4. డిమాండ్ నోటీసు తేది 5. సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం 6. భౌతికముగా స్వాధీనతా తేది 7. తేదీ నాటికి మొత్తం | 8. ఆస్తి/ఆస్తుల యొక్క వివరణలు | 9. రిజర్వు ధర 10. బయానా 11. బిడ్డు పెంపుదల మొత్తం (రూ.లలో) | 12. ఇ-వేలం తేది మరియు సమయం 13. బయానా దాఖలుకు ఆఖరి తేది 14. తనిఖీ తేది |
|---|---|---|---|---|
| 1. GS005LAP2173022 2. (ఎ) స్టే అండ్ సెదాని ప్రొప్రైటర్ శ్రీ చందా వెంకట రమణ తండ్రి చందా మల్లయ్య (బి) శ్రీ చందా వెంకట రమణ తండ్రి చందా మల్లయ్య (సి) శ్రీమతి చందా శ్రీలత భర్త చందా వెంకట రమణ **అందరి చిరునామా:** షాప్ నెం. 27 29, శ్రీ చేనేత సహకార సంగం కాంప్లెక్స్, శివాజీ నగర్, బస్ డిపో ఎదురుగా, దేవరకొండ, నల్గొండ 508248, తెలంగాణ **ఇక్కడ కూడా:** ఇం.నెం. 8-24, 8-24/1, ప్లాట్ నెం. 96, సర్వే నెం. 152, బ్లాక్ నెం. 2, గొడకొండ్ల గ్రామం, శివారు, గొడకొండ్ల జి.పి., చింతపల్లి మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ-508250, తెలంగాణ | 4. తేది: 21 జనవరి 2025 5. 16 జనవరి, 2025 నాటికి రూ. 1,01,06,966.48 (రూపాయలు ఒక కోటి ఒక లక్ష ఆరు వేల తొమ్మిది వందల అరవై ఆరు మరియు పైసలు నలభై ఎనిమిది మాత్రమే)లను 16 జనవరి 2025 నుండి చెల్లింపు తేది వరకు పూర్తి మొత్తంపై 18% వంతున తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా మా నోటీసులో డిమాండ్ చేసిన విధముగా ఈ నోటీసు తేది నుండి 60 రోజుల చట్టబద్ధమైన కాల వ్యవధిలోగా చెల్లించవలెను. 6. 23-ఏప్రిల్-2025 7. 05 సెప్టెంబర్, 2025 నాటికి రూ. 1,10,53,373.94 (రూపాయలు ఒక కోటి పది లక్షల యాభై మూడు వేల మూడు వందల డెబ్బై మూడు మరియు పైసలు తొంభై నాలుగు మాత్రమే) | ఐటం నెం. 1: జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సబ్ రిజిస్ట్రార్ దేవరకొండ అధికార పరిధిలో నల్గొండ జిల్లా, చింతపల్లి మండల పరిషత్, గొడకొండ్ల గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 152 భాగము, మొత్తం తూర్పు 42-0 అడుగులు, దక్షిణం 55-0 అడుగులు, ఉత్తరం 27-0 అడుగులు, దక్షిణం: 30-0 అడుగులు, మొత్తం 1305-0 చ॥అ॥లు = 145.0 చ॥గ॥లు = 121.278 చ॥మీ॥ల విస్తీర్ణములోని పాత బ్లాక్ నెం. 2, కొత్త బ్లాక్ నెం. 8లోని ప్లాట్ నెం. 94లో నిర్మించబడిన గృహము డి.నెం. 8-27 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 96, దక్షిణం: 40-0 అడుగుల వెడల్పు ఇంటర్నల్ రోడ్, తూర్పు: 20-0 అడుగుల వెడల్పు ఇంటర్నల్ రోడ్, పడమర: ప్లాట్ నెం. 95. ఐటం నెం. 2: జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సబ్ రిజిస్ట్రార్ దేవరకొండ అధికార పరిధిలో, నల్గొండ జిల్లా, చింతపల్లి మండల పరిషత్, గొడకొండ్ల గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 152 భాగము, మొత్తం తూర్పు నుండి పడమర 54-0 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 22-0 అడుగులు, మొత్తం 1188-0 చ॥అ॥లు = 132.0 చ॥గ॥లు = 110.404 చ॥మీ॥ల విస్తీర్ణములోని పాత బ్లాక్ నెం. 2, కొత్త బ్లాక్ నెం. 8లోని ప్లాట్ నెం. 96లో నిర్మించబడిన గృహము డి.నెం. 8-24/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 97, దక్షిణం: ప్లాట్ నెంలు. 94 & 95, తూర్పు: 20-0 అడుగుల వెడల్పు ఇంటర్నల్ రోడ్, పడమర: ప్లాట్ నెం. 117. మొత్తం ఐటం నెం. 1 & 2 = 277.0 చ॥గ॥లు, అనగా 145.0 + 132.0 చ॥గ॥లు, క్రింద తెలిపిన ఆర్‌సిసి భవనముతో నిర్మించబడిన యావదాస్తి, తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, చింతపల్లి మం॥, గొడకొండ్ల జి.పి, గొడకొండ్ల గ్రామ శివారు వద్ద సర్వే నెం. 152లోని ప్లాట్ నెం. 94 మరియు 96లో 277.0 చ॥గ॥ల భూమివిస్తీర్ణములో ఆర్‌సిసి బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ (1760-0) చ॥అ॥లు, మొదటి అంతస్తు (1760-0) చ॥అ॥లు మరియు రెండవ అంతస్తు (1760-0) చ॥అ॥లు మొత్తం 5148-0 చ॥అ॥లు, (5) సంవత్సరాల వయసు గల భవనము ఇంటి నెం. 8-24, 8-24/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్లాటు (పొరుగువారి ఆస్తి), దక్షిణం: 40-0 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: 20- అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఖాళీ ప్లాటు (పొరుగువారి ఆస్తి). | 9. రూ. 1,10,89,600/- (రూపాయలు ఒక కోటి పది లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందలు మాత్రమే) 10. రూ. 11,08,960/- (రూపాయలు పదకొండు లక్షల ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై మాత్రమే) 11. (బిడ్డు పెంపుదల విలువ: రూ. 5,000/-) | 12. 14-అక్టోబర్-25న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు (ప్రతిసారి 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) 13. 13-అక్టోబర్-25న సా॥ 5.00 గం॥ల వరకు 14. 22-సెప్టెంబర్-25న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల మధ్య |

1. ఆసక్తి గల పాల్గొనువారు/బిడ్డర్లు వెబ్‌సైట్: https://bankauctions-.in & https://protium.co.in/ దర్శించవలసిందిగా కోరబడుచున్నారు. ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ మరియు విధానం, సహాయం వివరాల కొరకు కాబోరు బిడ్డర్లు శ్రీ నితేష్ డి పవార్‌ను సంప్రదించవలెను. సంప్రదించు నెంబర్: 8142000725/ 8142000066. ఇ-మెయిల్: nitesh@bankauctions.in / info@bankauctions.in. •నియమ నిబంధనలపై తదుపరి వివరాలకు దర్శించండి https://bankauctions.in & ఇ-వేలంలో పాల్గొనుటకు https://protium.co.in దర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద ఇది చట్టబద్దమైన 30రోజుల అమ్మకం ప్రకటన కూడా అవుతుంది.

తేది: 13.09.2025, ప్రదేశము: నల్గొండ, తెలంగాణ — ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు (అధీకృత అధికారి)



Chola Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, C54 & 55, సూపర్ B-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి చెన్నై-600 032. T.N.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు) సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా నిర్మాణాత్మక స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు)/ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) యొక్క (మరణించినందున)/ న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైన్(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర.సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా సం.(లు): HL05IDD000043278 1. శ్రీ/ శ్రీమతి స్వాతి మెతుకుసిద్ది 2) శ్రీ/ శ్రీమతి మెతుకు సాగర్ చిరునామా : ఇం.నెం. 3-22 జల్‌పల్లి, మద్దూర్ మండలం, జల్‌పల్లి, వరంగల్ మెయిన్‌రోడ్, మద్దూర్, తెలంగాణ-506367 మరియు : సర్వే నెం.24/ఎ1-2/2, సమీప ఇం.నెం.3-75/10 జల్‌పల్లి గ్రామం ధూల్మిట్ట మండలం సిద్దిపేట పోచమ్మ దేవాలయం దగ్గర మద్దూర్ 506367. | తేది: 16.04.2025 నాటికి రూ. 20,13,723/- (రూపాయలు ఇరవై లక్షల పదమూడు వేల ఏడు వందల ఇరవై మూడు మాత్రమే) | తెలంగాణ, సిద్దిపేట జిల్లా, మండలం దూల్ మిట్ట జల్‌పల్లి గ్రామంలోగల సర్వే నం. 24/ఎ1-2/2, లో 484 చ.గ.ల.విస్తీర్ణం, ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: మెతుకు సిద్ది వజ్రవ్వ ఖాళీ స్థలం, ఉత్తరం: గ్రామము పంచాయతీ రోడ్డు, దక్షిణం: మెతుకు సిద్ది రాంరెడ్డి ఖాళీ స్థలం. | [illegible] | రూ. 25,43,628/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల నలభై మూడు వేల ఆరు వందల ఇరవై ఎనిమిది మాత్రమే) / రూ.2,54,362/- (రూపాయలు రెండు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల అరవై రెండు మాత్రమే) | 20.10.2025న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |
| 2. | రుణ ఖాతా సం.(లు): LAP1WGL000100352 1. శ్రీ/ శ్రీమతి ఓడ్దుల భారతి రెడ్డి 2) శ్రీ/ శ్రీమతి ఓడ్దుల సంధ్య 3) శ్రీ/ శ్రీమతి అశోక్ రెడ్డి ఓడ్దుల చిరునామా : ఇం.నెం.4-86/3/2, లక్ష్మారెడ్డిపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కర్కపల్లె ములుగు మెయిన్ రోడ్ దగ్గర, వరంగల్, తెలంగాణ- 506168 మరియు ఇం.నెం. 4-86/3/1, 4-86/3/2, లక్ష్మారెడ్డిపల్లి, జి.పి. రెవెన్యూ గ్రామం జయశంకర్, భూపాలపల్లి, కర్కపల్లె, ములుగు మెయిన్ రోడ్ దగ్గర, వరంగల్, తెలంగాణ-506168. | 11.03.2025 నాటికి బకాయి మొత్తం రూ. 20,82,050/- (రూపాయలు ఇరవై లక్షల ఎనభై రెండు వేల యాభై మాత్రమే) | తెలంగాణ, వరంగల్ రిజిస్ట్రేషన్ పరిధిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఘన్‌పూర్ మండలం, లక్ష్మారెడ్డిపల్లి గ్రామపంచాయతీ, కర్కపల్లె రెవెన్యూ గ్రామం వద్ద గల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 576 చ.అ.లు, 1వ అంతస్తు 856.8 చ.అ.లు కలిగియుండి ఇం.నెం.4-86/3/1 & 4-86/3/2, 239.55 చ.గ.ల విస్తీర్ణం, సర్వే నెం.480/డి/1/ఎఎ లో గల ఆస్తి యావత్తు. సరిహద్దులు : తూర్పు : 15'-0" రోడ్, పడమర : కత్త ఉపేందర్ రెడ్డి ఓపెన్ ప్లాట్, ఉత్తరం : మధుసూదన్ రెడ్డి ఓపెన్ ప్లాట్, దక్షిణం : జి.పి. సిసి రోడ్డు. | [illegible] | రూ. 41,46,200/- (రూపాయలు నలభై ఒక్క లక్షల నలభై ఆరు వేల రెండు వందలు మాత్రమే) / రూ.4,14,620/- (రూపాయలు నాలుగు లక్షల పద్నాలుగు వేల ఆరు వందల ఇరవై మాత్రమే) | 20.10.2025న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |

తనిఖీ తేది & సమయం : 17.10.2025న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-

పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది : 18.10.2025న సా.05.00 గం॥ల వరకు

* చెల్లింపు తేది మరియు/ లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారులు క్ర.సం.1 కొరకు శ్రీ మారం శ్రీనివాస్, సంప్రదించు నెం.9618237560, ఇ-మెయిల్ ఐడి: maramsrinivas@chola.murugappa.com/ క్ర.సం.2 కొరకు శ్రీ అల్తాఫ్ సంప్రదించు నెం.99668667687 మరియు ఇ-మెయిల్: maramsrinivas@chola.murugappa.com/ శ్రీమతి కోమల్ శర్మ, మొబైల్ నెం.8870464652 వారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

తేది: 12.09.2025
ప్రదేశం: సిద్దిపేట్/ వరంగల్, తెలంగాణ

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

# ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

Protium

(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**బహిరంగ ప్రకటన** (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) క్రింద) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)క్రింద ప్రత్యామ్నాయాల సేవల నోటీసు.

ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన రుణగ్రహీతలకు తెలియజేయడమేమనగా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ మరియు అంతకుముందు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) నుండి వారు పొందిన రుణ సదుపాయములపై బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున వారి రుణ ఖాతాలను ఆర్‌బిఐ సూచనల మేరకు ఎన్‌బిఎఫ్‌సి పుస్తకములలో **నిరర్థక ఆస్తులుగా** వర్గీకరించబడినది. అనంతరం ఎన్‌బిఎఫ్‌సి వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత రుణగ్రహీతలకు ఆఖరిగా తెలిసిన చిరునామాలకు రుణగ్రహీతల పేరున డిమాండ్ నోటీస్ జారీచేసి క్రింద తెలిపిన వివరముల ప్రకారం సంబంధిత నోటీస్/లు ల తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీస్/లు లలో తెలిపిన బకాయి మొత్తములను, ఒప్పంద రేటు ప్రకారం క్రింద తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ॥గు॥ వాటితో తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. అయినప్పటికీ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (SARFAESI రూల్స్)లోని రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ ద్వారా ప్రత్యామ్నాయ సేవలను బ్యాంక్ వారు వినియోగించుకున్నారు.

| రుణ ఖాతా నెం., రుణగ్రహీత/లు మరియు సహ-రుణగ్రహీత/లు ల పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు తేది | దిగువ తేదీ* నాటికి పూర్తి బకాయి మొత్తం (INR) |
|---|---|---|
| రుణ ఖాతా నెం. GS019EEL2359000, (రుణగ్రహీత) 1. వారాహి ది బాస్ ఫ్యామిలీ సెలూన్ దాని ప్రొప్రైటర్ గడ్డ మేడి సాయిబాబా తండ్రి గడ్డ మేడి నర్సిములు (సహ-రుణగ్రహీత) 2. గడ్డ మేడి సాయిబాబా తండ్రి గడ్డ మేడి నర్సిములు, 3. గడ్డ మేడి జాహ్నవి భర్త గడ్డ మేడి సాయిబాబా 4. గడ్డ మేడి లక్ష్మి భర్త గడ్డ మేడి నర్సిములు, చిరునామా: ఇంటినెం. 3 4 66, రాఘవేంద్ర స్వామి ఆలయం ఎదురుగా, లింగంపల్లి, కాచిగూడ సర్కిల్ 13, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500027 **మరియు ఇంకా ఇక్కడ కూడా:** ఇంటి నెం. 3-5 1117/8, సుల్తాన్ బజార్, శంషీర్ బాగ్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500027 **మరియు ఇంకా ఇక్కడ కూడా:** 5-125, కేశవ రెడ్డి నగర్, మీర్‌పేట్, మీర్‌పేట్, కె.వి. రంగారెడ్డి తెలంగాణ-500097. | 14 జులై, 2025<br>ఎన్‌పిఎ తేది 01.07.2025 | 10 జులై, 2025 నాటికి **రూ. 20,28,195.5** (రూపాయలు ఇరవై లక్షల ఇరవై ఎనిమిది వేల నూట తొంభై ఐదు మరియు పైసలు ఐదు మాత్రమే) |

**సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా ఆస్తుల వివరణ:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, రాజ్ మొహల్లా, శంషీర్ బాగ్ వద్ద ప్లాట్ నెం. 104/4ఎస్ లో నిర్మిస్తున్న 50 చ॥గ॥లు దానికి సమానమైన 41.00 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఇంటి మున్సిపల్ నెం. 3-5-1117/8 (పిటిఐ నెం. 1090327746) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 90/4లోని ఇంటి నెం. 3-5-1116/22, తూర్పు: ప్లాట్ నెం. 100/3లోని నెం. 3-5-1117/9, పడమర: ప్లాట్‌నెం. 100/6లోని నెం. 3-4-1117/7.

పైన తెలిపిన రుణగ్రహీత ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీస్‌లలో మరింత స్పష్టముగా తెలిపినట్లు రావలసిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ + ధరలు, చార్జీలు, వ్యయములు మొ॥గు॥ వాటితో చెల్లించమని కోరుతూ, విఫలమైనచో సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి (లు)ను పరిమితి లేకుండా స్వాధీనం చేసుకొని స్వేచ్ఛ కలిగియుండి మరియు మీ సొంత బాధ్యత మరియు పర్యావసానములతో, రుణగ్రహీత(లు/సహ-రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు)ల బాధ్యతపై సెక్యూర్డ్ ఆస్తిని అమ్ముటకు హక్కు కలిగివున్నారు. SARFAESI యాక్ట్ లోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముట, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్ములను నిషేధించినారని గమనించగలరు. ఇందుకు సంబంధించి ఏవైనా ఇతర చట్టబద్ధ నిబంధనలను మరియు/లేదా SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 29 క్రింద ఎవరైనా ఉల్లంఘించినచో సదరు చట్టంలోని అపరాధ నిబంధనలపై శిక్షార్హులు.

సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారం బదిలీ లేదా అమ్మకపు తేదీ కంటే ముందుగా ఏసమయంలోనైనా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)కు చెందిన బకాయిలు, చార్జీలు, ధరలు మరియు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)చే వెచ్చించిన వ్యయములతో ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) వారికి చెల్లించినచో మీ సెక్యూర్డ్ ఆస్తిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా అమ్ముట లేదా బదిలీ చేయుట నిలిపివేసి మరియు సెక్యూర్డ్ ఆస్తి అమ్మకము లేదా బదిలీ కొరకు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా తదుపరి చర్యలు నిలిపివేయబడును.

తేది: 10.09.2025, ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ, సం/- అధీకృత అధికారి - ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్


# నల్లబెల్లిలో బొడ్డెమ్మ పండుగ ఘనంగా ప్రారంభం

**నల్లబెల్లి, సెప్టెంబర్ 12 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రం లోని మహాత్మా గాంధీ రోడ్ లో హరిత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ పండగ బొడ్డెమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మహిళలు కోలాట బృందాలతో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బొడ్డెమ్మ పండుగలో భాగంగా మొదటి రోజు గౌరమ్మ ప్రతిష్ట చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, సంఘ సభ్యులు మాట్లాడుతూ బొడ్డెమ్మ పండుగ ప్రత్యేకతను వివరించారు. ఈ ఏడాది అన్ని పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని దేవిని ప్రార్థించారు.




# పంకజ్ పాలిమర్స్ లిమిటెడ్

CIN: L24134TG1992PLCO14419
రిజిస్టర్డ్ ఆఫీస్: 'ఇ' బ్లాక్, 5వ అంతస్తు, 105 సూర్య టవర్స్, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ-500003. టెలిఫోన్ నెం. (040) 27897743 / 27897744
వెబ్‌సైట్: www.pankajpolymers.com, ఇ-మెయిల్: info@pankajpolymers.com

## బుక్ క్లోజర్ & AGM నోటీసు

SEBI (LODR) రెగ్యులేషన్స్ 2015 లోని రెగ్యులేషన్ 42తో చదువబడుతూ కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 91ని అనుసరిస్తూ, వార్షిక సాధారణ సమావేశం నిమిత్తం కంపెనీ సభ్యుల రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ పుస్తకాలు 23 సెప్టెంబర్, 2025 మంగళవారం నుండి 29 సెప్టెంబర్, 2025 సోమవారం వరకు (రెండు రోజులతో కలుపుకొని) మూసివేయబడునని ఈ నోటీసు ద్వారా తెలియజేయబడినది.

కంపెనీ యొక్క సభ్యులకు నమోదైన వారి ఇ-మెయిల్ ఐడిలకు పంపబడుతున్న నోటీసులో తెలిపిన విధంగా వ్యాపార లావాదేవీల నిమిత్తం కంపెనీ యొక్క 33వ వార్షిక సాధారణ సమావేశం, 29 సెప్టెంబర్, 2025 సోమవారం ఉ. 11.00 గం॥లకు లయన్స్ భవన్, 1-8-179, లక్‌పత్ బిల్డింగ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వెనుక, ప్యారడైజ్ సర్కిల్ దగ్గర, సికింద్రాబాద్-500003, తెలంగాణలో నిర్వహించబడుతుందని కూడా ఈ నోటీసు ద్వారా తెలియ జేయబడుతుంది. MCA సర్క్యులర్స్ దృష్ట్యా వార్షిక నివేదిక యొక్క ఫిజికల్ కాపీలు పంపబడలేదు. అందువలన నోటీసు మరియు వార్షిక నివేదిక 2024-25 కంపెనీ వెబ్‌సైట్ www.pankajpolymers.com మరియు BSE లిమిటెడ్ వెబ్‌సైట్ www.bseindia.com లో లభించునని గమనించవలెను.

కంపెనీల (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్ 2014 లోని రూల్ 20తో చదువబడు విధంగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 మరియు SEBI (LODR) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 44ను అనుసరిస్తూ, ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా ఓటు వేయుటకు, హక్కును వినియోగించుకొనుటకు వారికి వీలు కల్పించేందుకు వాటాదారుల ఇ-ఓటింగ్ సదుపాయం కంపెనీ ఏర్పాటు చేస్తుంది. ఇ-ఓటింగ్ ప్లాట్ ఫారం తేది 25 సెప్టెంబర్ 2025 (ఉ. 9.00 గం.లకు) ప్రారంభమై 28 సెప్టెంబర్ 2025 (సా. 5.00 గం॥లకు) ముగించబడుతుంది.

బోర్డు ఉత్తర్వు ద్వారా
సం/-
పంకజ్ గోయల్
మేనేజింగ్ డైరెక్టర్,
DIN 00010059

ప్రదేశం: సికింద్రాబాద్,
తేది: 12 సెప్టెంబర్, 2025


# పక్కా ప్రణాళికతో వ్యాపారి సిబ్బందిపై దాడి

## 40 లక్షల దోపిడీ, నిందితుల కారు బోల్తా



**చేవెళ్ల, సెప్టెంబర్ 12( నినాదం):** హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి రాకేష్ అగర్వాల్ వ్యాపార లావాదేవీల అనంతరం తన సిబ్బంది సాయిబాబా, మణి చేత 40 లక్షల రూపాయల నగదును నగరానికి రప్పించేందుకు పంపించారు. శుక్రవారం మధ్యాహ్నం నగదు తీసుకుని కారులో తిరుగు ప్రయాణం మొదలుపెట్టారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి కొత్త పల్లి, హుస్సేన్పూర్ గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు స్విఫ్ట్ డిజైర్ కారులో వెంబడించి, బాధితుల వాహనాన్ని అడ్డగిస్తూ దాడి చేశారు. ముగ్గురు ముసుగుధారులు డ్రైవర్ కళ్లలో కారం చల్లి, వెనుక సీట్లో ఉన్న సాయిబాబాపై దాడి చేశారు. డ్రైవర్‌ను కూడా గాయపరిచి, నగదు ఉన్న బ్యాగ్‌ను లాక్కొని అక్కడి నుండి పారిపోయారు. కొద్దిసేపటికే కొత్తపల్లి గ్రామ శివారులో దొంగల వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టి బోల్తా పడింది. వాహనాన్ని అక్కడే వదిలి నిందితులు నగదుతో పరారయ్యారు. శంకర్పల్లి స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్పల్లి పోలీసులు, నార్సింగ్ ఏసీపీ రమణ గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్ సహాయంతో సాక్ష్యాలు సేకరించారు. వాహనంలో కొంత నగదు, నిందితుల వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకునేందుకు నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు కొనసాగిస్తున్నట్లు శంకర్పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ దాడి పూర్తి ప్రణాళిక ప్రకారం జరిగినదని, త్వరలో నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తామని చెప్పారు.



# రోడ్డు తెగిపాయే.. రాకపోకలు నిలిచిపాయే

బిల్లులు సగం సగం...రోడ్డు ఆగమాగం
రహదారి అస్తవ్యస్తం ...ప్రయాణం గందరగోళం
శాశ్వత పరిష్కారం చూపరా..?
బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 12(నినాదం) :** రోడ్డు తెగిపోయి...రాకపోకలు నిలిచిపోతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోరా..? అని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. శుక్రవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలో చెలిమిల్ల శేరుపల్లి సమీపంలో తెగిపోయిన రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రయాణం గందరగోళంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 50 గ్రామాల ప్రజలు, పెబ్బేరు, ఇతర దూరప్రాంతాలకు వెళ్లే ఎంతో ముఖ్యమైన రోడ్డు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవటంతోనే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయటంలో కాంట్రాక్టర్లు ఇష్టం చూపటం లేదని, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక దృష్టి సారించి కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు దేవర శివ, రాఘవేందర్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్, యశ్వంత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ లోని టీవీఆర్ మోడల్ హైస్కూల్, ఎస్ ఆర్ నాయక్ నగర్ సక్సెస్ విద్యా నికేతన్ హై స్కూల్లో టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. 1949 సెప్టెంబర్ 14 న జాతీయ (దేశ) భాష గా హిందీ భాష గుర్తించబడింది. ఆనాటి నుండి యావత్ భారతదేశం సెప్టెంబర్ 14న హిందీ దివస్ గా హిందీ భాష దినోత్సవం గా జరుపుకుంటున్నారు. అందులో భాగంగా విద్యార్థులు హిందీ భాష గొప్పతనాన్ని, స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన భాష హిందీ అని, స్వాతంత్ర్య సమరయోధులు అవలంబించిన హిందీ భాష, జాతీయ భాష గా మీరాబాయి, తులసీదాస్ ల వేషధారణ, ఏకపాత్రాభినయం, నృత్య నాటికలు, హిందీ చారిత్రక గీతాలు, దేశ చరిత్రను తిరగరాసిన సన్నివేశాలను కళ్లకు కట్టినట్టు విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. హిందీ భాషా దినోత్సవం సందర్భంగా టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి లు విద్యార్థులను, వీరిని తీర్చిదిద్దిన అధ్యాప కులను అభినందించారు. హిందీ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం, జయరాజ్, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

**మహేశ్వరం, సెప్టెంబర్ 12 (నినాదం న్యూస్) :** అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా కోడం జరిగింది. అచ్చంపేట నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు, మొదటగా హాజీపూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గారిని గజమాలతో సన్మానించారు, అచ్చంపేట పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం , ఏర్పాటు మరియు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి నాయకులు కార్యకర్తలకు క్యాంప్ ఆఫీస్ ఆవరణంలో మధ్యాహ్నా భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడమయింది అనంతరంబుల్గేట్పల్లి లేనీటి ఫౌండేషన్ వద్ద వృద్ధులకు పండ్లు బట్టలు అన్నదానం నిర్వహించారు, ఉమామహేశ్వర క్షేత్రంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

HDFC BANK

బ్రాంచ్: నెం. 3-6-310, హైదరాబాద్ రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500029.
టెలి నెం. 18002100018/040-66588491- CIN L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

## డిమాండ్ నోటీస్


సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు ఈ క్రింది సంతకందారైన **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** (17 మార్చి, 2023 తేదీ గల ఉత్తర్వు ప్రకారం గౌరనీయ ఎన్‌సిఎల్‌టి - ముంబై వారిచే ఆమోదించబడిన విలీన పథకం ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ నందు విలీనం అయినటువంటి పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్) (హెచ్‌డిఎఫ్‌సి) యొక్క అధీకృత అధికారి సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) లకు ఈ క్రింద తెలియజేసిన బకాయి మొత్తమును సంబంధిత డిమాండ్ నోటీసు/నోటీసుల తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరుతూ వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది. ఈ క్రింది సంతకందారు సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు)ల యొక్క చివరిగా తెలిసిన చిరునామాల యొక్క ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించడమైనది. అంతేగాక సదరు నోటీసు కాపీలు ఈ క్రింది సంతకందారు వద్ద లభ్యమగును మరియు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) సంబంధిత సదరు కాపీలు కావలసిన వారు ఈ క్రింది సంతకందారునుండి ఏదైనా పని దినములలో సాధారణ ఆఫీసు వేళలయందు పొందవచ్చును. పై దానికి సంబంధించి సదరు రుణగ్రహీతల(లు)చే అమలు చేయబడిన రుణ ఒప్పందము మరియు ఇతర డాక్యుమెంట్లు/వ్రాసినవి ఏవైన ఉన్నచో వాటితో చదువబడే బకాయి మొత్తము చెల్లింపు తేదీ మరియు/లేదా రాబట్టుకొనువరకు కాలమ్ (సి) నందు దిగువ తెలియజేయబడిన సంబంధిత తేదీల నుండి సదరు డిమాండ్ నోటీసులలో వివరించబడిన ప్రకారము తదుపరి వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లకు ఎదురుగా సూచించబడిన మొత్తములు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా హెచ్‌డిఎఫ్‌సికి చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధులకు మరియొక పర్యాయము ఇందుమూలముగా నోటీసు జారీ చేయడమైనది. సదరు రుణగ్రహీత(లు)చే వరుసగా హెచ్‌డిఎఫ్‌సికి దిగువ సెక్యూర్ చేయబడిన ఆస్తి(లు) రుణం తిరిగి చెల్లించుటకు తగిన విధంగా సెక్యూరిటీగా తనఖా పెట్టబడినవి.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 నందలి ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)ల పేరు | మొత్తము రుణ బకాయిలు | డిమాండు నోటీసు తేది | సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|
| (a) | (b) | (C) | (d) | (e) |
| 1 | శ్రీమతి జయపాల్ స్వరూప రాణి (రుణగ్రహీత) శ్రీ నల్ల దేవిడ్‌సన్ (సహ-రుణగ్రహీత) | 31-జులై-2025* నాటికి రూ. 1,06,26,488/- (రూపాయలు ఒక కోటి ఆరు లక్షల ఇరవై ఆరు వేల నాలుగు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) | 30-ఆగస్టు -2025 | సబ్ రిజిస్ట్రార్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా హుజురాబాద్ పరిధి, కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ గ్రా॥ మరియు మం॥, హుజురాబాద్ టైన్, ఎస్‌బిహెచ్ ప్రక్కన, డిసిఎంసి కాంప్లెక్స్ వెనుక, గాంధీ నగర్ రోడ్డు వద్ద మొత్తం ఏరియా 568 చ॥గ॥లు దానికి సమానమైన 474.9 చ॥అ॥ల విస్తీర్ణము పాత నాటి మద్రాస్ టెర్రస్ రూఫ్ నిర్మాణంతో పాటు అనుబంధ భూమి ఉన్న నివాస గృహము గ్రామపంచాయతీ ఇంటి నెం. 8-75/1 (పాతది), నివాస కొత్త ఇంటి నెం. 12-389 & 12-389/1 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** 20'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఎన్. దేవిడ్‌సన్ ఇల్లు (ఇంటి నెంలు. 12-394 నుండి 12-400), **తూర్పు:** ఎస్. తిరుపతి ఇల్లు (ఇంటి నెం. 12-388), **పడమర:** ఇ. గోపాల్ రెడ్డి ఇల్లు (ఇంటి నెం. 12-390) |
| 2 | శ్రీ లక్కు వి వి రామాంజనేయులు (రుణగ్రహీత) శ్రీమతి లక్కు గౌరి (సహ-రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 37,02,915/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల రెండు వేల తొమ్మిది వందల పదిహేను మాత్రమే) | 22-ఆగస్టు -2025 | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎం సర్కిల్ క్రింద, కుత్బుల్లాపూర్ మం॥, కుత్బుల్లాపూర్ గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 49 క్రింద కవర్ చేయబడిన బాపునగరి, సర్వే నెం. 104లో మొత్తం భూమి 400.0 చ॥గ॥లలో 49.0 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెంలు. 100 & 101లోని **"సుబ్బ లక్ష్మి ఎన్‌క్లేవ్"** అను కాంప్లెక్స్‌లో 1170 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (కామన్ ఏరియాలతో కలుపుకొని) మరియు కార్ పార్కింగ్‌తో సహా 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 301 యావదాస్తి. **ప్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 99, **దక్షిణం:** ప్లాట్ నెం. 102, **తూర్పు:** ప్లాట్ నెంలు. 116 & 117, **పడమర:** 30' వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం. 302, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్ & స్టెయిర్‌కేస్, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| 3 | శ్రీ కాశి రెడ్డి నలమలపు (రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 34,85,028/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఎనభై ఐదు వేల ఇరవై ఎనిమిది మాత్రమే) | 05-ఆగస్టు -2025 | **షెడ్యూల్ (ఏ):** రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ మరియు మున్సిపాలిటీ, కొండాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 56లో 1827.00 చ॥గ॥లు దానికి సమానమైన 1527.37 చ॥మీ॥ల విస్తీర్ణములోని భూమి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఆస్తి, **దక్షిణం:** సరస్వతి భూమి, **తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి ఆస్తి. **షెడ్యూల్ (బి):** రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ మరియు మున్సిపాలిటీ, కొండాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 56లో మొత్తం ఏరియా 1827.00 చ॥గ॥లలో 60 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా గల **"వెంకట సాయి రెసిడెన్సీ"**లో 2175 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా గల నాల్గవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 405 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** డక్ట్ మరియు ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్. |
| 4 | శ్రీ రాజేశ్వర్ రావ్ జక్కరాజు (రుణగ్రహీత) శ్రీమతి ప్రియాంక కొండాటి (సహ-రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 11,85,328/- (రూపాయలు పదకొండు లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల ఇరవై ఎనిమిది మాత్రమే) | 05-ఆగస్టు -2025 | రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥, జి.హెచ్.ఎం.సి. క్రింద, మియాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 20 మరియు 28/1 లలో 161.46 చ॥గ॥లు లేదా 135.00 చ॥మీ॥ల విస్తీర్ణములోని మియాపూర్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నందు 1900 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో పాటు ఆర్‌సిసి రూఫింగ్ (గ్రౌండ్ ఫ్లోర్ 900 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు 1000 చ॥అ॥లు కలవు) గల క్యాటగిరి 3 (ఎల్‌ఐజి)లోని ప్లాట్ నెం. 49 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 12.0 మీటర్ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 50 ఎల్‌ఐజి, **తూర్పు:** ప్లాట్ నెం. 56 ఎల్‌ఐజి, **పడమర:** 6 మీటర్ల వెడల్పు రోడ్డు. |
| 5 | శ్రీ పార విజయ్ ప్రకాష్ భూషన్ రావ్ (రుణగ్రహీత) శ్రీమతి బూద సంధ్య (సహ-రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 96,38,895/- (రూపాయలు తొంభై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల తొంభై ఐదు మాత్రమే) | 31-జులై -2025 | వరంగల్ (ఫోర్ట్), సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధిలో, రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వరంగల్ సిటీ & జిల్లా, ఖిలా వరంగల్ మం॥, తిమ్మాపూర్ (హవేలి) గ్రా॥ వద్ద సర్వే నెం. 342లో 484.00 చ॥గ॥లు దానికి సమానమైన 404.00 చ॥మీ॥ల విస్తీర్ణములోని తిమ్మాపూర్ (హవేలి) గ్రామపంచాయతీలో ఉన్న ఖాళీ ప్రదేశంలోని ఇంటి నెం. 5-41, జి.డబ్ల్యు.ఎం.సి. ఇంటి నెం. 33-5-41, ఇం.నెం. 33-5-68 (కొత్తది) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** సయ్యద్ అబ్దుల్ రహ్మాన్ యొక్క ఇంటి నెం. 33-5-69, **పడమర:** దాసరి మాధవయ్య యొక్క ఇంటి నెం. 33-5-67, **ఉత్తరం:** బండారి సృజన యొక్క ఇంటి నెం. 33-5-68/1, **దక్షిణం:** దారి. |
| 6 | శ్రీ జొన్నల రవీందర్ (రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 47,84,518/- (రూపాయలు నలభై ఏడు లక్షల ఎనభై నాలుగు వేల ఐదు వందల పద్దెనిమిది మాత్రమే) | 31-జులై -2025 | రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సబ్ జిల్లా పెద్దపల్లి, కరీంనగర్ జిల్లా, రామగుండం మున్సిపాలిటీ కోడ్ నెం. 2007011, చంద్రబాబు కాలనీ, గోదావరిఖని లోకాలిటీ, సర్వే నెం. 104, ఎనిసి గద్దికప్పు ఇంటి నెం. 21-1-76/2, ఏరియా 312.00 చ॥గ॥లు దానికి సమానమైన 260.83 చ॥మీ॥ల విస్తీర్ణములో (16) సంవత్సరాల క్రింద నిర్మించబడిన 1041.00 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ ఇల్లు మరియు 114.75 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ టాయిలెట్లు మరియు జతచేయబడిన ప్లాన్ ప్రకారం 196.33 అడుగుల ఇంటి సరిహద్దు గోడ యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 25'6" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఆర్. రాములు ఖాళీ లాట్, **తూర్పు:** ఎం. వెంకటేశం ఖాళీ లాట్, **పడమర:** 49'6" వెడల్పు రోడ్డు. |
| 7 | శ్రీ గాండ్ల నరేష్ కుమార్ (రుణగ్రహీత) శ్రీ నరసింహప్ప గాండ్ల (సహ-రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 33,65,423/- (రూపాయలు ముప్పై మూడు లక్షల అరవై ఐదు వేల నాలుగు వందల ఇరవై మూడు మాత్రమే) | 30-జులై -2025 | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, పటాన్‌చెరు మం॥, చిట్కుల్ గ్రా॥ మరియు జి.పి.వద్ద సర్వే నెంలు. 415, 420, 421, 422/ఎ, 422/ఎఎలలో 100 చ॥గ॥లు లేదా 83.61 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 113లోని నివాస భవనము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 112, **దక్షిణం:** 33' వెడల్పు రోడ్డు, **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 114. |
| 8 | శ్రీ తుమ్మల శ్రీధర్ (రుణగ్రహీత) శ్రీమతి చదువు భవిత (సహ-రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 65,59,855/- (రూపాయలు అరవై ఐదు లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది వందల యాభై ఐదు మాత్రమే) | 29-జులై -2025 | సర్వే నెం. 680లో 220.00 చ॥గ॥లు దానికి సమానమైన 183.94 చ॥మీ॥ల విస్తీర్ణము, నిర్మాణంలో ఉన్న ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా (గ్రౌండ్ ఫ్లోర్‌లో 1155.60 చ॥అ॥లు మరియు ఆర్‌సిసి రూఫ్ ఖాళీ స్లాబ్ ఫ్లింత్ ఏరియా మొదటి అంతస్తులో 1155.60 చ॥అ॥లు గల ఇంటి నంబర్ 4-3-216/15 దగ్గర నిర్మాణంలో ఉన్న ఆర్.సి.సి. రూఫ్ (గ్రౌండ్ & మొదటి అంతస్తు (ఖాళీ స్లాబ్) భవనము (ఇంటి నంబరు కేటాయించబడలేదు) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 15' వెడల్పు ప్లాట్ రోడ్డు, **దక్షిణం:** మల్లికార్జున్ రావ్ ఖాళీ ప్లాటు, **తూర్పు:** మిట్టపల్లి రాజమల్లు ఇంటి నెం. 4-3-216/16/సి/9, **పడమర:** వీరగోని మల్లయ్య ఇంటి నెం. 4-3-216/16/సి/ఐ. |
| 9 | శ్రీ హెచ్ రాజు వల్లపుదాసు (రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 44,72,034/- (రూపాయలు నలభై నాలుగు లక్షల డెబ్బై రెండు వేల ముప్పై నాలుగు మాత్రమే) | 29-జులై -2025 | రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా నల్గొండ పరిధి మరియు నల్గొండ ఎంపి & జెడ్‌పి, మామిళ్ళగూడెం గ్రామపంచాయతీ పరిధి, నల్గొండ మం॥ & జిల్లా, మామిళ్ళగూడెం గ్రా॥ వద్ద సర్వే నెం. 513లోని నివాస జోన్ లోపల ప్లాన్ ప్రకారం మొత్తం ఏరియా 150.00 చ॥గ॥లు 125.41 చ॥మీ॥లు కలిగిన ఖాళీ ఇంటి ప్లాట్ నెం. 238 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 237, **దక్షిణం:** ప్లాట్ నెంలు. 239 & 240, **తూర్పు:** 20'.0" వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 242. |
| 10 | శ్రీ చంద్ర శేఖర్ ములకల (రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 1,37,63,229/- (రూపాయలు ఒక కోటి ముప్పై ఏడు లక్షల అరవై మూడు వేల రెండు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) | 29-జులై -2025 | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్ మున్సిపాలిటీ క్రింద, దుండిగల్ గండిమైసమ్మ మం॥, మల్లంపేట గ్రా॥ వద్ద "ఎపిఆర్ ముక్క ప్రవీణ్స్ సిగ్నేటూర్" అను పేరు గల లేఅవుట్ మరియు సర్వే నెంలు. 171/1/ఆ, 171/2 & 172/పి లలో 164 చ॥గ॥లు లేదా 137.10 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 48లో 2590 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు & రెండవ అంతస్తు ఆర్‌సిసి కలిగి ఉంది) కలిగిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 47, **దక్షిణం:** ప్లాట్ నెం. 49, **తూర్పు:** ప్రహరీగోడ, **పడమర:** 30' వెడల్పు రోడ్డు. |
| 11 | శ్రీ ఎవిఆర్ సుబ్రహ్మణ్యం (రుణగ్రహీత) శ్రీమతి నందూరి సాయి అనూష (సహ-రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 62,97,497/- (రూపాయలు అరవై రెండు లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల తొంభై ఏడు మాత్రమే) | 29-జులై -2025 | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మున్సిపాలిటీ క్రింద, అమీన్‌పూర్ గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 331లో 400 చ॥గ॥లు (ఒక్కొక్క ప్లాట్ 200 చ॥గ॥లు) లేదా 334.4 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెంలు. 27, 28లలో నిర్మించబడిన "కృష్ణ సాయి రెసిడెన్సీ" అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్‌లో 40 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి 1210 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో కలుపుకొని) విస్తీర్ణములో అమ్మకానికి ఉన్న స్థలం మరియు 80 చ॥అ॥ల విస్తీర్ణములో ఒక కార్ పార్కింగ్ స్థలం కలిగి 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 301 (2బిహెచ్‌కె ఫ్లాట్, తూర్పు ఫేసింగ్) యావదాస్తి. **ఫ్లాట్ నెం. 301 సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్, లిఫ్ట్ మరియు స్టెయిర్‌కేస్, **పడమర:** ఖాళీ ప్రదేశం. **ఖాళీ ప్లాట్ నెంలు. 27, 28 సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 45, 46 (నిర్మించబడిన ఇల్లులు), **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ఖాళీ ప్లాట్ నెం. 29, **పడమర:** 30' వెడల్పు రోడ్డు. |
| 12 | శ్రీ పొట్నాన శ్రీనివాసరావ్ (రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 44,90,581/- (రూపాయలు నలభై నాలుగు లక్షల తొంభై వేల ఐదు వందల ఎనభై ఒక్కటి మాత్రమే) | 29-జులై -2025 | రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మం॥, జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి సర్కిల్, కూకట్‌పల్లి గ్రా॥ వద్ద సర్వే నెంలు. 298 & 301లలోని 36.00 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా (42833 చ॥గ॥లలోనిది)తో నిర్మించబడిన **"భవ్యాస్ తులసి వనం"**లోని 1135 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) మరియు 80 చ॥అ॥ల కార్‌పార్కింగ్ ఏరియాతో పాటు బ్లాక్ డి లోని ఫ్లాట్ నెం. 305 (3వ అంతస్తు) యావదాస్తి. **భూమి సరిహద్దులు: ఉత్తరం:** సర్వే నెం. 291, 297 & 299లలోని భూమి, **దక్షిణం:** శుభోదయ కాలనీ, **తూర్పు:** సర్వే నెం. 303 & 302లోని భూమి, **పడమర:** ప్రతిపాదిత 100'-0" వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| 13 | శ్రీ ఆర్ సెంతిల్ కుమార్ (రుణగ్రహీత) శ్రీమతి కళ్యాణసుందరం కావిమలార్ (సహ-రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 69,52,075/- (రూపాయలు అరవై తొమ్మిది లక్షల యాభై రెండు వేల డెబ్బై ఐదు మాత్రమే) | 29-జులై -2025 | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా (ఇంతకముందు రంగారెడ్డి జిల్లా), జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి సర్కిల్, కూకట్‌పల్లి గ్రా॥ మరియు మం॥ వద్ద సర్వే నెంలు. 298 & 301లలోని 36.00 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా (42833.00 చ॥గ॥లలోనిది)తో **"భవ్యాస్ తులసి వనం"**లోని 1135 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) గల ఫ్లాట్ నెం. ఎఫ్-804 (ఎనిమిదవ అంతస్తు) యావదాస్తి. **భూమి సరిహద్దులు: ఉత్తరం:** సర్వే నెం. 291, 297 & 299లలోని భూమి, **దక్షిణం:** శుభోదయ కాలనీ, **తూర్పు:** సర్వే నెం. 303 & 302లోని భూమి, **పడమర:** ప్రతిపాదిత 100'-0" వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్. |
| 14 | శ్రీమతి ధూలికట్ల గౌరమ్మ (రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 23,86,497/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ఎనభై ఆరు వేల నాలుగు వందల తొంభై ఏడు మాత్రమే) | 26-జులై -2025 | వరంగల్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వరంగల్ జిల్లా, హన్మకొండ, గోపాల్‌పురం, సరస్వతి నగర్ వద్ద గోపాలపురం గ్రా॥లోని సర్వే నెం. 27/4 మరియు 28/4లలో 106.66 చ॥గ॥లు లేదా 89.17 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఖాళీ ప్రదేశము మరియు గృహము మున్సిపల్ ఇంటి నెం. 35-6-6-9/ఐ (35-6-6/9/ఐ) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** సుభాష్ చంద్ర గౌడ్ ఇంటి నెం. 35-6-6/9/ఎ, **పడమర:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** సుమన్ ప్లాటు, **దక్షిణం:** ఎం. రామచంద్రా రెడ్డి ఇంటి నెం. 35-6-6/9/హెచ్. |
| 15 | శ్రీమతి పాపని గంటల (రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 47,91,908/- (రూపాయలు నలభై ఏడు లక్షల తొంభై ఒక్క వేల తొమ్మిది వందల ఎనిమిది మాత్రమే) | 26-జులై -2025 | సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మం॥, అమీన్‌పూర్ మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 440/1లో 4251 చ॥గ॥లలో 40 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతోపాటు "అబోడ్ కెవిఆర్ రెసిడెన్సీ" నందు 1002 చ॥అ॥ల బిల్టప్ ఏరియా లేదా 93.09 చ॥మీ॥ల (కామన్ ఏరియాలు కలుపుకొని) 80 చ॥అ॥ల ఒక కార్ పార్కింగ్‌తో పాటు 5వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 506 యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** గుడి & గ్రామ కంఠం, **దక్షిణం:** సర్వే నెం. 442/భాగములోని భూమి, **తూర్పు:** సర్వే నెం. 438 మరియు 439లలోని భూమి, **పడమర:** రోడ్డు, **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| 16 | శ్రీ గుంజి రమేష్ బాబు (రుణగ్రహీత) శ్రీమతి గుంజి భారతి (సహ-రుణగ్రహీత) మెస్సర్స్ జివిఎస్ ప్రాసెస్ ఇంజనీర్స్ సహ-రుణగ్రహీత) ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ శ్రీ గుంజి రమేష్ బాబు | 30-జూన్-2025* నాటికి రూ. 77,34,194/- (రూపాయలు డెబ్బై ఏడు లక్షల ముప్పై నాలుగు వేల నూట తొంభై నాలుగు మాత్రమే) | 26-జులై -2025 | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మం॥, గుండ్లపోచంపల్లి గ్రా॥, సర్వే నెం. 14(పి), 15(పి), 16(పి) & 17(పి), "స్టెర్లింగ్ హోమ్స్" వద్ద ఉన్న 202 చ॥గ॥లు కలిగిన ప్లాట్ నెం. 44లోని భూమి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 45, **దక్షిణం:** ప్లాట్ నెం. 43, **తూర్పు:** రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 41 మరియు జతచేయబడిన అన్ని స్పెసిఫికేషన్ల ప్రకారం పైన ఉన్న ప్లాట్ నెం. 44లో 2593 చ॥అ॥ల విస్తీర్ణంలో ఉన్న ఆ విలాసవంతమైన ఇల్లు. |
| 17 | శ్రీ కొడె శ్రీనివాస్ (రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 43,40,477/- (రూపాయలు నలభై మూడు లక్షల నలభై వేల నాలుగు వందల డెబ్బై ఏడు మాత్రమే) | 26-జులై -2025 | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, జిహెచ్‌ఎంసి ఉప్పల్ సర్కిల్ క్రింద, ఉప్పల్ భాగత్ గ్రా॥, హెచ్‌ఎండిఎ అభివృద్ధి చేసిన లేఅవుట్ వద్ద సర్వే నెంలు. 1 నుండి 40, 282 నుండి 368, 369(పి), 370 నుండి 373, 374(పి), 375 నుండి 387, 395 నుండి 401, 454, 456 నుండి 459, 505 (పి), 510 నుండి 564 లలో మొత్తం భూమి విస్తీర్ణము 1000 చ॥గ॥లలో 50 చ॥గ॥లు లేదా 41.8 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా దామాషాతో నిర్మించబడిన **"టీ మైన్ అంకుర"** నందు 1120 చ॥అ॥ల (కామన్ ఏరియాలు కలుపుకొని), 100 చ॥అ॥ల ఒక కార్ పార్కింగ్‌తో పాటు నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 402 యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం:** 60'-00" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 1396, **తూర్పు:** ప్లాట్ నెం. 1388, **పడమర:** ప్లాట్ నెం. 1386. **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 402 సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్ & స్టెయిర్‌కేస్. |
| 18 | శ్రీ యెనిపెల విష్ణు నారాయణ (రుణగ్రహీత) శ్రీమతి యెనిపెల రమాదేవి (సహ-రుణగ్రహీత) | 30-జూన్-2025* నాటికి రూ. 19,50,380/- (రూపాయలు పంతొమ్మిది లక్షల యాభై వేల మూడు వందల ఎనభై మాత్రమే) | 26-జులై -2025 | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట మం॥, పీరన్‌చెరువు గ్రామ పంచాయతీ క్రింద, గంధంగూడ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 12 & 13 లలో 105.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 87.78 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 2 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** 15'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 1, **పడమర:** పొరుగువారి భూమి. |
| 19 | శ్రీ పండాల జగన్‌మోహన్ (రుణగ్రహీత) శ్రీమతి పండాల భారతి (సహ-రుణగ్రహీత) శ్రీ కూతడి ప్రభాకర్ (హామీదారు) | 30-జూన్-2025* నాటికి రూ. 23,75,190/- (రూపాయలు ఇరవై మూడు లక్షల డెబ్బై ఐదు వేల నూట తొంభై మాత్రమే) | 26-జులై -2025 | రంగారెడ్డి జిల్లా, కీసర మం॥, జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్‌పరిధిలో, భావన నగర్, వీవర్స్ కాలనీ వద్ద సర్వే నెం. 165లో 160 చ॥గ॥లు లేదా 133.76 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 237/ఎఫ్ యావదాస్తి (బ్లాక్ నెం. 3 క్రింద కవర్ చేయబడినది) **సరిహద్దులు: ఉత్తరం:** 33' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 237/పి, **తూర్పు:** ప్లాట్ నెం. 237/ఇ, **పడమర:** ప్లాట్ నెం. 237/జి. |

*చెల్లింపు మరియు/లేదా రాబట్టుకొనే తేదీ వరకు అయిన వర్తించే విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైన వాటితో.
సదరు రుణగ్రహీతలు ఒకవేళ పైన తెలిపిన విధంగా **హెచ్‌డిఎఫ్‌సికి** మొత్తమును చెల్లించుటలో విఫలమైనట్లయితే అప్పుడు **హెచ్‌డిఎఫ్‌సి** సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధప్రతినిధి(లు) వారి సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) పై వారి స్వంత బాధ్యతపై నష్టాలతో కూడిన పర్యసానము ఎదుర్కొనవలెను.
కావున సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) వారు సదరు చట్టం క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) **హెచ్‌డిఎఫ్‌సి** వారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా ఏవిధమైన అమ్మకము లేదా లీజు లేదా మరే ఇతరములైన బదిలీలు చేయుటకు నిషేధించడమైనది. ఎవరైనా వ్యక్తి సదరు చట్టములోని నిబంధనలు లేదా దాని క్రింద చేయబడిన రూల్స్‌ను ఉల్లంఘించినట్లయితే అట్టివారు చట్టం క్రింద కారాగారము మరియు/లేదా జరిమానాకు శిక్షార్హులు.


తేది: 12-సెప్టెంబర్-2025
ప్రదేశం: హైదరాబాద్
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున
సం/- అధీకృత అధికారి
రిజిస్టర్డ్ ఆఫీస్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబై -400020.


# రక్తదానం ప్రాణదానంతో సమానం : పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** సమయానికి రక్తం అందక ఎంతో మరది ప్రాణాలు కోల్పోతున్నా రని, రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదా తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయ డం స్ఫూర్తిదాయకమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ జన్మదినం సంద ర్భంగా నిర్వహించిన మెగా రక్తదానం శిబిరంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సీని యర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారిని అభినందిస్తూ, శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రశంస పత్రాలు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని, పుట్టిన రోజు సందర్భంగా మహా రక్త దానం శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. రక్తదాతలు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా తప్పనిసరిగా రక్తదానం చేస్తే, నిండు ప్రాణాలను కాపాడినవారు అవుతారని అన్నారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ఇతర ప్రాణాలు కాపాడిన దైవ సమానులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలే ప్రాణరక్ష : ఐపీఎస్ అవినాష్ మహంతి



**చేవెళ్ల,సెప్టెంబర్ 12 (నినాదం):** ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్ అన్నారు. చేవెళ్ల కస్తూర్బా పాఠశాలలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (టిటిఐ) ఆధ్వర్యంలో శుక్రవారం బాలికలకు అవగాహన కార్యక్రమం జరిగింది. టిటిఐ ఇన్‌ఛార్జి నరసింహా రెడ్డి, సభ్యులు నవీన్ చారి, మస్తాన్ వలీ, మల్లేశ్వర రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ నియమాలు, సూచికలు, వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తలు వివరించారు. అతివేగం ప్రమాదకరమని, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గి సమాజం సురక్షితమవుతుందని సూచించారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు కోసం రూరల్ గ్రామాల్లో పరిశీలన

### రంగంలోకి అదనపు కలెక్టర్ శ్రీజ



**వైరా,సెప్టెంబర్ 12(నినాదం):** వైరా మున్సిపాలిటీ కి డంపింగ్ యార్డు స్థలం కోసం 8 ఏళ్లుగా అన్వేషిస్తున్నారు. మున్సిపాలిటీ గ్రామాల్లో కాక వైరా రూరల్ మండల గ్రామాల్లో ఎక్కడ ప్రభుత్వ భూమి ఉంటే అక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని అధికారులు ఆరాటపడుతున్నా ఆ కార్యాచరణ దాల్చడం లేదు. తాజాగా శుక్రవారం అదనపు కలెక్టర్ శ్రీజ ఆధ్వర్యంలో కౌన్సెలర్ కెవి శ్రీనివాసరావు ముసలిమడుగు గ్రామం లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఆ భూమిని డంపింగ్ యార్డు కోసం కేటాయించినా వైరా పట్టణానికి ఆ స్థలం సుమారు 7కి మీ దూరం ఉంటుంది. అక్కడికి వెళ్లేందుకు కూడా రోడ్డు సౌకర్యం కూడా లేదు. ఆ భూమిలో కొంత భాగంలో గిరిజన ఆశ్రమ పాఠశాల నిర్మించి నిరుపయోగం బడుతుంది. పాఠశాల నడుస్తున్నా పాఠశాల వరకైనా సిసి రోడ్డు వేయలేక పోయారు. ఇప్పటికే మండలంలోని గరికపాడు, కొండకుడిమ, తల్లాడ మండల పరిధిలోని కొడవటిమెట్ట (రెడ్డిగూడెం)లో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించి చెత్త వాహనాలను పంపించిన అన్ని గ్రామాలలో ప్రజలు వద్దంటే వ్యతిరేకత రావడం తో ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డుల జోలికి వెళ్లలేదు. ఇప్పుడు తాజాగా ముసలిమడుగు గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని అధికారులు పరిశీలించారు. మునిసిపాలిటీ పరిధి లోని గ్రామాలలో ఏదైనా ప్రభుత్వ భూమి ఉన్నదా అనే విషయాన్ని పరిశీలించడం లేదని తెలుస్తుంది. ఏదేమైనా వైరా మున్సిపాలిటీ చెత్తను గ్రామంలో ప్రజలు భరించేందుకు అంగీకరించడం లేదు. సర్వే బృందం తో వెళ్ళిన అధికారులు ముసలిమడుగు గ్రామంలోని స్థలాన్ని ఫైనల్ చేస్తుందా లేదా వేచిచూడాలి మరి.

## ఏచూరి సేవలు చిరస్మరణీయం

### సిపిఎం సీనియర్ నాయకులు చిలుక బాల్రెడ్డి



**కల్వకుర్తి, సెప్టెంబర్ 12 (నినాదం):** కామ్రేడ్ సీతారాం ఏచూరి సేవలు చిరస్మరణీ యమని సిపిఎం సీనియర్ నాయకులు చిలుక బాల్రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ ఆల్ ఇండియా మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం సీనియర్ నాయకులు చిలుక బాల్రెడ్డి మాట్లాడుతూ ఏచూరి రెండు సార్లు రాజ్యసభ సభ్యునిగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా కొనసాగారన్నారు. ఉన్నత కుటుంబాల్లో పుట్టి ఆర్థిక అసమానతలు, వర్గాలు లేని సమాజం కావాలని నిరంతరం పరితపించారని అన్నారు. దేశంలో దోపిడీ లేని సమాజంరావాలన్నా,కులంపేరుతో, మతం పేరుతో మనుషుల మధ్య వైశ్యా మ్యాలు పోవాలంటే మార్క్సిజం తప్పవేరే మార్గం లేదని నమ్మిన వ్యక్తి సీతారాం అన్నారు. విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐలో చేరి ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కార్యదర్శిగా పనిచేశారు. చనిపోయే వరకు సిపిఎం ఆల్‌ఇండియా ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని గుర్తు చేశారు. ఆయన అనేకదేశాలు తిరిగి వామపక్ష ఉద్యమం విస్తరణ కోసం అనేక ఉపన్యాసాలు చేశారన్నారు. శ్రీలంకలోఆయన శిష్యుడు దేశ అధ్యక్షునిగా కొనసాగుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. ఆంజనేయులు, జిల్లా నాయకులు పరుశురాములు, మండల నాయకులు బాలయ్య, చంద్రయ్య, వెంకటయ్య, శ్రీనివాసులు, జగన్, మల్లేష్ ,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన ప్రజా పాలన పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

### పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అంకితమిచ్చిన రచయిత ముచ్చర్ల దినకర్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 ( నినాదం):** మన ప్రజాపాలన ప్రగతి వైపుకు తెలంగాణ పయనం అనే పుస్తకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హైదరాబాదులోనిజూబ్లీ హిల్స్ తననివాసంలో శుక్రవారంఆవిష్కరించారు. పుస్తకరచయిత, తెలంగాణ సాంస్కృతికశాఖ సలహా మం డలిసభ్యులు ముచ్చర్ల దినకర్ ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డికి పుస్తకాన్ని అంకితం ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 20నెలల్లో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతున్నదని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం చెపట్టిన కార్యక్రమాలను పుస్తకరూపంలో తీసుకురావాడాన్ని అభినందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 7 డిసెంబర్2023న ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది. ఆనాటి నుండి చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయడం కోసం 18 నెలల పాలనపై వివిధ పత్రికల్లో రాసిన 18 వ్యాసాలతో ఒకపుస్తకంగా ప్రచురించడం జరిగింది. ప్రజాప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, ఎల్‌ఓపి రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారంగా దేశంలో కులగణనకోసం తెలంగాణ ప్రభుత్వం ముందు వరసలో నిలబడింది. దేశానికే దిక్సూచి తెలంగాణలో కులగణన, బీసీ డిక్లరేషన్ బిల్లు తెలంగాణ చారిత్రకనిర్ణయంతోపాటు 3దశాబ్దాల పోరాటంఎస్సీ వర్గీకరణ అమలు, యంగ్ ఇండియా, వరిపంట బోనస్, పాటకు పట్టాభిషేకం, మామ్మునూరు ఎయిర్ పోర్టు, మూసి మణిహారం, హైడ్రాను స్వాగతిస్తున్న తెలంగాణ, కృష్ణా నదిలో తెలంగాణ నీటి వాటా తేల్చాల్సిందే, ప్రపంచ అందాల పోటీలు తోపాటు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఈపుస్తకంలో తెలియజేశారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ శాసన సభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, పుస్తక రచయిత ముచ్చర్ల దినకర్ పాల్గొన్నారు.

## పంటలకు సరిపడా యూరియా అందజేయాలని రైతుల ఆందోళన



**వైరా సెప్టెంబర్ 12 (నినాదం)** వైరా నియోజకవర్గ కేంద్రంలో రైతులకు యూరియా సరఫరా చేయాలని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులునిరసన చేపట్టారు. నిరసన కార్యక్ర మంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి బొంతు రాంబాబు రైతు సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ పంటలు సాగు చేసిన రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. యూరియా కొరత వలన పంటలు సాగుచేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని సరిపడా యూరియా అందకపోవడం వలన రైతులు సాగు చేసిన పంటలు నాసిరకంగా తయారయ్యాయని దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరా చేయటంలో విఫలం చెందారన్నారు. యూరియా కోసం రోజులు తరబడి సహకార సంఘం కార్యా లయాల వద్ద కాపలా కాస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకొని యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు పంట నష్టపరిహారం అందించాలని పెసర కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు సైకిల్ పంపిణీ



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 12 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగరలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని "మోడీ గిఫ్ట్"గా సైకిల్ పంపిణీనిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులు మంచిమార్కులుసాధించి ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని భవిష్యత్‌లో సంజయ్‌న్నగర్వపడేలా ఉండాలని ఆకాంక్షించారు. రాబోయే 9,8,7తరగతి వాళ్లకు కూడా సైకిల్ పంపిణీ ఉంటుందని, 1నుంచి 5వతరగతి వరకు మోడీగిఫ్ట్ పేరు మీద స్కూల్‌బ్యాగ్స్ వాటర్ బాటిల్స్ బుక్స్ పంపిణీ కూడా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లాకౌన్సిల్ మెంబర్‌పైడిపల్లి పృథ్వీరాజ్, మండల సీనియర్ నాయకులు గుండెల్లి సదానందం, దొంగల వేణు, శక్తి కేంద్రంఇంచార్జ్ రఘునాయకుల ప్రదీప్‌రెడ్డి, మండల యువ మోర్చా అధ్యక్షులు సింగం రాజేందర్, జుమ్మల శ్రీనాథ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ అనుదీప్





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్12(నినాదం):** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం.గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్‌ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈవిఎం, వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. ఫైర్ అలారం పరిశీలించారు. అగ్నిమాపక యంత్రాలు కండీషన్ పర్యవేక్షణ చేయాలన్నారు. మొదటి అంతస్తులో స్లాబ్ ను పరిశీలించి,నీరు నిల్వకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వ వుండొద్దని, పడ్డ నీరు వెంటనే వెళ్లిపోయేలా డ్రైయినేజి వ్యవస్థ ఉండాలన్నారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్‌కు తెలిపారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ.రాజు, కలెక్టరేట్ ఎన్ని కల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతి నిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జి.విద్యాసాగర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఎస్. నవీన్ రెడ్డి, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిఎస్ పిపార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ





**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 ( నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్‌నగర్‌కాలనీలో అంగన్వాడి కేంద్రాన్ని నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదవత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు ఇచ్చే బాలామృతం, పౌష్టికాహార సామాగ్రిని ఎక్స్పైర్ డేట్ పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అంగన్వాడి టీచర్లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాంనగర్‌కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్నికలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్శనలో ఆయన కేంద్రంలోని ప్రతివిభాగాన్ని సమగ్రంగా పరిశీలించారు. అంగన్వాడి సిబ్బందిని పలకరించి, కేంద్రంలో లబ్ధిదారులకు అందిస్తున్న సదుపాయాలపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులకు, గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు అందిస్తున్న ఆహార పదార్థాలను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. కేంద్రంలో నిల్వ ఉంచిన బాలామృతం ప్యాకెట్లు, గుడ్లను పరిశీలించి వాటి ఎక్స్‌పైరీ డేట్లను పరిశీలించారు. గడువు ముగియకముందే ఆహార పదార్థాలను వినియోగించుకోవాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం చేయరాదని సిబ్బందిని సూచించారు. చిన్నారలకు పోషకాహారం నిరంతరం అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గుడ్ల పరిమాణాలు పెద్దగా ఉండేలా ముందుగానే చూసుకొని గుడ్లను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వంటగదిని కూడా పరిశీలించిన కలెక్టర్ వంట సామాగ్రి పరిశుభ్రతను గమనించారు. గర్భిణులకు, చిన్నారులకు ఏ రకమైన భోజనం అందిస్తారో అడిగి తెలుసుకున్నారు. ఏసమయానికి భోజనం ఇస్తారు, మెనూ ఎలా ఉంటుందో అనే వివరాలను సిబ్బంది నుండి సేకరించారు.

అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులు ఆడుకునే ఆట వస్తువులను పరిశీలించి, పిల్లలకు ఆకర్షణీయంగా ఉండే, ఆసక్తి కలిగించే ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లలకు ఆనందం కలిగించే ఆటలు, విద్యతో పాటు వినోదాన్ని కలిపిన సామగ్రి అందుబాటులో ఉంచాలన్నారు. కేం ద్రంలో ఉన్న చిన్నారులతో కలెక్టర్ ముచ్చటించారు. వారు చదివి వినిపించే ఆటలు, పాటలను ఆసక్తిగా విన్నారు. పిల్లలు చురుకుదనంతో పాల్గొనడం చూసి సంతోషం వ్యక్తం చేశారు. పిల్లల సంఖ్య, గర్భిణుల సంఖ్య, లబ్ధిదారుల వివరాలను తెలుసుకుని అవసరమైతే కొత్తఆట వస్తువులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

### షెడ్యూల్డ్ కులాల వసతి గృహ పరిశీలన వంటగది, భోజన పద్ధతులపై ఆరా కలెక్టర్ బాదావత్ సంతోష్

అనంతరం అంగన్వాడీ భవనానికి సమీపంలో ఉన్న షెడ్యూల్డ్ కులాల కళాశాల విద్యార్థుల వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు నివసిస్తున్నారు, వారు క్రమం తప్పకుండా కళాశాలకు వెళ్తున్నారా అనే వివరాలను ఆరా తీశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వార్డెన్‌ను ప్రశ్నించారు. వసతి గృహానికి కావలసిన మౌలిక సదుపాయాలను వసతి గృహ అధికారి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ అనుకూలంగా స్పందించి, విద్యార్థుల సౌకర్యం కోసం అవసరమైన సదుపాయాలను త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు అందించే ఆహార పదార్థాలు ఎల్లప్పుడూ తాజావి కావాలని, గర్భిణులు, చిన్నారులు ఆరోగ్యకరమైన ఆహారం పొందాలని, పిల్లలకు సరదాగా, విద్యను కలిపిన ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని, వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలని సిబ్బంది, అధికారులు క్రమం తప్పకుండా శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, సిడిపిఓ, అంగన్వాడి సిబ్బంది, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### మణుగూరులో విలాద్ ఉన్ నబీ వేడుకలు



**మణుగూరు, సెప్టెంబర్ 12(నినాదం):** ముస్లింలు అతి పవిత్రంగా భావించే ఇలాదున్ నబీ వేడుకలను భక్తి శ్రద్ధలతో శుక్రవారం మణుగూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు సురక్ష బస్టాండ్ నుండి పూల మార్కెట్ వరకు నుండి సినిమా హాల్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలంతా జమానసీదు వరకు నారే తక్బీర్ అల్లాహు హు అక్బర్ నారే రీసాలత్ యా రసూల్ అల్లా అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జమా మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ ర్యాలీలో మోహినుద్దీన్ ఇస్మాయిల్ జావీద్ ఖాసిం ముస్లిం పెద్దలు ముస్తఫా సిరాజ్ నూరుద్దీన్ అబ్దుల్లా రహీం పాషా చంద హుస్సేన్ వహీద్ హమారే ఆలయ తదితరులు పాల్గొన్నారు.

### ఏచూరికి నాయకుల నివాళులు



**పాలేరు,సెప్టెంబర్12(నినాదం)**నేలకొండపల్లి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతన్మాద విధానాలను సిపిఐ ( ఎం) సీనియర్ నాయకులు మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరికి ఇచ్చే ఘనమైన నివాళిఅని సిపిఐ(ఎం) సీనియర్ నాయ కులు ఏటుకూరి రామారావు జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం స్థానిక రావెళ్ల సత్యనారా యణ భవనములో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో వారు మాట్లాడుతూ గత పదేళ్ల కాలములో కేంద్రంలో బిజెపి అనుసరి స్తున్న మాతన్మదా విధానాలకు అడ్డుకట్ట వేయటములో సీతారాం ఏచూరి విశిష్టమైన కృషి చేశారన్నారు. బిజెపి మతన్మదాని ఎదుర్కొనేలా భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యవస్థలను పట్టిష్యం చేసేందుకు ప్రజా సమస్యల పరిష్కా రానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు రచ్చ నరసింహారావు పగిడి కత్తుల నాగేశ్వరావు మండల నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు మారుతి కొండలరావు మందడపు మురళి కృష్ణ దండ సూర్యనారాయణ డేగల వెంకటేశ్వరరావు ఇట్టూరి అశోక్ ఎర్రదేశి నరసింహారావు గుగులోత్ వీర నాయక్ ఎల్లమంది లెనిన్ ఏలూరి రామారావు నున్న మధుసూదన్ రావు వాసంశెట్టి నరసయ్య గడిపూడి వెంకటేశ్వర్లు పచ్చిపాల వెంకటేశ్వర్లు నాగేశ్వరావు సామల మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లకు పటిష్ట ఏర్పాట్లు

### సిసిఐచే పత్తి కొనుగోళ్లపై అధికారులతో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి సమావేశం



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్12(నినాదం):** పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో 2025-26 పత్తి సీజన్‌లో సిసిఐచే పత్తికొనుగోలుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పత్తి రైతులకు పత్తి అమ్మకంలో ఇబ్బందులు లేకుండా, మద్దతు ధర కు కొనుగోలు చేయాలన్నారు. ఖమ్మం జిల్లాలో 2025-26 సీజన్ లో 2 లక్షల 25 వేల 613 ఎకరాల్లో పత్తి పంట వేశారన్నారు. ఇందులో 27 లక్షల 7 వేల 356 క్వింటాళ్ల పత్తి దిగుబడి అంచనా ఉందన్నారు. 5 సిసిఐ కేంద్రాలు, 9 జిన్నింగ్ మిల్లుల వద్ద కొనుగోలు కు ప్రతిపాదిం చినట్లు తెలిపారు. నిబంధనల మేరకు పత్తి కొనుగోళ్లు చేయాలన్నారు. రైతులు కనీస మద్దతు ధర పొందడానికి ఆధార్ తప్పనిసరి అని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో రైతులు నమోదవ్వాలన్నారు. మద్దతు ధర, తేమ శాతం, కొనుగోళ్లపై విస్తృత ప్రచారం చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించి, చైతన్య పరచాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, సజావుగా పత్తి కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఆర్టీఓ వెంకటరమణ, సిసిఐ జిల్లా ఇంచార్జ్ అవినాష్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి, విద్యుత్ శాఖ డిఇ రామారావు, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా బిడ్డల ఆదరణ మరువలేను

### వద్దిరాజు మున్నూరు కాపుల ఘన సన్మానం





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్12:(నినాదం):** ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని తొలిసారిగా ఖమ్మం విచ్చేసిన రాజ్యసభ ఎంపీ ముద్దిరాజు రవిచంద్రను ఖమ్మం నగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించుకున్నారు. స్థానిక బుర్హాన్ పురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మున్నూరు కాపు ప్రముఖులు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పలు రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు ప్రముఖుల సమక్షంలో ఆయనను భారీ గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. ఇటీవల తన అమెరికా పర్యటనలో అక్కడి మున్నూరు కాపు బిడ్డలు చూపిన ఆదరణ, ఆప్యాయత ఎన్నటికీ మరువలేనని అన్నారు. కొద్దిరోజుల తన పర్యటనలో అందర్నీ కలవలేకపోయినందుకు బాధపడుతున్నానని అన్నారు. అమెరికాలో స్థిరపడ్డ మున్నూరు కాపులంతా అక్కడ కమ్యూనిటీ అవసరాల కోసం భవనాలు నిర్మించాలని తాను చేసిన సూచన కు గ్లోబల్ మున్నూరుకాపుఅసోసియేషన్ తోపాటు అక్కడి కుల బంధు వులు అందరూ ఆమోదించారని గుర్తుచేశారు. బీసీల రాజ్యా ధికారమే లక్ష్యంగా మున్నూరు కాపులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన మున్నూరు కాపులు ఇతరులను గౌరవించడంలో ఎప్పుడు ముందుంటారని అన్నారు. బిసీ కులాల్లోని ఇతర సామాజిక వర్గాలను కలుపుకొని పోతూ మున్నూరు కాపు కులాన్ని కూడా బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ప్రముఖులు మేకల భిక్షమయ్య, పారా నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు, కనకం జనార్ధన్, కార్పొరేటర్లు తోట రామారావు, శీలంశెట్టి వీర భద్రం, తోట వీరభద్రం, మాటేటి రామారావు, కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వెంకట్ , సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మేకల నాగేందర్, బీఆర్ఎస్ నాయకులు పిన్ని కోటేశ్వరరావు, యాసా రామారావు, గుళ్లపల్లి శేషగిరిరావు, ఎర్రా అప్పారావు, యూత్ నాయకులు తోట రమేష్, వివిధ నియోజకవర్గాల బాధ్యులు, మాధురి మధు, మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### నేటి జాతీయ లోక్ అదాలత్‌ను

## సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్

**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్12:(నినాదం):** జిల్లా కోర్టు న్యాయ సేవా సదన్‌లో నేడు (శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీ మార్గమే రాజమార్గమని, రాజీ పడదగిన కేసుల్లో రాజీపడి సత్వర న్యాయం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. లోక్ అదాలత్‌ల ద్వారా తక్షణమే వివాదాలను పరిష్కరించుకోవచ్చని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ విజ్ఞప్తి చేశారు.


## గొర్రెల సంఘానికి జానయ్య చేసిన సేవలు మరువలేనివి



**ఖమ్మం, సెప్టెంబర్ 12(నినాదం):** నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామానికి చెందిన మాజీ గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు నోముల జానయ్య అనారోగ్యంతో మరణించారు. జిల్లా గొర్రెల సంఘం అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ మల్లి బాబుయాదవ్ జానయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, జానయ్య లేనిలోటు తీర్చలేనిదని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఓదార్చి నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోముల జానయ్య చాలా సౌమ్యులని, అనాసాగరం గ్రామ గొర్రెల సంఘానికి దాదాపు 15 సంవత్సరాల పాటు చేసిన సేవలు మరువలేనివని,ఏదయినా సమస్య వస్తే జిల్లా సంఘానికి తెలియజేసి సమస్యను పరిష్కారం చేసుకునేవారని, అలాంటి వ్యక్తి మన మధ్యలేక పోవడం చాలా బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు. వారి మరణంతో వారి కుటుంబంతో పాటు గ్రామమంతా కన్నీటి పర్యంతమైంది. యాదవులు భారీ ఎత్తున చేరుకొని అంత్యక్రియలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

కార్యక్రమంలో గ్రామ గొర్రెల సంఘం అధ్యక్షులు యడ్ల తిరుపతయ్య జిల్లా యూనియన్ మాజీ డైరెక్టర్ మల్లెబోయిన శ్రీనివాస్, గట్టు సింగారం గ్రామ గొర్రెల సంఘం అధ్యక్షులు భారీమల్సూర్, యాదవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ మున్సిపల్ ఫోరం ఏకగ్రీవ ఎన్నిక




**ఖమ్మం, సెప్టెంబర్ 12(నినాదం):** ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ మున్సిపల్ ఫోరం ఎన్నికలు జరిగాయి. శుక్రవారం ఈఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, మధిర, వైరా, కల్లూరు, ఏదులాపురం, ఖమ్మం నగర పాలక సంస్థలలో వివిధ స్థానాలలో పనిచేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా మున్సిపల్ ఫోరం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్‌లు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మున్సిపల్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ, వారికి చేదోడు వాదోడుగా ఉండాలని, ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటారని చెప్పారు. టీఎన్జీవోస్ కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ, మున్సిపల్ ఉద్యోగులకు అనేకరకాల ఒత్తిడిలు, సమస్యలు వస్తుంటాయని, ప్రజ లకు మంచి సేవలు అందిస్తూ, మున్సిపల్ ఉద్యోగులకు కూడా నూతన ఫోరం అండగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్‌కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్, టిఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్,లలిత కుమారి, టిఎన్జీవోస్ నగరశాఖ అధ్యక్షులు ప్రభాకరచారి, రుక్మారావు, టీఎన్జీవోస్ నాయకులు దిలీప్ పాల్గొన్నారు.

**నూతన మునిసిపల్ ఫోరం బాధ్యులుగా..**

అధ్యక్షులుగా ఏ.సుధాకర్, అసోసియేటెడ్ అధ్యక్షులుగాఈ.ఉదయ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్లుగా ఎం.శ్రీనివాస్, కె.లింగయ్య, జె.నాగరాజు,జె.సూచిత, సెక్రెటరీగా జి.శ్రీనివాసరావు,జాయింట్ సెక్రెటరీలుగా ఎం.సాంబయ్య, సిహెచ్. శ్రీనివాస్, జె.రాంబాయి, ఏ.ప్రేమ్‌కుమార్‌రెడ్డి, ట్రెజరర్‌గా బి.నాగేశ్వరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.సుధాకర్, పబ్లిసిటీ సెక్రెటరీగా కె.శ్రీకాంత్, స్పోర్ట్స్ సెక్రటరీగా అవినాష్,ఆఫీస్ సెక్రటరీగా కె.హేమనాథ్‌సాయి, కార్యవర్గ సభ్యులుగా ఎం.ప్రవీణ్ కుమార్, పి.రజిని, కృష్ణకుమారి, కవిత, అనురాధలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## 'సాయిరాం'పై తప్పుడు ప్రచారం ఖండిస్తున్నాం

### రోగుల ఆరోగ్య శ్రేయస్సు మా ఆసుపత్రి ప్రధాన కర్తవ్యం. నాటు పసర వైద్యం, మూఢనమ్మకాలు నమ్మకండి.: డాక్టర్ జంగాల సునీల్ కుమార్



**ఖమ్మం, సెప్టెంబర్ 12(నినాదం):** సాయిరాం ఆస్పత్రి పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ పైశాచిగా ఆనందం కొంతమంది గడుపుతున్నారని డాక్టర్ సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సాయిరాం ఆసుపత్రి అధినేత డాక్టర్ జంగాల సునీల్ కుమార్ మాట్లాడుతూ మా ఆసుపత్రి గురించి సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పును ఖండిస్తున్నామని తెలిపారు. ఇటీవల మా ఆసుపత్రిలో చికిత్స పొందిన 13ఏళ్ల బాలుడు కాలేయం క్షీణత (సిరోసిస్) వ్యాధి సమస్యలతో ప్రాణాపాయస్థితిలో ఉండి మా ఆసుపత్రికి తీసుకురాగా, గ్యారంటీ లేదు, గవర్నమెంట్ ఆసుపత్రిలో చేరవమని చెప్పాము, మీ ప్రయత్నం మీరు చెయ్యండి. మీ హాస్పిటల్ లో చేర్చుకొమ్మని ప్రాధేయ పడితే వైద్యం చేయడానికి అంగీకరించాను ఆ బాలుడు ముందుగా పసర నాటువైద్య మందులు వాడినట్లు, అనంతరం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కాలేయ పరీక్షలు బయాప్సీ చేయించుకున్నట్లు తెలిపారు. అక్కడ ఆయనకు కాలేయ మార్పిడి చేయాలని సూచించారని, ఆ తర్వాత మళ్లీ పసర నాటు వైద్యం వాడటంతో మూత్రపిండాల వైఫల్యం మరియు కాలేయం పనితీరు దెబ్బతిని మెదడుకు ప్రభావం చూపే వ్యాధి (ఎన్సెఫలోపతి) సమస్యలు తలెత్తాయని వివరించారు. తీవ్రప్రాణాపాయస్థితిలోఉన్న ఆ బాలుడిని 4 రోజులు ఆలయంలో ఉంచారు, తర్వాతే మా సాయిరాం ఆసుపత్రికి తీసుకువచ్చారని, ఆయన పరిస్థితి అప్పటికే అత్యంత విషమంగా ఆరోగ్యం ఉందని తెలిపారు. రోగి పరిస్థితి గురించి ఆయన బంధువులకు స్పష్టంగా వివరించి, వారి అంగీకారంతోనే చికిత్స అందించామని అన్నారు.

వైద్యం అందించే సమయంలో రోగి బంధువులను కూడా నేరుగా చికిత్స విభాగంలోకి అనుమతించి, రోగి పరిస్థితిని ఎప్పటికప్పుడు వివరించామని, రోగి చేతులు కాళ్లు కదుపుతున్న దృశ్యాలను వీడియోలను మీడియాకు చూపించారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు ప్రచారం కారణంగా ప్రజల్లో అనవసరమైన అపోహలు కలుగుతున్నాయని, మా ఆసుపత్రి ఎల్లప్పుడూ ప్రభుత్వ మార్గదర్శకాలు, వైద్య నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా, నమ్మకమైన వైద్య సేవలు అందిస్తోందని డాక్టర్ జంగాల సునీల్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ బోల్లికొండ శ్రీనివాసరావు , డాక్టర్ జంగాల స్వాతి. డాక్టర్ సురేందర్ రెడ్డి డాక్టర్ నారాయణ, డాక్టర్ రవి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తాం**

**4 వేల వసతిగృహాలకు సన్నబియ్యం సరఫరా**

**రేషన్ బియ్యంలోనూ నాణ్యత పెంచుతాం**

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



**కాకినాడ,సెప్టెంబర్12(నినాదం):** రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు. శుక్రవారం కాకినాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతేడాది కంటే రూ.3500 కోట్లు- అదనంగా ఖర్చు చేయబోతున్నట్లు- చెప్పారు. అంచనాలకు మించి సూపర్‌ఫైన్ రకం ఈ ఏడాది మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా 40వేల పాఠశాలల్లో 4 వేల వసతిగృహాలకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు- తెలిపారు. రేషన్ బియ్యంలోనూ నాణ్యత పెంచుతామన్నారు. శుక్రవారం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, విసి ఎండి మనజీర్ జిలాని సమూన్లతో కలిసి పూర్వ ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ డియంలు, డిఎస్ఓలు, వ్యవసాయ, రెవెన్యూ, సహకార, మార్కెటింగ్, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులతో ప్రాంతీయ సమావేశం నిర్వహించి 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రణాళికపై చర్చించి లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ గత యేడాది ఖరీఫ్ సీజను సేకరణలో తీసుకున్న మంచి ప్రణాళికలు చేపట్టామని రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి 48 గంటలలోపే చెల్లింపులు చేపట్టామని చెప్పారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలో 7.67 లక్షల మంది రైతుల నుండి 12,557 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేయడమే కాక గత ప్రభుత్వం రైతులకు బకాయిపెట్టి వెళ్లిన 1674 కోట్ల మొత్తాన్ని కూడా కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించిందన్నారు. 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణలో గోనె సంచులు, రవాణా వాహనాల పరంగా ఇబ్బందులు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు కార్యాచరణతో సంసిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటలు ముందే అక్టోబరు రెండవ వారానికే కోతకు వస్తున్నందున అన్ని జిల్లాలో ధాన్యం మార్కెటు-÷-క వచ్చేందుకు నాలుగైదు రోజుల ముందే సేకరణ కేంద్రాలను ప్రారంభించాలని, ఇందుకు సిబ్బందికి అవసరమైన పిపిసి కేంద్రాల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని 1234 రైతు సేవా కేంద్రాలను, 691 రైసు మిల్లులను అనుసంధానం చేసి సేకరణ పక్రియను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలన్నారు. గత ఖరీఫ్ సీజనలో రాష్ట్రంలో 35.94 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ చేసామని, అధిక దిగుబడుల అంచనా, కేంద్రం జారీచేసిన అదనపు కేటాయింపులతో 2025-26 ఖరీఫ్ సీజనులో రాష్ట్ర చరిత్రలో తొలి సారి అత్యధికంగా 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంను చేపట్టామన్నారు. ఇందులో తూర్పు గోదావరి జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమగోదావరి జిల్లాలో 5 లక్షలు, బిఆర్ఏ కోనసీమ జిల్లాలో 3.50 లక్షలు, కాకినాడ జిల్లాలో 3 లక్షలు, ఏలూరు జిల్లాలో 4 లక్షలు వెరసి 19.50 లక్షల మెట్రిక్ టన్నులు ఉమ్మడి గోదావరి జిల్లాలోనే సేకరణ జరగనుందని తెలిపారు.??అలాగే కేంద్ర ప్రభుత్వం వరి సాధారణ రకాలకు 2369 రూపాయలు, ఏ గ్రేడ్ రకాలకు 2389 రూపాయలకు పెంచి మద్దతు ధరలను ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో రైతులను నుండి కొనుగోలు చేసిన ఫైన్ రకాల ధాన్యాన్ని 41 వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల భోజన పథకానికి బియ్యంగా సరఫరా చేస్తున్నామని, ఈ ఖరీఫ్ సీజనులో రైతుల నుండి ఫైన్ రకాల ధాన్యం సేకరకణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి మిల్లర్ల నుండి బ్యాంకు గ్యారెంటీ-లను ఆ÷-లనైన్ ద్వారా సేకరిం చాలని మంత్రి తెలిపారు. సమావేశంలో తొలుత పౌర సరఫరాల సంస్థ విసి ఎండి మనజీర్ జిలాని సమూన్ ధాన్యం సేకరణ పక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంస్థ రూపొందించిన ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఆ÷-లనైన్ పోర్టల్ గురించి అధికారులకు వివరించారు. ఈ పోర్టల్లో రైతు సేవా కేంద్రాలు, సిబ్బంది, కొనుగోళ్లు చెల్లింపులు వాహనాలు వెబ్రెట్లు- మాయిశ్చర్ మీటర్లు, గోనెసంచులూ మిల్లులు ఫీడ్ బ్యాక్ తదితర సమాచారాన్ని పొందుపరచాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, తూర్పు గోదావరి జిల్లా డియం గణేశ్ కుమార్, ఏలూరు జిల్లా డియం పిఎస్ఆర్ మూర్తి ఆయా జిల్లాలలో 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణకు చేపట్టిన చర్యలను మంత్రి నాదెండ్లకి వివరించారు.

**BRANCH SHIFTING**

For better convenience of our valued customers, our
**CHERUKUPALLI**
branch will be shifted to a new premises with effect from
**12.12.2025**
The new address is mentioned below:
**Muthoot Finance Ltd**
Ground floor, Door No:1-230-1,
Gullapalli Panchayat, Cherukupalli Mandal,
Koti center, Baptla District,
Andhra Pradesh State, Pin - 522309.
Phone No - 08648246195,
09188904217, 08138911226.
Email id : mgche3353@muthootgroup.com
In case of any grievance please call - 0484 4804074
We solicit your continued patronage and support.
Muthoot Finance
A Muthoot M George Enterprise

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**PALAKOL**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
**12.12.2025** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
**Muthoot Finance Ltd**
Ground Floor, D.No.6-4-1,
Opp: Canara Bank, Bheemavaram Road,
Palakol, Palakol Mandalam,
West Godavari District,
Andhra Pradesh State, Pin -534 260.
Phone No - 08814223845,
09188903500, 09567269788.
Email id : mgpal649@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**GOPALAPURAM**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
**12.12.2025** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
**Muthoot Finance Ltd**
Ground Floor, RSNo.432/1, Near SBI,
Gopalapuram, Gopalapuram Mandalam,
East Godavari District,
Andhra Pradesh State, Pin - 534 316
Phone No - 08813257337, 09188903526,
09567271279.
Email id : mggop3118@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**GANAPAVARAM**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
**12.12.2025** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
**Muthoot Finance Ltd**
Ground Floor, Do.No.9-114,
Durgamma Temple Road, Near Bala Cheruvu,
Ganapavaram, Ganapavaram Mandalam,
West Godavari District, Andhra Pradesh State,
Pin - 534 198.
Phone No - 08818257772, 09188903511,
09567270734.
Email id : mggan2192@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

# మెడికల్ కాలేజీలు కట్టకుండానే ప్రచారం

**జగన్ హయాంలో వైద్య విద్య మరీ అధ్వానం**

**పిపిపి పద్ధతిలోనే కళాశాలల నిర్వహణ**

**తేల్చి చెప్పిన సిఎం చంద్రబాబు**

**జగన్ హయాంలో నిర్లక్ష్యంపై మండిపడ్డ అనిత**

**టెండర్లను రద్దుచేసే అధికారం లేదన్న సత్యకుమార్**



**అమరావతి,సెప్టెంబర్12(నినాదం):** జగన్ మెడికల్ కాలేజీలు కట్టకుండా... కట్టేశామని చెబుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని .. పీపీపీ పద్ధతిలోనే చేపడుతున్నామన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని, నిర్వహణ ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు. వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. బెదిరిస్తే బెదిరిపోయే పరిస్థితి లేదని తెలిపారు. ఒకప్పుడు రాయలసీమలో పదేళ్లలో 8 ఏళ్లు కరవు ఉండేదన్నారు. దేశంలో ఇప్పటికీ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం.. కానీ నీళ్లు ఇవ్వడంతో అక్కడ పరిస్థితి మారిందన్నారు. గోదావరి జిల్లాల కంటే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. హార్టీకల్చర్ సాగు వల్లే ఇది సాధ్యమైందని గుర్తు చేశారు. వృథా జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. ఇదిలావుంటే గతంలో జగన్ శంకుస్థాపన చేసిన వైద్య కళాశాలలన్నీ పునాదుల దశలోనే ఉన్నాయని, మొండి గోడల మధ్య వైద్య విద్యార్థులు చదువుకుంటారా? అని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. పునాదుల దశలోనే వైద్య కళాశాలలు ఉంటే.. అడ్మిషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో.. మెడికల్ కాలేజీలపై వైకాపా నేతలు చేస్తున్న విమర్శలకు ఆమె కౌంటర్ ఇచ్చారు. వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. నోటికొచ్చినట్లు- జగన్ అబద్ధాలు చెబుతున్నారు. వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.5,800 కోట్లు- అవసరం. కానీ, ఐదేళ్లలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.1,450 కోట్లే. పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావట్లేదు. ఈ విధానంలో వైద్య కళాశాలలు నిర్మించి, మౌలికవసతులు కల్పిస్తారు. నిర్వహణ మొత్తం ప్రభుత్వమే చేపడుతుంది. కళాశాలలు తొందరగా నిర్మించాలనే ఉద్దేశంతోనే ఈ విధానం తీసుకొచ్చాం అన్నారు. జగన్ చేసిన పాపం వల్ల.. వైద్య విద్య అడ్మిషన్లు తీసుకురాలేక పోయాం. పీపీపీ విధానంలో టెండర్లు వేసేందుకు ముందుకొస్తే జగన్ బెదిరిస్తున్నారు. అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. మళ్లీ అధికారం లోకి వస్తామని జగన్ పగటి కలలు కంటున్నారు. ఆహా అంటున్న వైద్య కళాశాలలు ఎక్కడున్నాయో చెబితే.. జగన్‌ను నేనే అక్కడికి తీసుకెళ్తా. ఆయన ఆహా అంటారో.. ఓహో అంటారో చూద్దామని అనిత అన్నారు. వైకాపా హయాంలో ఐదేళ్లలో వైద్యకళాశాల భవన నిర్మాణాలను పూర్తిచేయకుండా జగన్ నిద్రపోయారని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. వైకాపా నేతలు ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైద్యకళాశాలకు భవనాలు నిర్మించక పోవడంతో వేలాది మెడికల్ సీట్లను విద్యార్థులు కోల్పోయారని చెప్పారు. లక్షలాది మందికి వైద్యం అందలేదని ఆక్షేపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో వైకాపా అసత్య ప్రచారాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్మాణ టెండర్లు రద్దు చేస్తానని జగన్ ప్రకటించడం దారుణమని.. అలా రద్దు చేయడం ఎవరి తరమూ కాదన్నారు.

## ఏపీలో ఎన్ఎస్డీ క్యాంపస్ ఏర్పాటు యోచన

**న్యూఢిల్లీ,సెప్టెంబర్12(నినాదం):** తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమా అవుతోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, సినీనటు-డు పవన్ కల్యాణ్ అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్డీ) కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్డీని చూస్తే మినీ ఇండియాలా దర్శనమిస్తోందని చెప్పారు. తనకు నటన నేర్పిన సత్యానంద్ ఎస్ఎస్డీ గురించి గొప్పగా చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. కళలు లేకపోతే సమాజంలో హింస ప్రబలుతుందని వ్యాఖ్యానించారు. ఏపీలో ఎన్ఎస్డీ క్యాంపస్ ఏర్పాటు- చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. క్యాంపస్ ఏర్పాటు-పై సీఎం చంద్రబాబుతో చర్చిస్తానన్నారు.

# తురకపాలెం సమస్యలపై ప్రత్యేక దృష్టి

**పరీక్షల నివేదికలు రాగానే చర్యలు**

**న్యూ రాజరాజేశ్వరి పేటలో అదుపులోడయేరియా**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్**



**విజయవాడ,సెప్టెంబర్12(నినాదం):** తురకపాలెంలో అనారోగ్య సమస్యలు, పలువురి మృతికి గల కారణాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. అక్కడి ప్రజలకు అన్ని రకాల పరీక్షలు చేయిస్తున్నామని.. నివేదికలు రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వంద పడకల ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ కేశినేని చిన్ని, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. డయేరియాపై ఏపీ ప్రభుత్వ పరంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో ప్రస్తుతం డయేరియా పరిస్థితి అదుపులో ఉందని చెప్పుకొచ్చారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో మంత్రి సత్యకుమార్ యాదవ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మిశా, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర పర్యటించారు. మెడికల్ క్యాంపులో రోగులతో మంత్రులు సత్యకుమార్, నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడారు. అనంతరం మీడియాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు. తాగునీటి పైపులైన్, అండర్ గ్రౌండ్ వాటర్‌ను పరీక్షలకు పంపామని వెల్లడించారు. నెగిటివ్ రిపోర్ట్ వచ్చినా తాగునీటి సరఫరా నిలిపి వేశామని చెప్పుకొచ్చారు. బయట నుంచి మినరల్ వాటర్ క్యాన్లతో నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలతో కూడా మాట్లాడి ప్రస్తుత పరిస్థితి గురించి కూడా తెలుసుకున్నామని అన్నారు. ఇంటింటికీ వెళ్లి మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు ఇచ్చామని తెలిపారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో 141 మంది డయేరియా (ఉశససర।శ ఈశ।) బారిన పడ్డారని చెప్పుకొచ్చారు. డయేరియా బారిన పడ్డా అందరికీ చికిత్స చేశామని.. ఇప్పుడు 68 మందికి చికిత్స జరుగుతోందని తెలిపారు మంత్రి సత్యకుమార్ యాదవ్. డయేరియా వల్ల ఎవరూ చనిపోలేదని.. వదంతులు నమ్మొద్దని పేర్కొన్నారు. డయేరియా వచ్చిన వారు పలు రకాల కారణాలు చెబుతున్నారని తెలిపారు. పానీపూరీ తిన్నారని, నీళ్లు అని, వంకాయ, ఎండుచేప కూర తినడం వల్ల డయేరియా వచ్చిందని వారు అంటు-న్నారని చెప్పుకొచ్చారు. ఈ రిపోర్టులో కూడా నెగిటివ్ వచ్చిందని.. రెండో విడత కూడా ల్యాబ్‌కు పంపామని వెల్లడించారు. బుడమేరు ప్రాంతం కాబట్టి.. భూగర్భ జలాలు కలుషితం అయ్యాయనే కోణంలో పరిశీలన జరుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.డయేరియా ప్రబలిన వెంటనే అధికారులు వేగంగా స్పందించారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. అవసరమైన చర్యలు తీసుకుని ప్రజలకు వైద్య సేవలు అందించారని అన్నారు. మంత్రులు నారాయణ, సత్యకుమార్‌లు ఇక్కడకు వచ్చి ప్రజలతో మాట్లాడారని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో ఇక్కడ చేపట్టాల్సిన చర్యలపై ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, తాను ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిష్కరిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీమతి బి. అరుణ కుమారి కేరాఫ్ జె. కొల్లన్న (రుణగ్రహీత), 2. శ్రీ జెర్రిపోతుల కొల్లన్న తండ్రి జె. ఓబులేసు (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: డి.నెం. 2-315-1, పి. నారాయణపురం (గ్రా॥), కుడైర్, ఆత్మకూరు, అనంతపూర్ (జిల్లా)-515751. **రుణ ఖాతా నెంలు. AP/ANP/GTKL/A000000023.** | **12-05-2025 రూ. 5,70,108/-** | **09-09-2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్ఆర్ఓ అనంతపూర్, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 9779/2024, 18-06-2024, అనంతపూర్ జిల్లా, కూడేరు మం॥, తిమ్మాపురం గ్రా॥, ఎస్.సి. కాలనీ, సర్వే నెం. 222, ప్రస్తుత వార్డు నెం. 3, తూర్పు-పడమర: 25 చ॥అ॥లు, ఉత్తరం-దక్షిణం: 35 చ॥అ॥లు, కొలత విస్తీర్ణం: 97.22 చ॥గ॥లు గల డి.నెం. 3-23 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రామాంజనేయులు ఇల్లు, పడమర: రాస్తా, ఉత్తరం: రాస్తా, దక్షిణం: గుని అంజనప్ప ఇల్లు. | | |
| 2 | **1. శ్రీ బిల్లె నాగేంద్ర తండ్రి బి. నారాయణప్ప (రుణగ్రహీత), 2. శ్రీమతి బి. భారతి భర్త బిల్లె నాగేంద్ర (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: డి.నెం. 1-13, వేపచర్ల, గోరిదిండ్ల, ఆత్మకూర్ (మం॥), అనంతపూర్ జిల్లా-515751. **రుణ ఖాతా నెంలు. AP/ANP/ANPR/A000000118.** | **12-05-2025 రూ. 7,86,611/-** | **09-09-2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆర్‌డి మరియు ఎస్ఆర్‌డి అనంతపూర్ వద్ద అనంతపురం జిల్లా, ఆత్మకూరు మం॥, గోరిదిండ్ల గ్రామం మరియు పంచాయతీ ఏరియా ఫీల్డ్స్, బాబు స్వభావం: ప్రభుత్వ మెట్ట, సర్వే నెం. 478 పైకి, హెచ్.ఎస్. 0.014, ఎ. 0.03 1/2, ప్రతిపాదిత తనఖాదారు సమర్పించిన ఇంటి పన్ను డిమాండ్ నోటీసు ప్రకారం, డి.నెం. 1-13, అసెస్‌మెంట్ నెం. 16 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: యెల్లన్న స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: నారాయణప్ప స్థలం, దక్షిణం: రోడ్డు, తూర్పు: పడమర: 27 అడుగులు లేదా 8.23 మీటర్లు, ఉత్తరం: దక్షిణం: 56 అడుగులు లేదా 17.07 మీటర్లు. విస్తీర్ణం: 3 1/2 సెంట్లు లేదా 169.4 చదరపు గజాలు. | | |
| 3 | **1. శ్రీ చల్లా సురేంద్ర రెడ్డి తండ్రి సి. వెంకట సుబ్బా రెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీమతి చల్లా బాల గురమ్మ భర్త సి. వెంకట సుబ్బా రెడ్డి (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: డి.నెం. 1-48, తాడిగొట్ల, చింతకొమ్మదిన్నె, కడప (జిల్లా)-516003. **రుణ ఖాతా నెంలు. AP/CDP/CUDP/A000000030.** | **12-05-2025 రూ. 9,52,492/-** | **11-09-2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కడప జిల్లా, కడప రూరల్ మరియు సబ్ జిల్లా, చింతకొమ్మదిన్నె మం॥, తాడిగొట్ల గ్రా॥ మరియు పంచాయతీ వద్ద సర్వే నెం. 508/1ఎలో 234.11 చ॥గ॥ల విస్తీర్ణములో సెక్యూరిటీగా అందించబడిన ఆస్తి ఆర్‌సిసి ఇల్లు, టిన్ షీట్ వసారా మరియు ఆ స్థలంలోని డి.నెం 1/48, అసెస్‌మెంట్ నెం. 050 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జి. కులాయి రెడ్డి ఇల్లు, పడమర: బి. సుబ్బా రెడ్డి ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: వై. ఓబుల రెడ్డి ఇల్లు. | | |
| 4 | **1. శ్రీ పుల్లయ్య గారి రవీందర్ తండ్రి పి. రామచంద్రయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి పుల్లయ్య గారి భూషమ్మ భర్త పుల్లయ్య గారి రవీందర్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: డి.నెం. 2-93, పాతపల్లె (గ్రా॥), పెబ్బైర్ (మం॥), వనపర్తి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509104. **రుణ ఖాతా నెంలు. AP/KUR/KURL/A000000701.** | **14-05-2025 రూ. 7,50,206/-** | **10-09-2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఆర్.ఓ. మహబూబ్‌నగర్ మరియు ఎస్.ఆర్.ఓ. వనపర్తి, తెలంగాణ రాష్ట్రం, వనపర్తి జిల్లా, పెబ్బేర్ మం॥, పాతపల్లి గ్రా॥ & గ్రామపంచాయతీలో ఉన్న 256.88 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 1-11 (అసెస్‌మెంట్ నెం. 861) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వి. ఆనంద్ ఇల్లు, పడమర: సి.సి. రోడ్డు, ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: సి.సి. రోడ్డు. | | |
| 5 | **1. శ్రీ షేక్ ఖాజా బాషా తండ్రి ఎస్. ఖాదర్ (రుణగ్రహీత), 2. శ్రీమతి షేక్ షకీర భర్త షేక్ ఖాజా బాషా (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: డి.నెం. 17-107-13, రహమత్ నగర్, ఆత్మకూర్ (గ్రా॥ & మం॥), కర్నూలు జిల్లా-518422. **రుణ ఖాతా నెంలు. AP/KUR/NDKT/A000000050.** | **14-05-2025 రూ. 8,15,764/-** | **10-09-2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** నంద్యాల జిల్లా, ఆత్మకూర్ ఎస్.ఆర్.ఓ. ఆత్మకూర్ టౌన్ ఏరియా, ఇస్లాంపేట, సర్వే నెం. 431లో 145.2 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములోని డి.నెం. 27-84/15 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాస్తా మరియు యాసిన్ మియా స్థలం, పడమర: ఖలీల్ స్థలం, ఉత్తరం: రహమతుల్లా స్థలం, దక్షిణం: మోహిన్ అహ్మద్ హుస్సేన్ స్థలం. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 13.09.2025, సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు

**మార్పులు, చేర్పులపైనా ప్రజాభిప్రాయ సేకరణ**

**ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే నివేదిక సమర్పణ**






**అమరావతి,సెప్టెంబర్12(నినాదం):** ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు వేగవంతమైంది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలలోపే ప్రభుత్వానికి నివేదికని ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘం భావిస్తోంది. ఆ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. అయితే పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తోంది. రెండు మూడు జిల్లాల ఏర్పాటుతో పాటు- కొన్ని చోట్ల హద్దులు మార్చే అవకాశం ఉందని సమాచారం. వైస్సార్సీపీ హాయాంలో పరిపాలన సౌలభ్యం కోసం 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించారు. అయితే, ఇందులోని గందరగోళం ఉందని మార్పులు అవసరమని భావించింది ప్రస్తుత కూటమి ప్రభుత్వం. ఇందులో భాగంగా కొత్త జిల్లాల ఏర్పాటుతో పాటు- మండలాలు గ్రామాల సరిహద్దులు పేర్ల మార్పు సర్దుబాట్లపై అధ్యయనానికి ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు- చేసింది. ఈ సబ్ కమిటీ- ఇప్పటికే ప్రజలు ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను సేకరించింది. అంతేకాకుండా వినతలను కూడా స్వీకరించింది. వీటన్నిటిపై త్వరలో ఉపసంఘం చర్చించి అసెంబ్లీ సమావేశాలకు ముందే ప్రభుత్వానికి నివేదికను ఇవ్వనుంది. కేంద్రం జనగణన చేయనున్నడంతో 2026 నుంచి 27 వరకు జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు పేర్లు మార్చేందుకు వీలుండదు. కాబట్టి, 2025 డిసెంబర్ 31 లోపు జిల్లాల పునర్విభజన హద్దుల్లో మార్పులు చేర్పులు పూర్తి చేసి అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ప్రకాశం జిల్లా మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు- చేయాలన్న ప్రతిపాదన ఎప్పటినుంచో ఉంది. గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, ఎర్రగుణపాలెం, దర్శి కలిపి ఐదు నియోజక వర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు- చేసే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉంది.అలాగే బాపట్ల జిల్లాలోని అద్దంకి నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజక వర్గాలని మళ్ళీ ప్రకాశం జిల్లాలో కలిపితే అక్కడి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాన్ని కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఇక అమరావతి కేంద్రంగా కొత్తగా అర్బన్ జిల్లా ఏర్పాటు- ప్రతిపాదన కూడా ఉంది. రాజధాని పరిధిలోని 29 గ్రామాలు గుంటూరు జిల్లా మంగళగిరి, తాడికొండ నియోజక వర్గాల్లోకి వస్తాయి. వీటితో పాటు- పెదకూరుపాడు, నందిగామ, జగ్గయపేట నియోజక వర్గాలు భౌగోళికంగా అమరావతికి దగ్గరగా ఉంటాయి. వీటితో కొత్త అర్బన్ జిల్లా ఏర్పాటు చేస్తే ఐదు నియోజక వర్గాలు అయ్యే అవకాశం ఉంటుంది. ఇక గుంటూరు జిల్లాలోనూ గుంటూరు తూర్పు, పశ్చిమ, పత్తిపాడు, పొన్నూరు, తెనాలి కలిపి ఐదు నియోజక వర్గాలు అవుతాయి. ప్రస్తుతం కృష్ణా జిల్లాలో ఉన్న గన్నవరం పెనమలూరు నియోజక వర్గాలని ఎన్టీఆర్ జిల్లాలో కలపొచ్చు. దీంతో ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ తూర్పు, పశ్చిమ, మధ్య, తిరువూరు, మైలవరం, గన్నవరం, పెనమలూరు సహా ఏడు నియోజక వర్గాలు అవుతాయి. కృష్ణా జిల్లాలో ఐదు నియోజక వర్గాలు ఉండే అవకాశం ఉంది.

# సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అమలుచేసి చూపాం**

**పురపాలక శాఖమంత్రి నారాయాణ వెల్లడి**



**విజయవాడ,సెప్టెంబర్12(నినాదం):** సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు చేసేశామని మంత్రి నారాయణ తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్లను సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛ భారత్‌కు అనుగుణంగా స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఏర్పా-టైందని తెలిపారు. స్వచ్ఛమైన తాగు నీరు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్రజలకు ఎంతో కీలకమైందని చెప్పారు.రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇప్పటికే సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు చేశామన్నారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు- వివరించారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్‌ను ఏడాదిలోగా తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని వెల్లడించారు. ఇప్పటివరకూ 81 లక్షల టన్నుల చెత్త తొలగించినట్లు- చెప్పారు. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్ అక్టోబర్ రెండో తేదీకి ముందుగానే 85 లక్షల టన్నుల వేస్ట్‌ను తొలగిస్తామని పేర్కొన్నారు. చంద్రబాబు ఆదేశాలతో మున్సిపాలిటీ-ల్లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. రాష్ట్రంలో 10 వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్‌లు ఏర్పాటు- చేయాలని 2014లో నిర్ణయించినట్లు- గుర్తుచేశారు. ఇప్పటికే ఉన్న రెండు ఎ÷-లాంట్లకు అదనంగా త్వరలో కొత్తగా ఆరు ఎ÷-లాంట్ల నిర్మాణాలు ప్రారంభం కానున్నాయని వివరించారు. ఈ ఎ÷-లాంట్లు- అందుబాటు-లోకి వస్తే ప్రతి రోజూ వచ్చే 7000 టన్నుల చెత్తలో 6500 టన్నుల చెత్త విద్యుత్‌గా మారిపోతుందన్నారు. అదే జరిగితే దేశంలోనే ఏపీ నెంబర్ వన్ అవుతుందని చెప్పుకొచ్చారు.రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటి నుంచి వచ్చే నీటిని ట్రీ-ట్‌మెంట్ ఎ÷-లాంట్ల ద్వారా ట్రీ-ట్ చేసి బయటకు పంపిస్తామన్నారు. మున్సిపాలిటీ-లు, పంచాయతీల్లో డ్రైనేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు- పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికి 100 శాతం స్వచ్ఛమైన తాగు నీరు కుళాయిల ద్వారా అందిస్తామని ప్రకటించారు. కార్పొరేషన్ బోర్డు చైర్మన్, డైరెక్టర్లు, అధికారులతో కలిసి స్వచ్ఛ ఏపీ దిశగా పని చేస్తారని కోరుకుంటు-న్నట్లు- నారాయణ చెప్పారు.

## దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే !


ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలుగు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్దతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు. వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ..ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డిల మరణంతో జాతీయస్థాయిలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్రసూరీడు ఏచూరీ కూడా అస్తమించి ఏడాది కావస్తోంది. ఇంతకాలం ఓ తెలుగు నేత ఉన్నాడన్న ధీమా ఉండేది. చిమ్మ చీకటిలో మిణుమిణుకుమంటూ కనిపించే మిణుగురు పురుగులా సీతారం ఏచూరీ కనిపించేవారు. ఆయన జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కొకరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు కూడా జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు కూడా గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. సురవరం సుధాకర్ రెడ్డి కూడా సిపిఐ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నా, ఇటీవలే మరణించారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవిత కూడా జాతీయ రాజకీయాల్లో కొనసాగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లిష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కానీ కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుంటే కెసిఆర్ అద్భుతంగా రాణించే వారు. భావపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం. కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగే వారు. నిబద్ధ రాజకీయాలను నడుపుకుంటే రాణించడం కష్టం. నిజాయితీ కూడా చాలా ముఖ్యం. అది లేకుంటే ఎంతటివారైనా కాల ప్రవాహంలో కొట్టుకు పోతారు. కెసిఆర్ తనయ కవిత కూడా మంచి వక్త. ఎంపిగా ఆమె బాగా రాణించారు. కానీ లిక్కర్ స్కామ్ ఆమె రాజకీయ ప్రస్థానంపై బురద జల్లింది. ఆ మరకను చెరిపేసుకోవడం అసాధ్యం. దీంతో ఆమె కూడా ఇక రాణించడం కష్టం. జాగృతి పేరుతో ఆమె రాజకీయాలు చేస్తున్నా..తెలంగాణలో ఆ కుటుంబం మొత్తం అవినీతి పంకిలంలో మునిగిన కారణంగా వారిని నమ్మడం కూడా కష్టమే. మొత్తంగా ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని పూడ్చాల్సిన బాధ్యత మనపైనే ఉంది. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశాన్ని వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లిష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఇంగ్లిష్‌పై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను జోడించి పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానయాన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లిష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంట్‌లో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించనుంది. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లిష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్ఎస్ ఆయన వాణిని వినియోగించుకోవడం లేదు. ఇకపోతే దక్షిణాదికే వస్తే...నిర్మలా సీతారామన్ కూడా మంచి వక్త. సమస్యలపై అవగాహన ఉన్న నేత. ఆంగ్లం, హిందీల్లో బాగా పట్టుంది. అయితే ఆమె కేవలం రబ్బర్ స్టాంప్ రాజకీయాలకు అలవాటు పడ్డారు. పార్టీ లైన్ కన్నా, మోడీ లైన్‌లో ఆమె మసలుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో యువత రాజకీయాల్లో రావడానికి మంచి అవకాశం ఉంది. అందుకు ప్రస్తుతం ఖాళీ కూడా ఉంది. దీనిని పూడ్చగలిగే సత్తా ఉన్న నేతలు ముందుకు సాగితే మంచిది.

ఎడిటోరియల్

# సమకాలీన రాజకీయాల్లో సమున్నత నేత

### దేశం కోసం పరితపించిన సీతారాం ఏచూరి ప్రథమ వర్థంతి సందర్భంగా నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్12(నినాదం):** సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణించి అప్పుడే ఏడాది పూర్తయ్యింది. గతేడాది సెప్టెంబర్ 12 మరణించిన ఏచూరి జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఆయన పోయిన ఏడాది లోపే ఇటీవల సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కూడా వయోభారంతో గతించారు. కానీసీతారం మాత్రం అనూహ్యంగా మరణించారు. ఇకపోతే సీతారాం ఏచూరి మరణం తెలుగువారికి తీరని లోటు. నిబద్ద రాజకీయాలకు ఆయన పెట్టింది పేరు. అహంకారం కనిపించని మృదుస్వభావిగా జాతీయ రాజకీయాల్లో రాణించారు. సిపిఎం లాంటి పార్టీకి సారథిగా రాణించడం ఆషామాషీ వ్యవహారం కాదు. సమకాలీన రాజకీయాల్లో మంచి పట్టు ఉండడంతో పాటు, పలు భాషల్లో ప్రావీణ్యం సంపాదించడం, ముక్కుసూటిగా మాట్లాడడం, అవసరమున్నంత మేరకే మాట్లాడడం ద్వారా జాతీయ రాజకీయాల్లో ఏచూరి తనదైన ముద్ర వేసారు. జీవితంలో ఆయన ఎక్కడా రాజీపడలేదు. దేశ సమస్యలపై పోరాటం విషయంలో ఆయన రాజీలేని ధోరణితోనే రాజకీయాలు సాగించారు. సంకీర్ణ రాజకీయాలలో సీపీఐ (ఎం) నిర్వహించిన పాత్ర ఎనలేనిది. దానిని ఏచూరి మరింతగా ముందుకు తీసికెళ్లారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం కాంగ్రెస్ నేత పి. చిదంబరంతో కలిసి కనీస ఉమ్మడి కార్యక్రమం ముసాయిదాను రూపొందించారు. 2004లో యూపీఏ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో సంకీర్ణ కూటమి నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేశారు. 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సిద్దాంతాన్ని విశ్వసించారు. దేశంలో ఎక్కడ హింస జరిగినా దానికి



వ్యతిరేకంగా గళం విప్పే వారు. పార్టీ అంతర్జాతీయ విభాగానికి ఏచూరి నేతృత్వం వహించారు. పలు సోషలిస్ట్ దేశాలలో పార్టీ మహాసభలు జరిగినప్పుడు సౌహార్ద ప్రతినిధిగా ఆయన హాజరయ్యేవారు.ఏచూరి 2005లో పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనేక కీలక అంశాలను పార్లమెంట్ దృష్టికి తెచ్చే వారు. ముఖ్యమైన విషయాలపై ప్రశ్నలు సంధించే వారు.

పార్లమెంట్ సమావేశా లకు తరచూ అంతరాయం కలిగిస్తున్నారంటూ పాలక పక్షం విమర్శలు చేస్తుంటే 'సమావేశాలకు ఆటంకం కలిగిస్తున్నాయని ప్రతిపక్షాలను నిందించడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోలేదు' అని బదులిచ్చారు. పార్లమెంటును అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన పక్రియ అని చెప్పారు. భారత్-అమెరికా అణు ఒప్పందం కోసం సంప్రదింపులు జరుగుతున్న సమయంలో దానికి తమ పార్టీ విధించిన అన్ని షరతులను ఏచూరి రాజ్యసభలో ప్రస్తావించారు. జెఎన్‌యూ విద్యార్థిగా ప్రస్థానం మొదలు పెట్టిన సీతారం ఏచూరి సిపిఎం పార్టీకి జనరల్ సెక్రటరీగా అద్వితీయమైన భూమిక పోషించారు. భారత రాజకీయాల్లో తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నారు. ఆయన పాత్ర చిరస్మరణీయం. ఏచూరి తెలుగువాడు కావడం మనకు గర్వకారణం.

# సాగు విస్తీర్ణంపై దెబ్బకొట్టిన వానలు

### యూరియా కష్టాలతో రైతుల కుదేలు



**హైదరాబాద్,సెప్టెంబర్12(నినాదం):** జిల్లాలో ఈ వానకాలంలో అత్యధికంగా వరి సాగు చేశారని అధికారులు తెలిపారు. నిజాం సాగర్, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులు ముందే నిండడంతో ఆయకట్టులో పంటల విస్తీర్ణం భారీగా పెరిగింది.అయితే ఇటీవలి వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు జల్లాయి. అనేక ప్రాంతాల్ల వరినీట మునిగింది. దీనికితోడు యూరియా కొరత కూడా రైతులను వేధిస్తోంది. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు నిండడంతో పంటల సాగు భారీగా పెరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా ఈ పంటల విస్తీర్ణం పెరిగింది. ఆరుతడి పంటలకన్నా వరిసాగునే ఎక్కువమంది రైతులు చేశారు. జిల్లాలో పంటల విస్తీర్ణం పెరిగినట్లు ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వ్యవసాయ అధికారుల సర్వే ద్వారా ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాలో పంటల విస్తీర్ణం భారీగా పెరిగిన రుణాల పంపిణీ మాత్రం అనుకున్నవిధంగా జరగలేదు. ఇప్పటి వరకు 50శాతంలోపే రుణపంపిణీ చేశారు. జిల్లాలో భారీ వర్షాలు పడి పంటల విస్తీర్ణం పెరిగినప్పటికీ రుణ పంపిణీ మాత్రం లక్ష్యాలకు అనుగుణంగా జరగడంలేదు. మే నుంచి సెప్టెంబరు వరకు వానకాలం పంటల రుణాలు ఇవ్వాల్సి ఉన్న ఆగస్టు చివరి నాటికి 50శాతం రుణాలను కూడా పంపిణీ

చేయలేదు. జూన్ నుంచి సెప్టెంబరులోపు వందశాతం పంట రుణాలను రైతులకు అందించాలని బ్యాంకుల వారీగా లక్ష్యాలను నిర్ణయించారు. దీనికితోడు ఇటీవల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేసిన పంటలు నీట మునిగాయి. ఇప్పటి వరకు ఎన్నిమార్లు సమీక్షించినా వానకాలం పంట రుణాలు మాత్రంలక్ష్యం చేరలేదని అంటున్నారు లక్ష్యంలో 50శాతం మేరకు పంపిణీ చేశారు. ఈ నెలాఖరులో వానకాలం పంట రుణాల పంపిణీ కాలం ముగుస్తోంది. ఇంకా మూడు వారాలే గడువు ఉన్న ఇప్పటి వరకు మాత్రం ఏ బ్యాంకు కూడా లక్ష్యాలను చేరుకోలేదు. సెప్టెంబరు నెలంతా రుణాల పంపిణీ చేసిన 70శాతంలోపే పంట రుణాలు రైతులకు అందే అవకాశం ఉంది. బ్యాంకుల ద్వారా రుణాలు అందకపోవడం వల్ల రైతులు ఇతర మార్గాల్లో పంట రుణాలను తెచ్చుకుని పెట్టుబడి పెడుతున్నారు. ఇకపోతే ఆరుతడి పంటలపై ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా.. రైతులు వరికే మొగ్గు చూపుతున్నారు. వాణిజ్య పంటలు, సేంద్రియ పంటలకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీనికితోడు కోతుల భయంతో ఎక్కువమంది వరినే వేస్తున్నారు.జిల్లాలో అత్యధికంగా ఈ వానకాలంలో వరిసాగువైపు రైతులు మొగ్గుచూపారు. బోధన్ డివిజన్ పరిధిలో జూన్, జూలై నెలలో వరినాట్లు పూర్తిచేశారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఆగస్టు నెలలో ఎక్కువగా ఈ పంటను వేశారు. ఆరుతడి పంటలు ముఖ్యంగా మొక్కజొన్న, సోయా ఎక్కువగా సాగుచేశారు. వర్షాలు ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువ మొత్తంలో ఇతర పంటలను సాగుచేయలేదు. వర్షాలు ఉండడం వల్ల ఈ వానకాలంలో వరి సాగు ఎక్కువగా జరిగినట్లు ఏఈవోలు నిర్వహించిన క్రాప్ బుకింగ్ సర్వేలో బయటపడింది. ఈ వానకాలంలో పసుపు సాగు కూడా 22వేల ఎకరాల్లో చేశారని అంటున్నారు. .జిల్లాలో ఈ వానాకాలంలో సాగు బాగా పెరిగిందని జిల్లా వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను శాఖ తరఫున చేశామన్నారు. శ్రీరామ్‌సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండడం వల్ల భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. భారీ వర్షాలతో అన్ని చెరువులు జూలై నెలలోనే నిండడంతో సెప్టెంబరు మొదటి వారం వరకు ఆరుతడి పంటలతో పాటు వరిసాగును ఎక్కువమంది రైతులు చేశారు. ఆరుతడి పంటలకు అవకాశం లేకపోవడంతో రైతులు వరిసాగువైపే మొగ్గుచూపారు. ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో వరిసాగు కావడం వల్ల జిల్లా యంత్రాంగా నికి సవాల్‌గానే మారనుంది. ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం పెరగడం వల్ల ధాన్యం కొనుగోలు భారీ మొత్తంలో ఏర్పాటు చేస్తే తప్ప కొనే పరిస్థితి లేదు.

# 'ప్రథమ చికిత్స' చేసి ప్రాణాపాయాన్ని తప్పించండి !

### (13 సెప్టెంబర్ "ప్రపంచ ప్రథమ చికిత్స దినం" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల ప్రజలు పలు రకాలైన ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు వంటి దురదృష్టకర ఘటనల కారణంగా తక్షణమే వైద్య సహాయం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి తక్షణమే మనం చేయగలిగే చిన్న చిన్న ఉపశమన చర్యలను 'ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్)" అని పిలుస్తున్నాం. ప్రమాదం జరిగిన ప్రదేశానికి సమీపాన వైద్యులు అందుబాటులో ఉండకపోవచ్చు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని సమీప ఆసుపత్రి లేదా వైద్యుల వద్దకు చేర్చడానికి కొంత సమయం పట్టవచ్చు. గాయపడిన వ్యక్తిని వైద్యుని వద్దకు చేర్చుతూనే, ధైర్యాన్ని నూరి పోస్తూ తమకు అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి,




ఉపశమన చర్యలను చేపట్టడం, పరిస్థితి విషమించకుండా చూసుకోవడం, ప్రాణాపాయం తప్పించడం అనే ప్రథమ చికిత్స పట్ల ప్రతి ఒక్కరు కొంతమేరకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏట సెప్టెంబర్ రెండవ శనివారం, అనగా 13 సెప్టెంబర్ 2025 రోజున ప్రపంచ దేశాలు "ప్రపంచ ప్రథమ చికిత్స దినం" పాటించడం 2000ల నుంచి ఆనవాయితీగా మారింది. ఘటనానస్థలానికి చేరిన సాధారణ పౌరులు చేయగలిగే ప్రథమ చికిత్సను సకాలంలో, సరైన పద్ధతిలో అందించడం ద్వారా వ్యక్తి ప్రాణాలను సహితం కాపాడే అవకాశాన్ని తీసుకోవడానికి ప్రతి ఒక్కరు ప్రథమ చికిత్స మౌళిక సూత్రాలను తెలుసుకొని ఉండాలని ప్రచారం చేయడం జరుగుతోంది.

**ప్రపంచ ప్రథమ చికిత్స దినం-2025:**

1858లో జరిగిన ఘర్షణ పోరాటంలో గాయపడి ప్రాణాపాయ అంచున నిలిచిన సామాన్యులను స్వచ్ఛందంగా కాపాడటానికి హెన్రీ డ్యునాంట్ వెంటనే స్పందించి సత్వరమే ప్రథమ చికిత్స సదుపాయాలను కల్పించి అనేకుల ప్రాణాలను కాపాడడం జరిగింది. రెడ్‌క్రాస్ అండ్ క్రిసెంట్ సొసైటీ చొరవతో ప్రారంభంపైన ప్రథమ చికిత్స విధానం ద్వారా నేడు ప్రాణ నష్టాలను తగ్గించడం జరుగుతోంది. రోడ్డు లేదా రైలు ప్రమాదాలు, పాము/తేలు/కుక్క కాటు, వంటింటి కత్తి తెగడం, అగ్ని ప్రమాదాలు, ముక్కు/చెవులు/కంటిలో ఇతర వస్తువులు చేరడం, ఎముకలు విరగడం, రక్తస్రావా కలగడం లాంటి అనేక సందర్భాల్లో ఆ వ్యక్తికి ధైర్యం ఇస్తూనే రక్షస్రావాన్ని తగ్గించడం, టించర్ అయేడిన్ ప్రయోగించడం, బ్యాండేజ్‌లు వేయడం లాంటి ప్రథమ చికిత్స చర్యలకు పూనుకోవాలి. ప్రథమ చికిత్స నినాదంగా "లుక్ (చూడు) : థింక్ (ఆలోచించు) : ఆక్ట్ (స్పందించు)"ను తీసుకోవడం జరిగింది. ప్రతి బస్సు, రైలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రథమ చికిత్స బాక్సులు అందుబాటులో ఉండడం తప్పనిసరి. ప్రతి ప్రథమ చికిత్స బాక్సులో స్టెరిలైజ్డ్ కాటన్, బ్యాండేజ్ మెటీరియల్, టించర్ ఐయోడిన్, సీజర్ లాంటి అత్యవసర వస్తువులు ఉంటాయి. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని సత్వరమే వైద్యుని వద్దకు చేర్చుతూనే లేదా ప్రయత్నాలు కొనసాగిస్తూనే, సురక్షిత ప్రాంతానికి తరలించడం, గాలి తగిలే విధంగా చూడడం, బిగువుగా ఉన్న దుస్తులను వదులు చేయడం, ద్రవాలను తాగించడం, ఎముకలు విరిగిన సూచన కనిపిస్తే వ్యక్తిని కదలకుండా చూడడం, షాక్‌లోకి వెళ్లకుండా మాట్లాడుతూ ఉండడం, గుండె పోటు వచ్చినట్లా అనిపిస్తే ఛాతీపై ఒత్తిడి (సిపిఆర్) పెంచడం, గాయాలకు అయోడిన్‌తో తడిపిన కాటన్‌తో కప్పడం, కృత్రిమ శ్వాస అందించడం, సమయస్ఫూర్తితో అవసరం అనుకున్న ప్రథమ చికిత్సలను చేయడం లాంటివని విధిగా చేయడానికి ప్రయత్నించాలి. ప్రథమ చికిత్స చేయడం కోసం అంటూ ఆసుపత్రికి తరలించడాన్ని ఆలస్యం చేయవద్దు. ప్రపంచ మరణాల్లో 2.2 శాతం మంది రోడ్డు ప్రమాదాల్లోన చనిపోవడం చూస్తున్నాం. హెల్మెట్ వాడడం, సీటు బెల్ట్ పెట్టుకోవడం, ఆల్కహాల్ తీసుకొని డ్రైవింగ్ చేయకపోవడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపకుండా ఉండడం లాంటి చిన్న చిన్న జాగ్రత్తలు ప్రాణాపాయాన్ని తగ్గించవచ్చునా తెలుసుకోవాలి. ప్రథమ చికిత్సతో ప్రాణాలను కాపాడడం ఒక అదృష్టంగా భావించాలి.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

### తెలుగు ప్రతిభా దీప్తి

## ఇంజనీరింగ్ శిఖరం వేపా కృష్ణమూర్తి

### వేపా కృష్ణమూర్తి జయంతి

వేపా కృష్ణమూర్తి (సెప్టెంబర్ 13, 1910 – సెప్టెంబర్ 9, 1952) ఆధునిక భారతదేశ నిర్మాణంలో విశిష్టమైన స్థానం సంపాదించిన గొప్ప తెలుగు ఇంజనీరు. తక్కువకాల జీవితం గడిపినా, తన మేధస్సు, కృషి, దూరదృష్టి వల్ల దేశ అభివృద్ధికి అంకితమైన మహోన్నత సేవలను అందించారు. ముఖ్యంగా నదుల అనుసంధానం, ఆనకట్టల నిర్మాణం, జలవనరుల వినియోగంలో ఆయన చూపిన ప్రతిభ అపూర్వం.



1910లో శ్రీకాకుళం జిల్లా పార్వతీ పురంలో వేపా అచ్యుతం వెలనాటి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన కృష్ణమూర్తి, బాల్యం నుంచే గణితం, శాస్త్ర విజ్ఞానాలపై ఆసక్తి చూపించారు. ప్రాథమిక విద్యను మచిలీపట్నంలో పూర్తిచేసి, మద్రాస్ విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్ చదివారు. చదువులో ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ బంగారు పతకాన్ని సాధించారు. ఆ కాలంలో అరుదైన ఇండియన్ స్టేట్ సర్వీసెస్ పరీక్షలో దేశవ్యాప్తంగా రెండవ ర్యాంక్ సాధించడం ఆయన ప్రతిభకు నిదర్శనం. తరువాత ఇంగ్లాండ్‌లో శిక్షణ పొంది ఆధునిక ఇంజనీరింగ్ పద్ధతులు, నీటిపారుదల, నదుల నిర్వహణ విధానాల్లో లోతైన పరిజ్ఞానం సంపాదించారు.

1932లో రైల్వే శాఖలో ఉద్యోగం ప్రారంభించి విద్యుత్ సరఫరా విభాగంలో వినూత్న ఆలోచనలు ప్రతిపాదించారు. ఆయన రూపకల్పన చేసిన పథకాలు విశేషంగా ప్రశంసించ బడ్డాయి. తరువాత ప్రజా నిర్మాణాల శాఖలో చేరి తన కృషితో అతి తక్కువ కాలంలోనే ఉన్నత స్థానాలను అధిరోహించారు. 1946లో కేవలం 38 ఏళ్ల వయసులోనే హైదరాబాద్ రాష్ట్రానికి ముఖ్య ఇంజనీరుగా నియమితులయ్యారు. అప్పటి నుంచి ఆయన సాంకేతిక పటిమ, పరిపాలనా నైపుణ్యం మరింతగా వెలుగులోకి వచ్చాయి. ఆయన ప్రధాన కృషిలో కృష్ణా నది ప్రాజెక్టుకి సంబంధించిన ప్రణాళికలు విశిష్టమైనవి. పాత అనికట్ వరదలతో దెబ్బతిని విచ్ఛిన్నమవుతున్న సమయంలో ప్రాజెక్టు పునర్నిర్మాణ అవసరాన్ని స్పష్టంగా ప్రతిపాదించారు. ఆధునిక పద్ధతులతో కొత్తగా ఆనకట్ట నిర్మించాలని సూచించారు. ఈ ఆలోచన ఆధారంగానే తరువాత ప్రసిద్ధి చెందిన ప్రకాశం బ్యారేజ్ నిర్మాణం జరిగింది. 1954%-%1957 మధ్యకాలంలో రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్ట్ లక్షల ఎకరాలకు సాగునీరు అందించి, డెల్టా ప్రాంత వ్యవసాయాభివృద్ధికి పునాది వేసింది. ఆయన చూపిన దూరదృష్టి లేకపోతే ఇంత విస్తృత స్థాయిలో నీటి పారుదల సౌకర్యాలు సాధ్యమయ్యేవి కావు.

దురదృష్టవశాత్తు, 1952 సెప్టెంబర్ 9న ఆయన తన విధి నిర్వహణలోనే ప్రాణాలు కోల్పోయారు. వరదలతో ప్రమాదకరంగా మారిన కృష్ణానదిలో పరిస్థితిని పరిశీలించేందుకు లాంచీ ద్వారా వెళ్లిన సమయంలో గండిలో చిక్కుకుని మరణించారు. ఆ క్షణం ఆయన వ్యక్తిగతంగా విషాదకరమైనా, దేశ నిర్మాణానికి త్యాగబాధక ఘట్టంగా నిలిచింది. వేపా కృష్ణమూర్తి కేవలం ఇంజనీరు మాత్రమే కాకుండా, సమాజ ప్రయోజనాలకోసం సాంకేతికతను వినియోగించాలన్న సంకల్పంతో కృషి చేసిన దూరదృష్టి గల మేధావి. నదుల అనుసంధానం ఆలోచనను ముందుగానే ప్రతిపాదించి, నీటి కొరతను అధిగమించడానికి శాశ్వత పరిష్కార మార్గాలను సూచించారు. గ్రామీణాభివృద్ధి, సాగునీరు, తాగునీటి వనరుల అందుబాటు కోసం చేసిన ఆయన ప్రయత్నాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. కేవలం 42 ఏళ్ల వయసులోనే ఆయన జీవితం ముగిసి పోయినా, తెలుగు ఇంజనీరింగ్ ప్రతిభకు ఆయన చిరస్థాయి స్ఫూర్తిగా నిలిచారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాలమిస్ట్...9440595494**

## విశాఖవాసుల కొంగుబంగారం

### కనకమహాలక్ష్మి అమ్మవారు



**విశాఖపట్టణం,సెప్టెంబర్12 (నినాదం):** శరన్నవరాత్రుల్లో విశాఖ శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపడతారు. విశాఖ వాసుల కొంగు బంగారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు. ఉత్తరాంధ్ర వాసులకే గాక సకల తెలుగు జనావళికి సత్యంగల తల్లిగా, కల్పవల్లిగా కోరిన వరాలిచ్చే అమృతమూర్తిగా భాసిల్లుతోంది. బంగారం కొన్నా వెండి కొన్నా తమ ఇంట వివాహ వేడుకలు జరుగుతున్నా బిడ్డ పుట్టినా విశాఖ ప్రాంతవాసులు ఆ విశేషాన్ని కనకమహా లక్ష్మికి నివేదించి, ఆశీస్సులు అందుకోవడం ఇక్కడి ఆచారం. ఇది గోపురం లేని గుడి. మూల విరాట్టుకు భక్తులు స్వయంగా పూజలు నిర్వహించుకోవడం ఈ క్షేత్ర విశిష్టత. ఏవేళలో అయినా దర్శించుకునేందుకు వీలుగా 24 గంటలూ తెరిచి ఉంచే ఆలయం ఇది. ఈఅమ్మవారిని సేవించుకున్నా, స్మరించుకున్నా సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని నమ్మకం. కనకమహాలక్ష్మి అమ్మవారు ఈ ప్రాంతాన్ని పాలించిన విశాఖ రాజుల ఇలవేల్పు. ఆమె నెలకొన్న ఈ ప్రాంతంలో ఒకప్పుడు విశాఖ రాజుల కోటబురుజు ఉండేదని, అందుచే తల్లి ఉన్న ఈ ప్రాంతాన్ని బురుజుపేటగా పిలుస్తున్నారు. కనకమహాలక్ష్మి ఆలయం మొదటి నుంచీ ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే ఉంది. 1912 కాలంలో వీధి వెడల్పు చేస్తున్నప్పుడు అమ్మ వారి విగ్రహం కదపకుండా వీధి మధ్యలోనే ఉంచేసినా 1917లో రోడ్డు మధ్యభాగం నుంచి 30 అడుగుల దూరంలో ఒక మూలగా జరిపారు. అప్పుడే విశాఖలో ప్లేగు వ్యాధి ప్రబలింది. దీం తో ప్రజలు భయభ్రాంతులై అమ్మవారి విగ్రహాన్ని కదిలించడం వల్లే ఈ విపత్తు జరిగిందని భావించి అమ్మవారి విగ్రహాన్ని యథాస్థానంలోకి చేర్చారు. దాంతో ప్లేగు వ్యాధి తగ్గి జనం స్వస్థత చెంది ఇదంతా అమ్మవారి మహాత్మ్యం వల్ల జరిగిం దన్న ప్రగాఢ విశ్వాసం ప్రబలింది. అప్పటి నుంచి ప్రజలు అమ్మవారికి ఇతోధి కంగా పూజలు చేయడం ప్రారంభించారు. కాగా, ఈ గుడికి పైకప్పు కట్టడానికి జరిగిన ప్రయత్నాలు సఫలం కాలేదు. అంటే అమ్మకు అది ఇష్టం లేదని గ్రహించి ఆ తర్వాత ఆ ప్రయత్నాలను విరమించారు. అమ్మ సకల జనులకు అందు బాటులో ఉంటుంది. కనుకనే పూజలు చేసుకోవడానికి వచ్చిన భక్తులు ఎవరికి వారే అమ్మవారికి పసుపు, కుంకుమలతో పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి నివేదించి సేవించుకొనే సంప్రదాయం ఉంది. ముఖ్యంగా స్త్రీలు అమ్మను ఐదవతనాన్ని ఇనుమడింప జేసే దేవతామూర్తిగా భావిస్తారు. అమ్మవారికి గురువారం ప్రీతిక రమైన రోజు. ఆ రోజున తెల్లవారినదే మొదలు రాత్రి వరకు అమ్మను దర్శించి పసుపు, కుంకుమలతో పూజించి నారికేళం సమర్పించడానికి వచ్చే భక్తులకు అంతుండదు.

# నేపాల్ దేశంలో అనూహ్య సంక్షోభం

నేపాల్ చరిత్రలో 239 ఏళ్లపాటు కొనసాగిన రాచరిక పాలన దేశ రాజకీయాలను ఒకే వంశాధిపత్యం కింద కట్టిపడేసింది. ఆ కాలంలో రాజ్యాంగ హక్కులు, ప్రజాస్వామ్య అవకాశాలు లేకపోవడంతో ప్రజల వాణి నిశ్శబ్దంలో నలిగిపోయింది. 2008లో రాజ్యాన్ని అధికారికంగా రద్దు చేసి ప్రజాస్వామ్య గణతంత్రాన్ని ప్రకటించడంతో కొత్త దశ ఆరంభమైనప్పటికీ, గత 27 ఏళ్ల ప్రజాస్వామ్య ప్రయాణం మాత్రం స్థిరత్వాన్ని అందించలేక పోయింది. ప్రధానులు వరుసగా మారిపోవడం, కూటమి ప్రభుత్వాలు కూలిపోవడం, అంతర్గత విభేదాలు పెరగడం ప్రజల్లో తీవ్ర నిరాశను కలిగించాయి. కేవలం రెండు దశాబ్దాల్లోనే 13 కంటే ఎక్కువ ప్రధానులు పదవిలోకి వచ్చి వెళ్లడం రాజకీయ అస్థిరతకు బలమైన సాక్ష్యం.



మావోయిస్టు తిరుగుబాట్లు, వర్గపోరాటాలు, సైన్యపు పాత్రపై అనుమానాలు ఈ సంక్షోభాన్ని మరింత పెంచాయి. ప్రజా ఉద్యమాల సమయంలో సైన్యం కీలక పాత్ర పోషించినప్పటికీ, తాజాగా జరిగిన సంఘటనల్లో ప్రభుత్వ భవనాలు, పార్లమెంట్, జైళ్లపై దాడులు జరుగుతున్నా సైన్యం ప్రేక్షకపాత్రలో మిగిలిపోవడం విశ్లేషకుల సందేహాలకు కారణమైంది. కేవలం 34 గంటల వ్యవధిలో ప్రభుత్వం కూలిపోవడం వెనుక బాహ్య శక్తుల పరోక్ష ప్రమేయం ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి. గత 27 ఏళ్లలో ప్రభుత్వం 28సార్లు మారడం ఒక భయానక రాజకీయ అస్థిరతకు ప్రతీక. ప్రజాస్వామ్యం పేరుతో ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోలేకపోవడం వల్ల రాజకీయ వ్యవస్థపై నమ్మకం క్షీణిస్తోంది. ఆర్థిక రంగంలోనూ ఈ అస్థిరత తీవ్ర ప్రతికూలతను మిగిల్చింది. స్థూల ఉత్పత్తి పెరుగుదల నిలకడగా కొనసాగక పోవడం, నిరుద్యోగం పెరగడం, లక్షలా దిమంది యువకులు విదేశాలకు వలస వెళ్ళడం సమస్యలను మరింత తీవ్రతరం చేశాయి. పెట్టుబ డులు నిలిచిపోవడం, అభివృద్ధి ప్రాజెక్టులు అర్థాం తరంగా ఆగిపోవడం ప్రజలకు మరో భారం అయ్యింది. అంతే కాకుండా నేపాల్ భూభౌగోళిక పరిస్థితి, భారతదేశం – చైనా వ్యూహాత్మక పోటీలు కూడా ఈసంక్షోభంలో ప్రధానపాత్ర పోషిస్తు న్నాయి. ఇరు దేశాలు తమకు అనుకూలమైన శక్తులను మద్దతు ఇస్తూ నేపాల్ అంతర్గత రాజకీయాలను ప్రభావితంచేస్తున్నాయని అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం సోషల్ మీడియావేదికలను నియంత్రించే ప్రయత్నం మరిం త భగ్గుమన్నది. సెప్టెంబర్ తొలి వారంలో ప్రభుత్వం 26 సోషల్ మీడియా యాప్‌లను నిషేధించగా, ఇప్పటికే అసంతృప్తితో ఉన్న యువత పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టింది. కాఠ్మాండు సహా అనేక ప్రాంతాల్లో ఘర్షణలు చెలరేగాయి. పోలీసులులాఠీచార్జీలు, టియర్‌గ్యాస్, రబ్బరు బుల్లెట్లు వాడగా నిరసనలు మరింత హింసాత్మక మయ్యాయి. ప్రభుత్వ భవనాలు, జైళ్లపై దాడులు జరిగి, ఖైదీలు తప్పించుకోవడం పరిస్థితిని మరింత కల్లోలంలోకి నెట్టింది. ఈఘర్షణల్లో 20 నుండి 30 మంది వరకు ప్రాణాలుకోల్పోగా, 600నుండి 1000 మందికిపైగా గాయపడ్డారు. వందలాదిమంది అరెస్టయి వ్యాపారం, రవాణా,ప్రజాజీవనం పూర్తిగా స్తంభించి పోయింది. ఈ పరిణామాల మధ్య ప్రధానమంత్రి కె.పీ. శర్మ ఓలి రాజీనామా చేయవలసి వచ్చింది. అలాగే చాలా మంది ప్రజా ప్రతినిధులు రాజీనామాలు చేయడం, కొందరు నేపాల్ నుంచి క్షణాల్లో తప్పించుకు వెళ్లడం యాదృచ్ఛికంగా కాక, అనివార్యంగా జరిగాయి.

మాజీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీని మధ్యంతర ప్రధానిగా నియమించాలని ప్రజలు డిమాండ్ చేశారు. పరిస్థితులు అదుపు తప్పడంతో నేపాల్ ఆర్మీ కీలక భవనాల భద్రతను స్వాధీనం చేసుకుని కాఠ్మాండు వీధుల్లో సైనిక గస్తీలు పెంచింది.

ఈ ఉద్యమం కేవలం సోషల్ మీడియా నిషేధానికి వ్యతిరేకంగా మాత్రమే కాక, అవినీతికి వ్యతిరేకంగా వ్యవస్థ మార్పు కోసం జరుగుతున్న పోరాటంగా పరిణమించింది. ముఖ్యంగా యువతలో రాజకీయ నాయకత్వం అవినీతిపరమైందన్న భావన బలపడింది. పారదర్శకత లేకపోవడం, ఎన్నికల ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందన్న ఆరోపణలు పెరిగాయి. అందువల్లే ఈ ఉద్యమాన్ని 2006లో జరిగిన "జన ఆందోళన్"తో పోలుస్తున్నారు. ఆ సమయంలో రాజు గ్యానేంద్ర పాలనను ప్రజలు కూలదోయగా, ఇప్పుడు అదే తరం మరోసారి మార్పు కోసం వీధుల్లోకి రావడం చరిత్రాత్మకంగా భావించబడుతోంది.

అంతర్జాతీయ వేదికలపై కూడా నేపాల్ పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. భారతదేశం ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ శాంతియుత పరిష్కారం కోరింది. చైనా సరిహద్దు భద్రత కోసం నేపాల్‌లో స్థిరత్వం అవసరమని స్పష్టం చేసింది. అమెరికా, యూరోపియన్ యూనియన్ నిరసనకారుల స్వేచ్ఛను గౌరవించాలని, బలప్రయోగం ఆపాలని హెచ్చరించాయి. ఐక్యరాజ్యసమితి అవసరమైతే మానవహక్కుల కమిషన్ ద్వారా విచారణ జరిపేందుకు సిద్ధమని ప్రకటించింది. సార్క్ దేశాలు ఈ సంక్షోభం ప్రాంతీయ శాంతి భద్రతపై ప్రభావం చూపకుండా చర్చలు జరపాలని సూచించాయి.

భవిష్యత్తులో నేపాల్ ముందున్న సవాళ్లు విస్తారమైనవే. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేసి పారదర్శక ఎన్నికలు జరపడం అత్యవసరం. నిరసనల్లో జరిగిన ప్రాణనష్టం, పోలీసు దౌర్జన్యాలపై న్యాయపరమైన విచారణ తప్పనిసరి. యువత అభిప్రాయాలను గౌరవిస్తూ వారిని పాలనా ప్రక్రియలో భాగస్వామ్యం చేయడం అవసరం. ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడం, ప్రజల నమ్మకాన్ని తిరిగి సాధించడం కీలకం. ఈ క్రమంలో పొరుగు దేశాలు, అంతర్జాతీయ సమాజం సహకరించాల్సిన అవసరం ఉంది. ఈ సంక్షోభం నేపాల్‌లో తరాల మార్పుకు సంకేతం. ఇది కేవలం ఒక ప్రభుత్వ పతనం కాదుబీ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవాలనే, అవినీతిని నిర్మూలించాలనే, యువతకు కొత్త భవిష్యత్తును అందించాలనే సామాజిక ఆకాంక్షను ప్రతిబింబిస్తోంది. సైన్యం తాత్కాలిక భద్రతా బాధ్యతలు చేపట్టినా ప్రజాస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణే ఈ ఉద్యమానికి తుదిలక్ష్యం. అంతర్జాతీయ సహకారం, ముఖ్యంగా భారతదేశం మద్దతుతో నేపాల్ మరోసారి స్థిరమైన ప్రజాస్వామ్యాన్ని సాధించాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

## బియ్యాన్ని ఇలా వాడితే...
# ముఖం మెరిసిపోద్ది..



**ఫేస్ క్లియర్ అండ్ నీట్‌గా కనిపించాలని అందరికీ ఉంటుంది. కానీ, కొంతమందికి మొటిమలు, మచ్చలు ఏర్పడి ముఖంపై అందం తగ్గిపోతుంది. అలా కాకుండా ఉండాలంటే కాస్ట్లీ క్రీమ్స్ వాడాల్సిన అవసరం లేదు. ఇందులో కెమికల్స్ ఉంటాయి. వీటి బదులు ఇంట్లోనే తయారు చేసుకునే క్రీమ్స్ వాడొచ్చు. దీనిని ఎలా తయారుచేయాలో తెలుసుకోండి.**



**బియ్యం.. బియ్యాన్ని ఆహారంలానే కాదు. అందాన్ని పెంచుకునేందుకు కూడా వాడొచ్చు. ఇందులో విటమిన్ బితో సహా మరికొన్ని విటమిన్స్ ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే, కొరియన్స్ దీనిని కచ్చితంగా బ్యూటీకేర్ రొటీన్‌లో వాడతారు.**

**అలోవెరా జెల్..** అలోవెరా జెల్‌ని అందాన్ని కాపాడుకునేందుకు వాడొచ్చు. అలోవెరా అందాన్ని కాపాడడంలో హెల్ప్ చేస్తుంది. ఇందులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మానికి సహజ తేమని అందించి చర్మాన్ని కాంతివంతంగా, మృదువుగా మార్చుతుంది. దీంతో స్కిన్ టోన్ పెరుగుతుంది.

**కొబ్బరినూనె..** రైస్ బ్రాన్ ఆయిల్ లేదా కొబ్బరినూనె కూడా వాడొచ్చు. ఈ నూనెలు చర్మాన్ని అందంగా చేయడంలో హెల్ప్ చేస్తాయి. ఈ నూనెలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి చర్మానికి మృదుత్వాన్ని, మెరుపుని అందిస్తాయి. చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.



**ఎలా వాడాలి..** క్రీమ్ కోసం ముందుగా నానబెట్టి మిక్సీ పట్టండి. అందులోనుంచి రసం తీయండి. అలానే కాసేపు ఉంచితే అడుగున క్రీమ్‌లా లేయర్ ఫామ అవుతుంది. దీనిలో అలోవెరా జెల్, ఆయిల్ మిక్స్ చేసి గ్లాస్ జార్‌లో పెట్టాలి. దీనిని ముఖానికి అప్లై చేసి మసాజ్ చేయాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే ముఖం కాంతివంతంగా మారుతుంది.



**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.





## విటమిన్ బి12 లోపిస్తే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..?

**ఎందుకు ఈ లోపం వస్తుంది..? ఏయే ఆహారాలను తినాలి..?** మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లలో విటమిన్ బి12 కూడా ఒకటి. దీన్నే సయానో కోబాలమైన్ లేదా కోబాలమైన్ అని పిలుస్తారు. మన శరీరంలో అనేక జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో విటమిన్ బి12 ముఖ్య పాత్ర పోషిస్తుంది. నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరు గు పరుస్తుంది. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. డీఎన్ఏ సంశ్లేషణకు సహాయం చేస్తుంది. విటమిన్ బి12 లోపం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇవి కొందరిలో పలు లక్షణాలను కలగజే స్తాయి. విటమిన్ బి12 లోపం వల్ల కొందరిలో ఎలాంటి లక్షణాలు కని పించవు. కానీ కొందరిలో స్వల్ప లేదా తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. ఇవి ఒక్కొక్కరిలో వేర్వేరుగా ఉంటాయి. విటమిన్ బి12 లోపం వచ్చేం దుకు అనేక కారణాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతు న్నారు.

**ఎందుకు వస్తుంది..?** విటమిన్ బి12 మనకు అధికంగా మాంసం లేదా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. అందువల్ల మాంసాహారాల్లో ఈ సమస్య కనిపించడం అరుదు. శాకాహారుల్లో, కనీసం కోడిగుడ్లు తినని వారు లేదా పాలు తాగని వారు, పెరుగు, నెయ్యి వంటివి కూడా తినని వారిలో ఈ విటమిన్ లోపం ఏర్పడుతుంది. కొందరు మాంసాహారం తింటున్నా ఇతర పోషకాహారాలను తినకపోవడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. ఆటో ఇమ్యూన్ వ్యాధి ఉంటే అలాంటి వారి శరీరం విటమిన్ బి12 ను సరిగ్గా శోషించుకోలేదు. దీంతో కూడా ఈ విటమిన్ లోపం ఏర్పడుంది. జీర్ణాశయ, పేగుల సమస్యలు ఉన్నా, శస్త్ర చికిత్సలు జరిగిన వారిలో, డయాబెటిస్ లేదా గ్యాస్ ట్రబుల్ మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుంది. విటమిన్ బి12 లోపం ఉంటే తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. చేతులు, పాదాల్లో స్పర్శ లేనట్లు ఉంటుంది లేదా సూదుల్తో గుచ్చినట్లు ఉంటుంది.

**ఎవరికి ఎంత కావాలి..?** విటమిన్ బి12 లోపం ఉన్నవారిలో కొందరికి చర్మం పాలిపోయి లేదా పసుపు రంగులో కనిపిస్తుంది. నాలుక వాపులకు గురై ఎరుపు రంగులో దర్శనమిస్తుంది. ఆకలి అనిపించదు. ఏ ఆహారం తినాలనిపించదు. బరువు తగ్గుతారు. ఏ విషయంపై కూడా ధ్యాస పెట్టలేకపోతుంటారు. శ్వాస తీసుకోవడంలో సమస్యగా అనిపిస్తుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత లోపిస్తాయి. కొందరు డిప్రెషన్ బారిన పడతారు. చిరాగ్గా అనిపిస్తుంది. ఇక రోజుకు ఎవరికి ఎంత మోతాదులో విటమిన్ బి12 అవసరం అవుతుందనే విషయానికి వస్తే 19 ఏళ్లకు పైబడిన వారికి రోజుకు 2.4 మైక్రోగ్రాముల మేర విటమిన్ బి12 అవసరం. గర్భిణీలకు రోజుకు 2.6 మైక్రోగ్రాముల మేర ఈ విటమిన్ కావాలి. పాలిచ్చే తల్లులు రోజుకు 2.8 మైక్రోగ్రాముల విటమిన్ బి12ను తీసుకోవాల్సి ఉంటుంది. విటమిన్ బి12 లోపం ఉన్నవారికి వైద్యులు మందులను ఇస్తుంటారు. విటమిన్ బి12 ట్యాబ్లెట్లను డాక్టర్ సలహా మేరకు వేసుకుంటే ఈ లోపం తగ్గుతుంది. సాధారణంగా 500 మైక్రోగ్రాముల విటమిన్ బి12 ట్యాబ్లెట్‌ను మింగితే అందులో శరీరం కేవలం 10 మైక్రోగ్రాముల విటమిన్ బి12 ను మాత్రమే శోషించుకుంటుంది.

**ఈ ఆహారాల్లో..** విటమిన్ బి12 మనకు ఎక్కువగా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. మటన్ లివర్, కిడ్నీలు, చేపలు, రొయ్యలు, పాలు, చీజ్, పెరుగు, కోడిగుడ్లు, చికెన్ వంటి ఆహారాలను తరచూ తింటుంటే విటమిన్ బి12ను పొందవచ్చు. పలు శాకాహారాల్లోనూ మనకు విటమిన్ బి12 స్వల్ప మోతాదులో లభిస్తుంది. ఫోర్టిఫైడ్ సిరియల్స్, సోయా పాలు, బాదం పాలు, న్యూట్రిషనల్ ఈస్ట్, పుట్టగొడుగులు వంటి శాకాహారాలను తినడం వల్ల కూడా విటమిన్ బి12 లభిస్తుంది. కానీ వీటిల్లో స్వల్ప మోతాదులో మాత్రమే ఈ విటమిన్ ఉంటుంది. ఇలా విటమిన్ బి12 ఉన్న ఆహారాలను రోజూ తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు

## పూలు చూస్తే ఐసైపోవాల్సిందే!

***రంగు రంగుల పూలను కొన్నిరకాల వంటకాలపైన అలంకరించడం, టీ రూపంలో తాగడం ఎప్పటినుంచో అందరూ చేస్తున్నదే. కానీ ఐస్‌క్రీమ్ కోన్లలో కనిపిస్తున్న ఈ పూలన్నీ నోట్లో వేసుకోగానే ఇట్టే కరిగిపోతాయి. చల్లగా, హాయిగా అనిపిస్తాయి. ఎందుకంటే... వీటన్నింటినీ ఐస్‌క్రీమ్‌తోనే తయారుచేశారు మరి. ఐస్‌క్రీమ్ వెరైటీల్లో కొత్తగా వచ్చేసి ట్రెండుగా మారిన ఈ ఐసుపూల ప్రత్యేకత ఏంటో మనమూ చూసేద్దామా...***



ఐస్‌క్రీమ్... పిల్లల నుంచి పెద్దలవరకూ ఇష్టపడే ఆహారపదార్థాల్లో ముందుంటుంది. మండే ఎండల్లో ఐస్‌క్రీమ్‌ను తింటున్నప్పుడు... అది గొంతులోకి జారుతూ ఇచ్చే మజానూ, చల్లని థ్రిల్‌నూ వర్ణించేందుకు మాటలు చాలవు కదూ. అందుకే ఐస్‌క్రీమ్ అభిమానులు ఎక్కడికి వెళ్లినా ఇందులో వస్తున్న కొత్తరకం వెరైటీల గురించి ఆరా తీస్తుంటారు. అలాంటి వారికోసమే ఐస్‌క్రీమ్‌ను కూడా ఎప్పటికప్పుడు కొత్తకొత్త రుచుల్లోకీ, రూపాల్లోకీ మార్చేస్తూ ప్రయోగాలు చేస్తుంటారు షెఫ్‌లు. అందులో భాగంగా వచ్చినవే ఈ ఐస్‌క్రీమ్ పూలు. జపాన్‌లోని ఓ కెఫెలో తయారుచేసిన ఈ ఐసు పూలను చూసి ఆహారప్రేమికులు ఇష్టంగా తినేయడంతోపాటూ సామాజిక మాధ్యమాల్లోనూ వైరల్ చేయడంతో ఇప్పుడివి ప్రపంచవ్యాప్తంగా ట్రెండ్‌గా మారిపోయాయి. నిజానికి ఎంత తిన్నా తనివి తీరదు అనిపించే పదార్థాల్లో ముందుండే ఐస్‌క్రీమ్ ఒకప్పుడు కేవలం వెనిల్లా ఫ్లేవర్‌లో మాత్రమే దొరికేది. రోజులు మారేకొద్దీ రుచితోపాటూ రూపాన్నీ మార్చుకుని నూడుల్స్, శాండ్‌విచ్, ఫ్రైడ్, కుకీస్, కేక్... ఇలా రకరకాలుగా వచ్చేసి ఆశ్చర్యపరిచింది. కానీ ఫుడీలు ఇతర పదార్థాల మాదిరి ఇందులోనూ కొత్తదనం కోరుకుంటారని అర్థంచేసుకున్న షెఫ్‌లు తాజాగా ఈ ఐసుపూలను తీసుకొచ్చేసి కోన్లలో అందంగా అమర్చి మరీ ఇవ్వడం మొదలుపెట్టారు.

**ఎలా చేస్తారంటే..** కేకులపైన రంగురంగుల పూలు ఎలా తయారుచేస్తారో తెలుసుగా. క్రీమ్‌ను బాగా గిలకొట్టి రకరకాల ఫుడ్‌కలర్స్‌ను కలిపి ప్రత్యేక నాజిల్ ఉండే కోన్‌లో నింపి కేకులపైన ఆవిష్కరిస్తారు. ఈ ఐస్‌క్రీమ్ పూలనూ అలాగే చేస్తారు కానీ ఇందులో అచ్చంగా ఐస్‌క్రీమే ఉంటుంది. ఎలాగంటే...ఈ పూల తయారీ కోసం రాజ్మా తరహాలో ఉండే ప్రత్యేకమైన రెడ్‌బీన్స్‌ను ఎంచుకుంటారు. వాటిని ఉడికించి అదనంగా చక్కెర కలిపి చిక్కని పేస్టులా మారుస్తారు. చిలగడదుంప రుచిని పోలిన ఈ మిశ్రమానికి వెనిల్లా ఐస్‌క్రీమ్‌ను కలిపి ఇలా పూలను తయారుచేస్తారు. కావాలనుకున్న పూలను బట్టి ఐస్‌క్రీమ్‌లో రకరకాల ఫుడ్‌కలర్స్‌ను కలుపుతూ రంగురంగుల గులాబీలూ, చిట్టిచేమంతులూ, పొద్దుతిరుగుడు పూలూ... ఆకులూ తదితరాలను డిజైను చేసేస్తున్నారు. అదండీ సంగతి.. ఐస్‌క్రీమ్ ఫ్లవర్స్‌గా, ఐస్‌బొకేగా పిలిచే ఈ ఐసుపూల ట్రెండు కావడానికి జపాన్‌లో ప్రారంభమైనా ఒక్కో దేశాన్నీ చుట్టేస్తూ ఇప్పుడిప్పుడే మన దగ్గరా అడుగుపెట్టింది.

## మార్కెట్

### పన్ను రిఫండ్ ఇంకా రాలేదా?

ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలుకు గడువు సమీపిస్తోంది. మరో మూడు రోజుల్లో డెడ్‌లైన్ ముగియనుంది. ఇప్పటికీ రిటర్నులు దాఖలు చేయని వారు వీలైనంత తొందరగా రిటర్నులు దాఖలు చేయాలని పన్ను నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రిటర్నులు దాఖలు చేసిన వారు.. రిఫండ్ కోసం ఎదురుచూస్తున్నారు. కొన్ని గంటల్లోనే కొందరు రిఫండ్ అందుకున్నట్లు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెడతుండగా.. మరికొందరు మాత్రం వారాలు గడుస్తున్నా తమకు రిఫండ్ రాలేదని వాపోతున్నారు. రిఫండ్ స్టేటస్ ఇంకా 'అండర్ ప్రాసెస్' అనే చూపిస్తోందంటూ మండిపడుతున్నారు. ఇంతకీ స్టేటస్ ఎలా చెక్ చేయాలి? రిఫండ్ ఆలస్యానికి ఆదాయపు పన్ను శాఖ చెబుతున్న కారణాలేంటి? ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడంతో పాటు ఇ-వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఆదాయపు పన్ను విభాగం రిటర్నులను ప్రాసెస్ చేస్తుంది. సాధారణంగా రిఫండ్ జారీకి 2 నుంచి 5 వారాల్లో బ్యాంక్ అకౌంట్‌లో జమ అవుతుంది. అన్నీ సక్రమంగా ఉంటే రోజుల వ్యవధిలోనే రిఫండ్ జమ అవుతుంది. టాప్ మెనూలో ఇ-ఫైలింగ్ విభాగంలోకి వెళితే.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ వ్యూ ఫైల్డ్ రిటర్న్‌లోకి వెళితే రిఫండ్ స్టేటస్ కనిపిస్తుంది. అక్కడ అసెస్‌మెంట్ ఇయర్ వారీగా రిఫండ్ స్టేటస్ దర్శనమిస్తుంది. రిటర్నులు ఎప్పుడు సబ్మిట్ చేశారు? ఇ-వెరికేషన్ ఎప్పుడు చేశారు? ప్రాసెస్‌కు ఎన్ని రోజుల గడువు పట్టింది? రిఫండ్ ఎప్పుడు జారీ చేశారు వంటి వివరాలు అక్కడ కనిపిస్తాయి.

# లోన్ కట్టకుంటే ఫోన్ లాక్

## క్రెడిట్‌తో మొబైల్ కొంటే జాగ్రత్త

క్రెడిట్‌పై మొబైల్ ఫోన్లు కొన్నాక ఆ రుణాన్ని తీర్చకుండా దాటవేస్తున్నారా? అయితే ఆ ఫోన్లు పనికిరాకుండాపోయే అవకాశాలున్నాయి జాగ్రత్త. లోన్ ద్వారా మొబైల్స్ కొని, ఆ లోన్ ఎగవేతలకు పాల్పడుతున్నవారికి చెక్ పెట్టేందుకు ఆర్బీఐ ఓ ఆలోచన చేస్తున్నది మరి. ఇందులో భాగంగానే మొబైల్ ఫోన్ కొనడానికి తీసుకున్న రుణం చెల్లించకపోతే ఆ రుణం ఇచ్చిన సంస్థలకు సదరు ఫోన్లను లాక్ చేసే అధికారం ఇవ్వాలని చూస్తున్నది. లోన్ కిస్తీలు కట్టకపోతే ఏ ఫోన్ కోసమైతే అప్పు ఇచ్చారో దాన్ని వినియోగించకుండా చేసేస్తారన్న మాట. మొండి బకాయిలకు అడ్డుకట్ట వేసేందుకే ఈ ప్లాన్ అని బ్యాంకింగ్ వర్గాలు చెప్తున్నాయి.

**ఫోన్ లాక్ ఇలా..** లోన్ ద్వారా మొబైల్ ఫోన్ కొంటున్నప్పుడే ఆ రుణం ఇచ్చే సంస్థలు సదరు ఫోన్లలో ఓ యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తాయి. మీరు రుణ వాయిదాలు సక్రమంగా చెల్లిస్తే ఏ సమస్యా లేదు. కానీ ఈఎంఐలను చెల్లించకపోతే మాత్రం ఆ యాప్ ద్వారా మీ రుణదాతలు ఫోన్‌ను లాక్ చేసేస్తారు. దీంతో దాన్ని ఇక మీరు వాడుకోలేరు. ఈ మేరకు ఫోన్-లాకింగ్ మెకానిజంపై మార్గదర్శకాలు రానున్నాయి. రుణదాతలతో సంప్రదించి ఆర్బీఐ ఓ తుది నిర్ణయానికి వస్తుందని సమాచారం. నిజానికి గత ఏడాదే ఈ ఆలోచన వచ్చిందని, దీంతో త్వరలోనే ఇది అమల్లోకి రావచ్చని కూడా అంటున్నారు. ఇదే జరిగితే బజాజ్ ఫైనాన్స్, డీఎంఐ ఫైనాన్స్, చోళమండలం ఫైనాన్స్ వంటి సంస్థలకు ప్రయోజనం చేకూరవచ్చున్న అంచనాలు ఇండస్ట్రీ నుంచి వినిపిస్తున్నాయి. కన్స్యూమర్ డ్యూరబుల్ లోన్లలో 85 శాతం వాటా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలదే. అలాగే లోన్ రికవరీలతోపాటు క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నవారికీ రుణలభ్యత పెరగవచ్చున్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి.



**పెద్ద ఎత్తున మొబైల్ కొనుగోళ్లు** ప్రస్తుతం దేశ జనాభా 140 కోట్లపైనే. ఇందులో 116 కోట్ల మంది మొబైల్ ఫోన్లు వాడుతున్నట్టు టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ చెప్తున్నది. ఇక మొబైల్ ఫోన్లు సహా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అమ్మకాల్లో మూడింటా ఒక వంతు రుణాలపైనే జరుగుతున్నాయని నిరుడు హోమ్ క్రెడిట్ ఫైనాన్స్ చేసిన అధ్యయనం ద్వారా తేలింది. నిత్యం అప్‌డేట్స్, అధునాతన ఫీచర్లతో రకరకాల ఫోన్లు మార్కెట్‌లో సందడి చేస్తుండటంతో క్రెడిట్ ఆధారంగా మొబైల్ ఫోన్ల విక్రయాలైతే ఏటేటా భారీ ఎత్తున పెరుగుతున్నాయని సర్వేలు సైతం వెల్లడిస్తున్నాయి. అయితే డిఫాల్టర్లూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఇక లక్ష రూపాయల దిగువన ఉన్న రుణాలకైతే ఎగవేత రిస్క్ ఎక్కువగా ఉంటున్నది. దీంతోనే ఆర్బీఐ పైవిధంగా అడుగులు వేస్తున్నది. ఇదిలావుంటే లాక్ చేసిన ఫోన్లలో ఉన్న వినియోగదారుల విలువైన సమాచారం చోరీ లేదా దుర్వినియోగం కాకుండా తీసుకునే చర్యలపైనా ఆర్బీఐ దృష్టిపెట్టినట్టు తెలుస్తున్నది.


## రూ.52 వేలకే ఐఫోన్16.. రూ.60వేల్లోపే రూ.24 అల్ట్రా..!



ఐఫోన్ లవర్స్‌కి గుడ్‌న్యూస్. ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్రో మోడ ళ్లపై ఫ్లిప్‌కార్ట్ ఆఫర్లు ప్రకటించింది. ఈ నెల 23న ప్రారం భం కానున్న బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో ఈ ఫోన్లపై భారీ డిస్కౌంట్ అందించ నుంది. మునుపెన్నడూ లేనంత తక్కువ ధరకు ఈ ఫోన్ లభించనున్నట్లు తెలిపింది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం. ఫ్లిప్ కార్ట్ బిగ్‌బిలియన్ డేస్ సేల్‌లో భాగంగా ఐఫోన్ 16ను రూ. 51,999కే విక్రయించనున్నట్లు ప్రకటించింది. ఈ ఆఫర్‌లో అదన పు షరతులు లేవని స్పష్టంచేసింది. అంటే బ్యాంక్ ఆఫర్లు లేకుం డానే ఈ ధరకు లభిస్తుందా? లేదంటే బ్యాంక్ ఆఫర్ కూడా అద నంగా వర్తిస్తుందా? అనేది స్పష్టత లేదు. ఫ్లిప్‌కార్ట్‌లో ప్రస్తుతం 128జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.74,900గా ఉంది. అంటే సేల్‌లో సుమారు రూ.23,000 తగ్గింపుతో లభించనుంది. ఇక ఐఫోన్ 16 ప్రో మోడళ్ల పైనా ఈ సేల్స్‌లో డిస్కౌంట్ లభిస్తోంది. ఐఫోన్ 16 ప్రో రూ.70 వేలలోపు లభించనుంది. ఐఫోన్ 16 ప్రో మాక్స్‌ను రూ.90,000లోపు విక్రయించనున్నట్లు తెలుస్తోంది. బ్యాంక్ ఆఫర్లతో కలుపుకొని ఈ ధరకు అందించే అవకాశం ఉంది. దీంతోపాటు సేల్‌లో ఐఫోన్ 14 రూ.40,000లోపే అందు బాటులోకి రానుందని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. మరిన్ని ఆఫర్ల వివరాలు మరికొన్ని రోజుల్లో వెల్లడి కానున్నాయి. బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులతో కొనుగోళ్లపై 10 శాతం ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభించనుంది.

## జీఎస్టీ సంస్కరణలతో నివాస గృహాలకు బూస్ట్: క్రెడాయ్

వివిధ రకాల ఉత్పత్తులపై జీఎస్టీని తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచుతుందని క్రెడాయ్ అభిప్రాయపడింది. దీనివల్ల రాబోయే పండగ సీజన్‌లో నివాస గృహాలకు డిమాండ్ ఏర్పడుతుందని పేర్కొంది. సిమెంట్, ఇతర గృహనిర్మాణ సామగ్రిపై జీఎస్టీ తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల నిర్మాణ వ్యయం కూడా తగ్గుతుందని తెలిపింది. ఈమేరకు సింగపూర్ వేదికగా జరిగిన క్రెడాయ్ వార్షిక సదస్సులో ఈ అభిప్రాయం వ్యక్తమైంది. ఈసందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడారు. జీఎస్టీ హేతుబద్ధీకరణపై ప్రజల్లో సహేతుక భావన ఏర్పడిందని క్రెడాయ్ ఛైర్మన్ బొమన్ ఇరానీ పేర్కొన్నారు. వినియోగదారుల్లో నెలకొన్న ఈ పాజిటివ్ సెంటిమెంట్ పండగ సీజన్‌కు శుభసూచకంగా అభివర్ణించారు. జీఎస్టీ తగ్గింపు, బడ్జెట్‌లో తీసుకున్న కొన్ని నిర్ణయాలు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి వివిధ నిర్ణయాలు నివాస గృహాలకు డిమాండ్ పెంచుతాయని క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ పటేల్ అన్నారు. 2025 తొలి ఆరు నెలల్లో విలువపరంగా ఇళ్ల అమ్మకాల్లో వృద్ధి నమోదైనప్పటికీ.. యూనిట్ల పరంగా ఆ సంఖ్య తగ్గిందన్నారు. ప్రభు త్వం తీసుకున్న తాజా నిర్ణయాల వల్ల రాబోయే నెలల్లో ఈ పరిస్థితిలో మార్పు వచ్చి హౌసింగ్‌కు డిమాండ్ పెరుగుతుందన్నారు. అందుబాటు ధరలో నివాస గృహాల నిర్వచనాన్ని మార్చాలన్న డిమాండ్ ఈ సమావేశం వేదికగా మరోసారి వ్యక్తమైంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఈ మొత్తాన్ని పెంచా లని ప్రభుత్వాన్ని పటేల్ కోరారు. రూ.45 లక్షల్లోపు నివాస గృహాలకు జీఎస్టీ 1 శాతం వర్తిస్తోంది. ఆ పైబడిన ఇళ్లకు 5 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఆ మేర ట్యాక్స్ తగ్గితే ఇళ్ల ధరలు తగ్గి మరింతమంది ఇంటి కొనుగోలుకు ముందుకొస్తారని చెప్పారు. రియల్ ఎస్టేట్ రంగంపై ఉన్న పన్నులు తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.



## 5 ఏళ్లలో 156% లాభం





లోహం రూపంలో బంగారానికి ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చిన సార్వభౌమ పసిడి బాండ్లు (ఎస్‌జీబీలు) మదుపర్లకు మంచి ప్రతిఫలాన్ని అందిస్తున్నాయి. అయిదేళ్ల క్రితం ఈ బాండ్లలో పెట్టుబడి పెట్టినవారికి ఏకంగా 156% ప్రతిఫలం లభించింది. 2019-20 సిరీస్-ఎక్స్ విడత ఎస్‌జీబీలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) 2020 మార్చి 11న జారీ చేసింది. అప్పట్లో గ్రాము ధర రూ.4,260గా నిర్ణయించి, ఆ లెక్కన వీటిని విక్రయించింది. తాజాగా వీటిని ప్రీమెచ్యూర్ రిడెమ్షన్ (ముందస్తుగా విక్రయించడం) చేసుకునేందుకు అవకాశమిస్తూ, గ్రాము ధర రూ.10,905గా నిర్ణయించింది. ఈ నెల 11 నుంచి వీటిని మదుపర్లు విక్రయించుకోవచ్చు. 2020 మార్చి 2-6 మధ్య ఈ బాండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న మదుపర్లకు అదే నెల 11న ఎస్‌జీబీలను ఆర్‌బీఐ కేటాయించింది. వీటి గడువు 8 ఏళ్లు. కానీ మదుపర్ల సౌలభ్యం కోసం 5 ఏళ్ల తర్వాత ఎప్పుడైనా రిడెమ్షన్ చేసుకునే అవకాశం కల్పించింది. ఇందులో భాగంగా తాజాగా ఆ సిరీస్ ఎస్‌జీబీలకు ధర వెల్లడించింది. ఈ నెల 8, 9, 10 తేదీల్లో (3 వ్యాపార రోజులు) పసిడి ముగింపు ధర సగటును లెక్కించి గ్రాముకు రూ.10,905గా నిర్ణయించారు. అప్పట్లో గ్రాముకు పెట్టిన పెట్టుబడి రూ.4,260తో పోలిస్తే ఇది ఏకంగా 156% (రూ.6,645) అధికం.

## ప్రజా క్షేత్రంలోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టండి

**రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే**

**: మాజీ సీఎం కేసీఆర్**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 12 (నినాదం):** ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని రాబోయేది బి ఆర్ఎస్ ప్రభుత్వమేనని నాయకులు ధైర్యంగా ఉండి పనిచేయాలని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మాజీ సీఎం కేసీఆర్ ను ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య కలిశారు. ఈ మేరకు కావ్య మాట్లాడుతూ తెలంగాణలోని అత్యధికంగా పేదలు నివసించే ప్రాంతమైన జవహర్ నగర్ ప్రగతిలో మాజీ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారం మరువలేమని గుర్తు చేశారు. బి ఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠకు కృషి చేస్తున్నామని 6 గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అల ఒకగా మర్చిపోయిందన్నారు. కేసీఆర్ సారధ్యంలోని మరోసారి తెలంగాణలో బి ఆర్ఎస్ ప్రభుత్వం తప్పక వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయేది బి ఆర్ఎస్ ప్రభుత్వమేనని బల్ల గుద్ది చెప్తున్నామని తెలిపారు. కేసీఆర్ సారధ్యంలోని మరోసారి తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పక వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకే ప్రజా వ్యతిరేకతను మూట కొట్టుకున్నదని కాంగ్రెస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర్లో ఉన్నాయని తెలిపారు.

## అనాథలకు సేవ చేయడంలోనే ఆత్మసంతృప్తి

**సామాజికవేత్త జింక నాగులు ముదిరాజ్**





**జవహర్ నగర్, సెప్టెంబర్ 12 (నినాదం):** అనాథలకు అభాగ్యులకు సేవ చేయడంలోనే ఆత్మ సంతృప్తి దాగుందని అసహాయులను చేరదీసే పుణ్యంతో పాటు ఆత్మసంతృప్తి లభిస్తుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సామాజికవేత్త జింక నాగులు ముదిరాజ్ స్పష్టం చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేర్ అండ్ లవ్ అనాథ ఆశ్రమంలోని 60 మంది పిల్లలకు రెండు రోజుల భోజన సౌకర్యాం కొరకు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా జింక నాగులు మాట్లాడుతూ అనాథలను అభాగ్యులను ఆదుకుంటేనే మానవ జన్మకు సార్థకత అని మనిషి మానవత్వం ప్రేమ సౌభ్రాతృత్వం కొరకు భావన ఎదుటి మనిషిని ఆదుకోవడం తోని మానవుల జీవితం సార్థకతమవుతుందని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని పేదల అభ్యున్నతి కొరకు నిత్యం పాటుపడేటానని యువత సత్కార్యాలలో సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్పొరేషన్ పరిధిలో గరీబులే ఎక్కువగా నివసిస్తున్నారని వారి అభ్యున్నతి కొరకు వీలైనంతవరకు సహాయం చేయాలన్నారు. కేర్ అండ్ లవ్ అనాథాశ్రమ ఇన్చార్జి స్వర్ణలత, జర్నలిస్టులు, ఆశ్రమ బాల బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి



**మహేశ్వరం, సెప్టెంబర్ 12 (నినాదం):** వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి, అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్ మదన్నపేట్ ఐ ఎస్ సదన్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ సందుపట్ల గీత గోవింద్ సాగర్ సూచించారు. శుక్రవారం స్థానిక నేతలతో కలిసి ప్రజల్లో వర్షాకాల అపాయం లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వరదలు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితుల్లో వరద హెచ్చరికలను పాటించి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో నీటి కాలుష్యం ఎక్కువగా ఉంటుందని, తాగేందుకు కాచి చల్లార్చిన లేదా శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని సూచించారు. అలాగే బహిరంగ ఆహారం తీసుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సీజన్లో దోమల ప్రబలత పెరిగే అవకాశ ముంది. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండ నీయకూడదు. దోమతెరలు, రిపెల్లెంట్లను వినియోగించాలన్నారు. వర్షపు నీటిలో విద్యుత్ తీగలు, పరి కరాలు తడిసి ప్రమా దాలు జరిగే అవకాశ ముందని హెచ్చరించారు. రోడ్లు తడిగా ఉండటం వల్ల జారి పడే ప్రమాదం ఉందని, వాహనాలు నెమ్మదిగా నడపాలని సూచించారు. అవసర రమైతే ప్రయాణాలు మానుకోవాలని కోరారు. తడిసిన బట్టలు ఎక్కువసేపు ధరించడం వల్ల చర్మవ్యాధులు వచ్చే అవకాశముందని, వీలైనంత త్వరగా బట్టలు మార్చు కోవాలని సూచించారు. వర్షాల వలన పాములు, కీటకాలు ఇండ్లలోకి రాగల అవకాశముందని, వీటిపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మనకు జన్మనిచ్చేది తల్లిదండ్రులైతే జ్ఞానాన్ని పంచే దైవం ఉపాధ్యాయులు : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి లోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విఐపి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనకు జన్మనిచ్చే దైవం తల్లిదండ్రులైతే, జ్ఞానాన్ని పంచే దైవం ఉపాధ్యాయులని అన్నారు. విద్యాబోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేశారు. కార్పొరేటర్లు, మండల విద్యాధికారి జెమిని కుమారి, క్రిష్ణ, రామకృష్ణ, పీఆర్టీయూ, టీఎ స్టీయూ, ఎస్టీయూ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన నెమలి అనిల్ కుమార్



**నాచారం, సెప్టెంబర్ 12 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ లో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి చొరవతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం నెమలి అనిల్ కుమార్. బస్తీ బాటలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ. ఎస్సీ బస్తీలో శరవేగంగా జరుగుతున్న డ్రైనేజీ మరమ్మతుల పనులు. మల్లాపూర్ డివిజన్ లోని ఓల్డ్ మల్లాపూర్ లో ఇటీవలే నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో వెలువడిన సమస్యల్లో ఎస్సీ బస్తీ లో చాల రోజులనుండి ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ సమస్య తీరనుంది, గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఇచ్చిన మాట ప్రకారం ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి చొరవతో అధికారుల సహకారంతో పనులు శరవేగంగ జరుగుతున్నాయి. ఈ సందర్బంగా అనిల్ కుమార్ పనులను పర్యవేక్షించి అధికారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ సలహాదారు పీ.జీ.సుదర్శన్, మల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్, కోయలకొండ రాజేష్, కె.శివ, బస్తీ వాసులు యెదల గణేష్, రఘు, ప్రసాద్, సురేష్, నవీన్, హరి తదితరులు పాల్గొన్నారు.

## మహా బోధి హైస్కూల్లో ఉచిత వైద్యం శిబిరం




**అల్వాల్, సెప్టెంబర్ 12 (నినాదం) :** మహా బోధి హై స్కూల్ వెంకటపురంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.. కంటి పరీక్షలు , దంత పరీక్షలు ,ఈ ఎన్ టి వంటి జనరల్ చెకప్ చేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ,స్కూలు యాజమాన్యం రాము, ప్రిన్సిపల్ భవాని, స్కూల్ బాల బాలికలు పాల్గొన్నారు.

## గర్భిణిలకు ప్రాథమిక స్థాయి నుంచే సమగ్ర సేవలు

**సేవలందించడంలో వైద్య సిబ్బంది దే బాధ్యత**

**మాతృ మరణాల ఉపకమిటీ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి ఉమా గౌరి**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్12,(నినాదం):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరి అధ్యక్షతజిల్లా మాతృ మరణాల ఉప కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో నమోదైన మూడు మాతృ మరణాలపై సమగ్రంగా చర్చించడం జరిగింది. ఈ ఏడాది ఏప్రిల్ మే మాసంలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మాతృ మరణాలు చోటు చేసుకోవడం జరిగినది. ఈ ఘటనలకు సంబంధించిన వైద్య సమాచారం, హెల్త్ వర్కర్ల నివేదికలు, ఆసుపత్రుల్లో అందించిన సేవల వివరాల పై సమీక్షిచడం జరిగింది. మాతృ మరణాలకు గల కారణాలను విశ్లేషిస్తూ, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపెర్వైసర్స్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. మాతృ మరణాలను నివారించడంలో ఏవైనా లోపాలు ఉన్నాయా? అవి నివారించదగ్గవా?లేవా? అన్న అంశాలపై లోతైన చర్చ సాగింది. ఈ కార్యక్రమములో భాగంగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఉమా గౌరి మాట్లాడుతూ, "ప్రతి గర్భిణికి ప్రాథమిక స్థాయిలో నుంచే సమగ్ర సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బంది పై ఉందని, హైరిస్క్ గర్భిణి స్త్రీలలో సంబవించే రక్తహీనత, హై బీ.పి. ఇతర ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నచో ప్రాథమిక స్థాయి లోనే గుర్తించి బర్త్ ప్లానింగ్ ఉన్నత స్థాయి ఆరోగ్య కేంద్రం లో చేయవలెనని, ప్రతి మొదటి కాన్పును హై రిస్క్ కేసు గానే గుర్తించి బర్త్ ప్లానింగ్ చేయవలెనని మరియు సమయానికి రిఫెరల్ చేయడం ఎమర్జెన్సీ ట్రాన్స్పోర్ట్ సౌకర్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ద వహించాలని అని తెలిపారు. అలాగే, భవిష్యత్తులో మాతృ మరణాలు జరగకుండా ఉండేందుకు జిల్లాలో అన్ని స్థాయిల వైద్యాధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.ఉమాగౌరి, గారితో పాటు కమిటీ సభ్యులు, డిప్యూటీ డి.ఎంహెచ్ఓ కీసర డివిజన్ డా.సత్యవతి, డిప్యూటీ డీ.ఎం. అండ్ హెచ్.ఓ మల్కాజ్గిరి డివిజన్ డా.గీతా, ప్రోగ్రాం అధికారిని డా. మల్లీశ్వరి, డాక్టర్ స్వర్ణలత, గైనకాలజిస్ట్ సంబంధిత ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులు,సూపర్వైజర్ స్టాఫ్, మహిళ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## వీధి దీపాల స్తంభాల ఏర్పాటు పనులను పరిశీలించిన కార్పొరేటర్



**నాచారం, సెప్టెంబర్ 12 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ కామన్ నుండి శివ హోటల్ ప్రధాన రహదారి వరకు ఉన్నటువంటి తుప్పు పట్టిన విధి దీపాల స్తంభాలు తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేసిన జిహెచ్ ఎంసి ఎలక్ట్రికల్ విభాగం. స్తంభాల ఏర్పాటు పనులను ఎలక్ట్రికల్ విభాగం డిఈ రవీందర్ తో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఫైళ్ల ప్రవీణ్ కుమార్, దుల్మిట్ట దయాకర్ రెడ్డి, భూమండ్ల శ్రీశైలం, మెండ రఘు, రాపోలు శ్రీనివాస్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల బతుకులు అయోమయం

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**గుమ్మడిదలలో బీఆర్ఎస్ ఆటో యూనియన్ జెండా ఆవిష్కరణ, భారీ ర్యాలీ**



**జిన్నారం సెప్టెంబర్ 12 (నినాదం) :** కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తిగా అయోమయంగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అనుబంధ సంస్థ బిఆర్టియు మల్లికార్జున ఆటో అసోసియేషన్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. అనంతరం గుమ్మడిదల ప్రధాన వీధుల గుండా ఆటో ర్యాలీ నిర్వహించగా, ఆటో యజమానులు, డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తిగా అయోమయంగా మారిందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడంతో పాటు ఆటో డ్రైవర్లకు నెలకు 12 వేల రూపాయలు జీతం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినా, నేటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కూలీలు, కార్మికులు, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, డ్రైవర్లు సంఘటితంగా ముంద డుగు వేస్తేనే ప్రభుత్వాలు పట్టించుకుం టాయని ఆయన పిలుపుని చ్చారు. త్వర లోనే ఆటో డ్రైవర్లందరికీ బీమా సౌకర్యం కల్పించే దుకు బీఆర్ఎస్ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, వేణు, నాయకులు దేవేందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి,తుపాకుల రాజు, వెంకట్రాంరెడ్డి, సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, రుక్మారెడ్డి, ఆంజనేయులు, గోపాల్,మురళి,ప్రకాష్, గణేష్,చక్రపాణి, రమేష్, ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి వీర, అశ్వక్ ఖాన్, వెంకటేష్, శ్రీకాంత్ లక్ష్మీపతి, శివ, రమేష్, దయా నంద్, స్థానిక నాయకులు, ఆటో యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## శక్తి కేంద్రం ఇంచార్జీలతో జిల్లా అధ్యక్షుడి ముఖాముఖి



**వికారాబాద్, సెప్టెంబర్ 12(నినాదం):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సూచనల మేరకు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి శుక్రవారం పరిగి పట్టణ మండల అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జీ లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థాగతంగా వారికున్న సమస్యలు ఇక్కడ సేవా పక్షం కార్యక్రమాలు, సంస్థాగత ఎన్నికలు వ్యవస్థీకృతంగా పార్టీ ని బలపరచడం వంటి పలు అంశాలపై అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణపురం వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, సోషల్ మీడియా ఇంచార్జీ రాఘవేందర్, మీడియా ఇంచార్జీ మోహన్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి హరికృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు ఆంజనేయులు, వార్ల ఆంజనేయులు పట్టణ ప్రధాన కార్యదర్శి నాగేష్, ఎస్పీ శీను శక్తి కేంద్ర ఇన్చార్జ్ ఇప్పాయిపల్లి మహేందర్, కే శ్రీనివాస్, రవి, రాజు, కోల నర్సింలు, కే శ్రీశైలం, ఎం సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన శ్రీనివాస్ వర్మ



**అల్వాల్, సెప్టెంబర్ 12 (నినాదం) :** బిజెపిలో చేరిన సందర్భంగా శ్రీనివాస్ వర్మ తన అనుచరులతో మర్యాద పూర్వకంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ను వారి నివాసంలో కలవడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన వారు కే శ్రీనివాస్ వర్మ,పవన్ కుమార్, ప్రదీప్ మేనన్, శ్రీకాంత్ రెడ్డి, ఉష, అంజలి, సంతోషి, మాణిక్య రెడ్డి, మైపాల్ రెడ్డి, పాల్గొన్నారు

## మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ ఆఫీస్ తరలిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు : కార్పొరేటర్ శ్రవణ్



**అల్వాల్, సెప్టెంబర్ 12 (నినాదం) :** మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ ఆఫీసును ఇంటిగ్రాటెడ్ క్యాంపస్ పేరుతొ ఇక్కడినించి తరలిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు.ఈ విషయమై సమావేశమైనా డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ సమావేశానికి హాజరైనా శ్రవణ్ కు డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్కు వినతిపత్రం సమర్పించారు.కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వాజపేయ్ నగర్ నుండి తరలిస్తే అనేక మంది ఉపాధి కోల్పోవటం తో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని ఈ పోరాటం మల్కాజ్గిరి ప్రజల ఆత్మగౌరవ పోరాటం అన్నారు. మల్కాజ్గిరి అభివృద్ధిని అడ్డుకుంటే సహించమన్నారు.ప్రభుత్వం మనసు మార్చుకోకపోతే,అందరిని కలుపుకొని ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్యుమెంట్ రైటర్స్ వెల్ఫేర్ అసెసియేషన్ అధ్యక్షులు లక్ష్మాన్, నరేష్,వంశీధర్,నాసిర్, ఈశ్వర్ ప్రసాద్, మురళి, రాజశేఖర్, ఉడుత నవీన్, రంజిత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్-ఉన్-నబి

**సిద్దిపేటలో భారీ శాంతి ర్యాలీ**




**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):** ఒక్క ఇస్లాం ధర్మనీకె కాకుండా ఆయన మొత్తం మానవాళికి ప్రవక్త అని ఉలేమాలు పేర్కొన్నారు. మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని తహరీకే తహవూజ్ సున్నియత్ జామాత్ ఆధ్వర్యంలో సిద్దిపేట లో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ వద్దగల ఫిర్దౌస్ మస్జీద్ నుండి ప్రారంభమయిన ర్యాలి మెదక్ రోడ్డు గుండా మహాత్మాగాంధీ పార్క్ వద్దనుండి సాగుతూ ఇక్బాల్ మినార్ ఈద్గా వద్ద ఉన్న దర్గా లో ప్రార్థన చేసేవరకు కొనసాగింది, ప్రార్థనల అనంతరం సొసైటీ , ముస్లిం మత పెద్దలు, ఇమామ్ లు ముఫ్తీ అసిఫ్,కరీం పటేల్ మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త కారణ జన్ముడని ఆయన చూపిన బాటలో నడిస్తే జీవితం అంత సుఖ శాంతులతో నడుస్తున్నది అన్నారు. ఆయన మొత్తం మానవాళికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. మన తోటి వారు తిన్నారో లేదో తెలుసుకోకుండా మనం తినవద్దని సూచించారని,ఒక్క మానవుని అకారణంగా హతమార్చితే మొత్తం మానవాళిని హతమార్చిన పాపమ్ మూతగట్టుకున్నట్టే నని హితబోధ చేశారన్నారు,ఇప్పటికి స్త్రీలపై వివక్ష ఉందని కానీ మహిళలకు ఉన్నతమైన స్థానాన్ని కల్పించిన ఘనత మొహమ్మద్ ప్రవక్త దేనన్నారు. తండ్రి ఆస్తిలో సమాన భాగాన్ని ఆయన స్త్రీలకు అందేశారని గుర్తుచేశారు. సహనం,ఓపిక,శాంతి,ధర్మం, లాంటి నిరడంబరా జీవితం ఎవరైతే గడుపుతారో వారు భగవంతునికి అత్యంత ప్రీతి పాత్రులు అవుతారని ఉద్ఘాటించారు. తల్లి పాదాల కింద స్వర్గం ఉంటుందని తండ్రి స్వర్గం తెరిచే ద్వారామని ఆయన బోధించారు.తల్లి దండ్రులకు మీరు సేవిస్తే జీవితం సఫలమైనట్టేనాని తెలిపారన్నారు.ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని గంగ జమున తహజీబ్ తో కలిసి ఉండాలని సూచించారు. కార్యక్రమం అనంతరం సిద్ది పేట ఏసీపీ రవీందర్, మాట్లాడుతూ మాట్లాడుతూ రాలి శాంతియుతంగా నిర్వహించారని కొనియాడుతూ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం అన్న వితరన కార్యక్రమం నిర్వహించారు.

## ఎమ్మెల్సీని కలిసిన విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ నాయకులు


**17న జరగబోయే యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానం**



**జవహర్ నగర్ సెప్టెంబర్ 12 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ నివాసంలో మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాల్ వద్ద సెప్టెంబర్ 17న జరగబోయే యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములు చారి, జేఏసీ అధ్యక్షులు మారోజు సోమాచారి, జేఏసీ ప్రధాన కార్యదర్శి కేకే చారి, జేఏసీ ఉపాధ్యక్షులు కర్ణ కంతి పుల్లయ్య చారి, కార్యదర్శి మారోజు నరసింహ చారి, యజ్ఞ కమిటీ అధ్యక్షులు శ్రీరామదాసు వెంకటరమణాచారి, ప్రధాన కార్యదర్శి నల్ల నాగుల రమేష్ చారి, కోశాధికారి ఆకునూరి నగేష్ చారి, ఉపాధ్యక్షులు మారోజు రమేష్ బాబు, కేశవుల రాం బ్రహ్మాచారి, బి తోజు రామాచారి, ఉపాధ్యక్షులు లక్కుంట్ల రుద్రాచారి, యజ్ఞ కమిటీ కార్యదర్శి రాళ్ల బండి భైరవ చారి, అందోజు నరసింహ చారి, సంయుక్త కార్యదర్శి, వగులోజు నవీన్ చారి, శ్రీరామోజు వెంకటాచారి,యజ్ఞ కమిటీ సలహాదారులు గాలయ చారి ప్రచార కార్యదర్శి కాయతోజు సత్యం చారి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రెచ్చగొట్టి పబ్బం గడపాలని చూస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**



**సిద్దిపేట,చిన్నకోదూరు (నినాదం):** బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఏ ఒక్క నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగుల ఉసురు తీసిందని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ గ్రంధాలయ కార్యాలయం ముందు నిరుద్యోగులతో బిఆర్ఎస్ నాయకులూ ధర్నా చేయాలనీ చూడటం సిగ్గుచేటు అన్నారు.గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ వేసి,మల్లి బిఆర్ఎస్ నాయకులే కోర్ట్ లకు వెళ్లిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులదన్నారు.10సంవత్సరాలు నోటిఫికేషన్ వేయక నిరుద్యోగులవయోపరిమితి దాటిపోయి అనేక వందల మంది జీవనం దుర్లభం అయిందన్నరు .అంతే కాకా కొంతమంది వయసు దాటినవారు ఆశతో ఎదురు చూసి నిరాశే మిగిలిందన్నారు .రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు .కొంతమంది బి ఆర్ఎస్ నాయకులు ఓర్వలేనితనంతో కావాలని గ్రూప్-1 నియామకాలు కోర్టు తీర్పును అడ్డం పెట్టుకొని నిరుద్యోగులతో ఆటలాడుకుంటున్నారని మండిపడ్డారు ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులూ డైరెక్టర్ రెడ్డి మహేందర్ రెడ్డి ,ఫిషర్ మెన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ కల్లూరి నర్సింలు కోరిమి రాజు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రజల కోసం ఉచిత దంత వైద్య శిబిరం

**ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కెప్టెన్ అంజన్‌గౌడ్**



**చేవెళ్ల సెప్టెంబర్ 12(నినాదం):** గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కెప్టెన్ అంజన్‌గౌడ్ అన్నారు. చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామంలో శ్రీసాయి దంతవైద్య కళాశాల (కొత్రేపల్లి) వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కెప్టెన్ అంజన్‌గౌడ్ హాజరై పరీక్షలు చేయింపకున్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుతో పేదలకు మేలు జరుగుతందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకరమైన జీవన ప్రమాణాలను పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ శిబిరంలో దాదాపు 150 మందికి దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసి, పలు ఆరోగ్య సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు కావ్య, ప్రశాంత్, శామీల్ అహ్మద్, రుక్నుద్దీన్, అజీజ్, సిద్రన్, సమీరా, సాదియా పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా పేదల తలరాతలు మారలేదు

**కనీస సౌకర్యాలు కల్పించలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం**

**బీజేపీ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం):** హుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్, బుడగ జంగం కాలనీ, మామిండ్ల వాడ, కింది వాడ లో వర్షానికి నీటా మునిగిన ప్రాంతాలు. ప్రభుత్వాలు మారుతున్న కనీస సౌకర్యాలు కల్పించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఇంట్లోకి నీరు చేరి ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, పిల్లలు స్కూల్ కి వెళ్లడానికి రోడ్డు లేక బురదలో దాటుకుంటూ ఇబ్బందికి గురవుతున్నారన్నారు. తక్షణమే వరద నీరు ముప్పు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.అధికారులు రాజకీయ నాయకులు వరద ముప్పు ప్రాంతాలని సందర్శించడం వెళ్లడం మాత్రమే జరుగుతుంది కానీ కనీస సౌకర్యాలను కల్పించలేకపోతున్నా రని విమర్శించారు. రోడ్లు, డ్రైనేజీ కాలువలు సక్రమంగా నిర్మించలేని అధికారులు.ప్రజల పన్నుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని అది గుర్తెరిగి ప్రభుత్వం వ్యవహరించాలని కోరారు.లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ పక్షాన పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి రామచంద్రం రాజశకర్ పర్థం అనిల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

### బీయన్ రావు ఫౌండేషన్ సౌజన్యంతో

## మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ




**కరీంనగర్, సెప్టెంబర్ 12(నినాదం):** నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ నాక్, ద్వారా డా. బిఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ సౌజన్యంతో మహిళల కోసం ఉచితగా కుట్టు శిక్షణా కార్యక్రమం కరీంన గర్ పట్టణంలో రెండవ బ్యాచ్ శుక్రవారం రోజున ఘనంగా ప్రారంభించారు. పలువురు నిరుపేద 18 మంది మహిళలును ఎంపికచేశారు. వీరికి నెల రోజుల పాటు ఉచితగా కుట్టు శిక్షణ ఇవ్వను న్నారు.ఈ శిక్షణ ప్రోగ్రాం ప్రారంభ వేడుకలో ఫౌండేషన్ చైర్మన్ డా. బిఎన్. రావు , డా ఎండీ అలీం , డా శ్రీ రాం కిరణ్ పొలాస , నాక్ అసిస్టంట్ డైరెక్టర్ జి రమేష్, నాక్ సిబ్బంది పాల్గొన్నారు. ట్రైనింగ్ పూర్తిచేసిన అభ్యర్థులకు ప్రామాణిక శిక్షణా సర్టిఫికేట్ లు పంపిణీ చేయబడతాయి. ప్రస్తుతం నాక్ ద్వారా బి యన్ రావు ఫౌండేషన్ సౌజన్యంతో మల్యల్, హుజురాబాద్, సిరిసిల్ల, కరీంనగర్ పట్టణాలలో 15 మంది చొప్పున శిక్షణ పొందుతున్నారు. పేద నిరుపేద కుటుంబానికి అండగా నిలవాల నే లక్ష్యం లో బాగంగా ఈ శిక్షణ పేద కుటుంబాలకు అందిస్తున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో మరిన్ని శిక్షణా కార్యక్రమాలను నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు.

### ఉమ్మడి జిల్లా బీసీ రాజ్యాధికార

## సదస్సును విజయవంతం చేయండి

**రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టీ.చిరంజీవులు**



**కరీంనగర్, సెప్టెంబర్ 12(నినాదం):**జిల్లా కేంద్రంలోని సూర్యనగర్ ఆర్టిసి వర్క్ షాప్ ఎదురుగా గల పద్మశాలి భవన్లో సెప్టెంబర్ 14 ఆదివారం రోజున,ఉదయం 10గంటలకు బీసీ మేధావుల సదస్సు నిర్వహిస్తున్నామని, శుక్రవారం రోజున విడుదల చేసిన ఒక ప్రకటనలో రిటైడ్ ఐఏఎస్ చిరంజీవులు తెలిపారు. బీసీ లకు రావాల్సిన హిస్సా ఇస్సా, ఇజ్జత్, ఉకుమాత్ అనగా బీసీ లకు వారి జనాభ ప్రాతిపదికన ఆర్థిక వాటా, బీసీ లకు సమాజంలో ఆత్మ గౌరవం బీసీ లకు రాజ్యాధికారం అనే ముఖ్యమైన 3అంశాల మీద రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు దిశ నిర్దేశం. చేయనున్నారు. ఇట్టి బీసీ రాజ్యాధికార సాధన కై నిర్వహిస్తున్న సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల నుండి బీసీ మేధావులు, విద్య వేత్తలు, వైద్యులు, న్యాయవాదులు, కవులు, రచయితలు, కళాకారులు, వివిధ బీసీ సంఘాల నేతలు, బీసీ నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో హాజరైన ఇట్టి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి ప్రతీ ఒక్క బీసీ హాజరు కావలన్నారు.

## జమ్మికుంటలో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు కొరకు వినతి



**జమ్మికుంట, సెప్టెంబర్ 12 (నినాదం) :** జమ్మి కుంటలో ప్రథమ శ్రేణి జ్యూడిషల్ మెజిస్ట్రేట్ కోర్టు తో పాటు జూని యర్ సివిల్ జడ్జి కోర్టు అనుమ తి కొరకు హుజు రాబాద్ లో ఉన్న సెకండ్ అడిషన ల్ కోర్టు ను జమ్మి కుంటలో నెలకొల్పా లని హైకోర్టు న్యాయమూ ర్తి కరీంనగర్ జిల్లా పోర్టు పోలియో ఇన్చార్జి జడ్జి తుకారం ను హైకోర్టు లో జమ్మికుంట న్యాయవాదులు కలిసి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ జమ్మికుంట ఇల్లంతకుంట, వీణవంక మండలలో దాదాపు 5000 పైగా కేసులు పెండింగ్ ఉన్నాయని , ఈ ప్రాంతవాసులు హుజురాబాద్ వరకు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇది ప్రజల ఆకాంక్ష, ప్రజలు రాజకీయ నాయకులు మేధావులు సామాజిక వ్యక్తులు, అందరూ జమ్మికుంటలో కోర్టు నెలకొల్పాలని ఆశిస్తున్నారని జడ్జి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు వంగల పవన్ కుమార్, ఏబూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు,మొ లుగూరి సదయ్య, బార్ అసోసియేషన్ హుజురాబాద్ వైస్ ప్రెసిడెంట్ నూతల శ్రీనివాస్, రావికంటి మధు బాబు, గుండ వరప్రసాద్, గూడెపు వంశీకృష్ణ, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ పిట్టల రాజేష్, బత్తుల రాజేష్, అబ్బరవేణి రాజ్ కుమార్ తోపాటు హైకోర్టు న్యాయవాదులు కట్టంగూరి బుచ్చిబాబు, పొన్నం అశోక్ గౌడ్,దయానందరావు, డి ఎల్ పండు తదితరులు ఉన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ!

**విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల ప్రతినిధి (నినాదం) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకు న్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలి అని సూచించారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్న దృష్ట్యా సాధ్యం అయ్యేంత వరకు ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శిం చాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపర చుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగి స్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ఎస్పీ వెంట మేడిపల్లి ఎస్.ఐ శ్రీధర్ రెడ్డి, మరియు సిబ్బంది ఉన్నారు.

## రెనే హాస్పిటల్‌లో అధునాతన గుండె శస్త్ర చికిత్స

**అక్టోబర్ చివరి వారం లో రోబోటిక్ టెక్నాలజీ ద్వారా కీలు మార్పిడి చికిత్స ప్రారంభం**

**సామాన్యులకు అధునాతన వైద్యం అందించాలనేది మా హాస్పిటల్ ముఖ్య ఉద్దేశ్యం**

**రెనే హాస్పిటల్స్ అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారు స్వామి**

**కరీంనగర్, సెప్టెంబర్ 12(నినాదం):** మెట్రోపాలిటన్ పట్టణాలకు మాత్రమే పరిమితమైన మిక్స్ అనగా మినిమల్లీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ మినిమల్లి ఇన్వాసివే కార్డ్యిక్ సర్జరీ, నేడు స్థానిక రెనే హాస్పిటల్ లో సీనియర్ రోబోటిక్ కార్డియోథొరాసిక్ సర్జన్ డా.రవికుమార్ విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా డా.రవికుమార్ మాట్లాడుతూ, అతి చిన్న కోత ద్వారా గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయడం దీని ప్రత్యేకత. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకి చెందిన అజయ్ కుమార్ అనే 15 సంవత్సరాల బాలుడు పుట్టుకతోనే గుండెలో రంధ్రం కలిగి ఉండడం వల్ల గత 15 సంవత్సరాలుగా ఆయాసం రావడం ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ రావడం గుండెదడ బరువైన పనులు చేయలేకపోవడం ఇలాంటి సమస్యలతో బాధపడడం జరిగింది. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ గుండె ఆపరేషన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తి ఉచితంగా చేయడం జరిగింది. ఈ ఆపరేషన్ జరిగిన కేవలం మూడు రోజుల్లోనే పేషెంట్ తన బాధ నుండి పూర్తిగా కోలుకొని గతంలో ఉన్న సమస్యలన్నీ తీరిపోవడంతో ఆ కుటుంబం ఎంతో సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్స్ అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారు స్వామి మాట్లా డుతూ, ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం కూడా కరీంనగర్ స్థాయిలోనే ఇంత అధునాతనమైన శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని గ్రామీణ ప్రాంతాల్లో కూడా తెలియాలని ఇలాంటి అధునాతనమైన ఆపరేషన్ చేయాలంటే అత్యధిక సదుపాయాలతో కూడిన హాస్పిటల్ తో పాటు ఎంతో అనుభవం కలిగిన రోబోటిక్, మిక్స్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్ లాంటి వైద్యులు ఉండడం అనేది అవసరం అన్నారు. నేడు వైద్యం అనేది ఏఐ టెక్నాలజీ ద్వారా ఎంతో పురోగతి సాధించడం జరుగుతోందని, ఎక్కడో విదేశాల్లో ఉండి కేవలం టెక్నాలజీ ద్వారా ఈ దేశంలో ఆపరేషన్లు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ఆపరేషన్లు మన ప్రాతంలో చేయాలనే ఒక విజన్ తో రెనే హాస్పిటల్ ముందుకు వెళ్తూ, ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే శక్తివంతమైన దేశంగా భారత దేశం ఎదుగుతుందని అన్నారు. ఇంకొక ముఖ్య విషయం ఏమనగా తెలంగాణలో మొట్ట



మొదటిసారిగా (హైదరాబాద్ మినహా రోబోటిక్ టెక్నాలజీ ద్వారా కీలుమార్పిడి శస్త్రచికిత్స విధానాన్ని వచ్చే అక్టోబర్ చివరి వారంలో మన కరీంనగర్ రెనే హాస్పిటల్ లో ప్రారంభించడం జరుగుతుందని, ఈ రోబోటిక్ చికిత్స అనేది హైదరాబాద్ కంటే అతి తక్కువ ఖర్చులో గ్రామీణ ప్రాంతాల్లో కూడా అందించాలనేది తన లక్ష్యం అని అన్నారు. దీని కోసం గత రెండు నెలలుగా శిక్షణ పొందుతున్నాను అని తెలిపారు. రాబోయే రోజుల్లో వచ్చే ప్రతి అధునాతనమైన వైద్య విధానాన్ని మా రెనే హాస్పిటల్ లో తీసుకువచ్చేందుకు మేము ఎప్పుడూ ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.దినకర్ తాటిమట్ల, పిల్లల గుండె వైద్య నిపుణులు డా.రాజా విజయేందర్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానేరులో చిక్కుకున్న ఇసుక ట్రాక్టర్

**డ్యాం గేట్లు తెరవడం తో భారీగా వరద నీరు**

**మానేరు లోకి వెళ్ళొద్దని అధికారుల హెచ్చరిక**



**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం) :**జమ్మికుంట మండలంలోని మానేరు పరివాహక ప్రాంతమైన విలాసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా చేస్తున్న ఒక ట్రాక్టర్ నీట మునిగింది. గురువారం రాత్రి లోయర్ మానేరు డ్యామ్ గేట్లు తెరవడంతో మానేరులోకి భారీగా వరద నీరు వస్తుంది. గత రెండు మూడు రోజులుగా అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ కొంతమంది యువకులు ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఇసుకను సరఫరా చేసే సందర్భంగా మానేరులోకి వెళ్ళగా ఒక ఇసుక ట్రాక్టర్ అందులో ఇరుక్కుపోయింది. మిగతా ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు చాకచక్యంతో ట్రాక్టర్ ఇంజన్ ను బయటకి తీశారు. డబ్బా మాత్రం మానేరు లోనే ఉండిపోయింది. వరుసగా కురుస్తున్న భారీ వర్షాలతో మిడ్ మానేరు నుండి లోయర్ మానేరు డ్యామ్ కు వరద నీరు భారీగా రావడంతో గురువారం రాత్రి కరీంనగర్లోని ఎల్ఎండి డ్యాం గేట్లు తెరవడంతో మానేరులోకి వరద నీరు భారీగా వస్తుందని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లోనూ మానేరు పరివాహక ప్రాంతానికి వెళ్లొద్దని అధికారులు రాజకీయ నాయకులు హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం మరింత ప్రవాహం పెరిగే అవకాశం ఉందని పశువుల కాపరులు గొర్ల కాపరులు మానేరు పరివాహక ప్రాంతానికి వెళ్లొద్దని అధికారులు తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల రాజయ్య పటేల్



**జమ్మికుంట, సెప్టెంబర్ 12 (నినాదం):**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జమ్మికుంట పట్టణానికి చెందిన ఆకుల రాజయ్య పటేల్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తమరావు పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల ఐక్యత కోసం సంఘ ప్రతిష్ట కోసం కృషి చేయాలని రాజకీయాలకు అతీతంగా తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రయత్నం చేయాలని అప్పుడే మనం ఆర్థికంగా, రాజకీయంగా బలపడతామని పుట్టం పురుషోత్తమరావు అన్నారు. అనంతరం ఆకుల రాజయ్య పటేల్ మాట్లా డుతూ, తనపై నమ్మకంతో తనకు అవకాశం కల్పించిన మున్నూరు కాపు కుల బాంధవులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కొరకు తన వంతు ప్రయత్నం చేస్తానని అందర్నీ కలుపు కొని సంఘం అభివృద్ధికి పాటు పడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పర్వతం సతీష్ పటేల్, కోశాధికారి కంచి సత్యనారాయణ పటేల్, హుజూరాబాద్ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్ పటేల్, కొలకాని రాజు పటేల్, ఆకుల పోచయ్య పటేల్, పొన్నగంటి రవి పిజెఆర్ పటేల్, ఆకుల తిరుపతి పటేల్ తదితరులు పాల్గొన్నారు

## అల్ఫోర్స్ విద్యార్థి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక

**కరీంనగర్, సెప్టెంబర్ 12(నినాదం):** విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనడానికి వనరులను కల్పించి విజయ పదాన పయనించేటట్టు ప్రోత్సాహాన్ని అందించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినట్టు విద్యార్థిని అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు, ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుందని చెప్పడంలో ఎటువంటి సంశయం లేదని తెలుపుతూ ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనటకై ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వివిధ స్థాయిలలో నిర్వహింప బడినటువంటి వివిధ పోటీలలో పాల్గొని పోరాటపటిమను ప్రదర్శించాలని సూచించారు.క్రీడల ద్వారా విద్యార్థులకు




ముఖ్యంగా మానసిక శారీరక లాభాలు జరుగుతాయని వీటిని పరిగణలోకి తీసుకొని ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలో నిర్వహింపబడుతున్నటువంటి వివిధ పోటీలలో పాల్గొని సత్తా చాటాలని సూచించారు.. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ నిర్వహించినటువంటి జిల్లా స్థాయి అండర్ 12 బాలికల విభాగంలో పాఠశాల చెందినటువంటి ఎం. ఈశానా, 6వ తరగతి అత్యుత్తమ ప్రతిభ కనబరచడమే కాకుండా మూడో స్థానాన్ని కైవసం చేసుకుని త్వరలో హైదరాబాద్ నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా హర్షదాయకమని తెలుపుతూ, రాష్ట్రస్థాయిలోనూ ఘన విజయాలను నమోదు చేసి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్**

**ముగిసిన ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు**

**క్రీడాకారులకు బహుమతి అందించిన మండల విద్యాధికారి**

**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్న 69వ ఎస్ జి ఎఫ్ పోటీలు మూడు రోజులు ఉత్సాహంగా కొనసాగాయి. శుక్రవారం రోజున ఎస్ జి ఎఫ్ క్లోజింగ్ సెర్మనీ నిర్వహించారు. ఎంఈఓ హేమలత ఆధ్వర్యంలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ రామకృష్ణగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం , మానసిక ఉల్లాసం, విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ పాఠశాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్య దయ, సెయింట్ థామస్,లోటస్ పాండ్, జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి, బాయ్స్ హై స్కూల్ , జడ్.పి.హెచ్.ఎస్ వావిలాల, సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 14 విభాగంలో వాలీబాల్ మొదటి స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి, రెండో స్థానంలో సెయింట్ థామస్, అండర్ 17




వాలీబాల్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ మొదటి స్థానం, రెండవ స్థానంలో సోషల్ వెల్ఫేర్, అండర్ 14, 17 ఖో ఖో లో మొదటి స్థానంలో సోషల్ వెల్ఫేర్, రెండో స్థానంలో జడ్పీహెచ్ఎస్ కోరపల్లి విద్యార్థులు నిలిచారు, అండర్ 14 కబడ్డీ మొదటి స్థానంలో సెయింట్ థామస్, రెండవ స్థానంలో సోషల్ వెల్ఫేర్, అండర్ 17 కబడ్డీ మొదటి స్థానంలో విద్యోదయ, రెండో స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కొరపల్లి నిలిచాయి.గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్టు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పిడి శ్రీనివాస్, ప్రేమలత, రేణుక, వివిధ పాఠశాల పీటీలు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో హుజురాబాద్ అతలాకుతలం

**నీట మునిగిన పలు కాలనీలు**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ప్రణవ్**

**ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోండి**

**అధికారులను ఆదేశించిన నియోజకవర్గ ఇన్‌చార్జ్**



**జమ్మికుంట, నెంబర్ 13 (నినాదం):**గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హుజూరాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో వర్షం నీరు చేరి వరద నీరు ఇండ్ల లోకి రావడంతో పట్టణంలోని పలు కాలనీల ప్రజలు ఆందోళనకు గురయ్యారు. దీనితో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు పట్టణంలో వరద నీరు ఇళ్లలోకి చేరిన కాలనీలను శుక్రవారం అనంతరం కాలనీ ప్రజల సమస్యలను పరిస్థితిని చూసి చలించిపోయిన ప్రణవ్ వెంటనే అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నీట మునిగిన కాలనీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని, త్వరలోనే హుజూరాబాద్ నాలాలపై బ్లూ ప్రింట్ తయారు చేసి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.శుక్రవారం ఉదయం గాంధీ నగర్, బుడగ జంగాల కాలనీ,మామిండ్ల వాడ,గ్యాస్ గోదాం ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులతో కలిసి .ప్రాంతాల్లో పర్యటిస్తున్న క్రమంలో పలువురు వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రణవ్ దృష్టికి తీసుకురాగా, వాటిని అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని,వరద సమస్యపై శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలను సిద్ధం చేసేలా కలెక్టర్ తో మాట్లాడామని అన్నారు.గురువారం రాత్రి నుండే అధికారులకు సూచనలు చేశామని ముందస్తు చర్యలో భాగంగా ఓ ఫంక్షన్ హాల్ లో లోతట్టు ప్రాంతాలవారిని తరలించే విధంగా సమాయత్తం చేసేలా అధికారులను ,కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వ్యక్తిగత కక్షల తోనే కిరాణా షాపులపై అధికారులకు ఫిర్యాదు..?

**ఫిర్యాదు చేసిన వారి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వ్యాపారులు**

**ఇది మంచి సంస్కృతి కాదు అంటున్న షాప్ యజమానులు**

**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం) :**జమ్మికుంట పట్టణంలో గురువారం రెండు కిరాణా షాపులపై సేల్స్ టాక్స్ అధికారులు తనిఖీలు నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రంగా పేరు పొందిన జమ్మికుంటలో గత కొద్ది సంవత్సరాలుగా వ్యాపారులు ప్రశాంతంగా తమ వ్యాపారాన్ని చేసుకుంటున్నారు. కానీ వ్యక్తిగత కక్షలను మనసులో పెట్టుకొని కొంతమంది కావాలని అధికారులకు తప్పుడు ఫిర్యాదులు అందిస్తూ షాపులపై తనిఖీలు చేసే విధంగా ప్రేరేపించడం సిగ్గుమాలిన చర్య అని వ్యాపారులు అంటున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కొంతమంది వ్యాపారులు బహిరంగంగానే తమ ఆవేదనను నినాదం తో వెల్లబోసుకున్నారు. ఒకప్పుడు కిరాణం షాపు నిర్వహిస్తే మంచి లాభాలు ఉండవని ప్రస్తుతం ఈ పోటీ ప్రపంచంలో షాపు నిర్వహణ కష్టతరంగా మారిందని లక్షలాది రూపాయల అడ్వాన్సులు చెల్లించి వేలాది రూపాయల కిరాయిలతో ఇండ్లు అద్దెకు తీసుకొని వ్యాపారం చేస్తే దివాలా తీసే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లు రావడం మరోవైపు గ్రామీణ ప్రాంతాలకు వాహనాల ద్వారా నిత్యవసర సరుకులను తీసుకువెళ్లి వ్యాపారం చేస్తున్నారని ఇలాంటి సమయంలో సేల్స్ టాక్స్ అధికారులకు తప్పుడు సమాచారం అందించి ఇబ్బందులకు గురి చేయడం పద్ధతి కాదని అంటున్నారు. సమస్యలుంటే మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి కాని లేదా వ్యాపారాల మీద దెబ్బతీయడం సరైన పద్ధతి కాదని ఇలాంటి వారికి త్వరలోనే బుద్ధి చెబుతామని వారు అంటున్నారు. గతంలో కూడా ఇలాంటి ఫిర్యాదులు చేసి ఎంతోమందిని భయభ్రాంతులకు గురిచేసిన వ్యక్తులకు కచ్చితంగా సమయం చూసి గుణపాఠం చెబుతామని పలువురు వ్యాపారులు బహిరంగంగానే అంటున్నారు. ఒకప్పుడు ఆర్యవైశ్యులు అంటే ఎదుటివారికి సహాయం చేస్తే మంచి మనసున్న వారని ప్రజలు ఏ కష్టాల్లో ఉన్న స్పందించే గుణం ఒక



ఆర్యవైశ్యులకే ఉందని తెలిసిన విషయమే. అలాంటి ఆర్యవైశ్యుల్లో ఐకమత్యం లేకపోవడం, మరి కొంతమంది ఇలాంటి పనులు చేస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని ఇది వారి నీచ సంస్కృతికి నిదర్శనమని అభిప్రాయపడుతున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి షాపులు పెడితే కనీసం కిరాయిలు కూడా కట్టలేని పరిస్థితికి వ్యాపారస్తులు ఉన్నారని ఎప్పటికైనా ఇలాంటి దిక్కుమాలిన చర్యలు చేయకుండా ప్రవర్తిస్తే బాగుంటుందని వ్యాపారస్తులు కోరుకుంటున్నారు.

## నకిలీ క్రిప్టో కరెన్సీ కేసులో మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ అరెస్ట్

**రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి**

**కరీంనగర్, సెప్టెంబర్ 12(నినాదం) :** కరీంనగర్: క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని నమ్మబలికి ప్రజలను మోసం చేసిన ప్రధాన నిందితులలో ఒకరైన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ ఆలం, కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ అరెస్ట్ జరిగింది.ఈ కేసు వివరాల్లోకి వెళితే, తీగలగుట్టపల్లికి చెందిన నున్సావత్ భాస్కర్ అనే వ్యక్తి సెప్టెంబర్ 11, 2025న కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోతిరాంపూర్ కు చెందిన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ తనకు పరిచయస్తుడని, అతను 'మెటా ఫండ్ క్రిప్టో' అనే స్కీమ్‌లో పెట్టుబడి పెట్టమని తనను ఆశ చూపించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ స్కీమ్‌లో ?50 లక్షలు పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని సతీష్




నమ్మబలికాడు. సతీష్ మాటలు నమ్మి, భాస్కర్ గత (2024)సంవత్సరం జూన్ నెలలో ?15 లక్షలను సతీష్‌కు ఇచ్చారు. అంతేకాకుండా, మరింత మందిని ఈ పథకంలో చేరిస్తే ఎక్కువ లాభాలు వస్తాయని సతీష్ చెప్పడంతో, భాస్కర్ తన పరిచయస్తులైన మరో 17 మందిని కూడా ఈ స్కీమ్‌లో చేర్చారు. ఆ 17 మంది ద్వారా గత 2024 సంవత్సరం జూన్ నెలలో సతీష్ మొత్తం 1.20 కోట్లు వసూలు చేశాడు. ఈ మొత్తానికి మూడు నెలల్లో మూడింతలు లాభాలు ఇస్తానని వారికి హామీ ఇచ్చాడు. అయితే, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు తమ ఫిర్యాదులో తెలిపారు. సతీష్ ను అడిగినప్పుడు డబ్బులు ఇవ్వకుండా బెదిరించాడని బాధితులు ఆరోపించారు. దీనిపై కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, సీసీఎస్ సీఐ ప్రకాష్ గౌడ్, రూరల్ ఎస్ఐలు నరేష్, తిరుపతి మరియు సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్ట్ చేశారు. సతీష్ వద్ద నుంచి ఒక ఐపాడ్, రెండు మొబైల్ ఫోన్లు, మరియు కొన్ని బ్యాంక్ అకౌంట్ వివరాలను స్వాధీనం చేసుకున్నారు.సతీష్‌ను కోర్టుకు, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి చెప్పారు. కేసును త్వరగా చేధించి నిందితుడిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# అక్రమ డిప్యూటేషన్‌లను రద్దు చేయాలి

**డిప్యూటేషన్‌లను ప్రోత్సహిస్తున్న డిఈఓ సస్పెండ్ చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఇటీవల చేపట్టిన వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో అక్రమ డిప్యూటేషన్స్ రద్దు చేయాలనీ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2024 లో విద్యాశాఖ డైరెక్టరేట్ మార్గదర్శకాలను అనుసరించి ఏ ఒక్క టీచర్ ను కూడా జిల్లా విద్యాశాఖలో నియమించరాదనీ స్పష్టమైన ఆదేశాలు ఉన్నా, ఆ మార్గదర్శకాలను డిఇఓ యం. రాజేందర్ తుంగలో తొక్కి విద్యాశాఖ కార్యాలయంలో సీఎంఓ, ఏఎంఓ,జీసీడీఓ, డీసీఈబీ డిప్యూటీ సెక్రటరీ లతో పాటు ఏసీజీఈ, అసిస్టెంట్ సెక్రటరీ లను నియమించారని పేర్కొన్నారు. ఈ పోస్టులో నియమించాలంటే ఎస్ఎస్ఏ నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులనీ, అదికూడా మూడు సంవత్సరాల వరకే పరిమితి ఉంటుందని, కానీ వీరు ఒక్కొక్కరు నాలుగు సంవత్సరాల నుండి పని చేస్తున్నారని తెలిపారు. అదేవిదంగా ఇటీవల జరిగిన వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో లోపాయికారి ఒప్పందంతో మహాముత్తారం మండలం కొర్లకుంట ఎంపీయూపీఎస్ నుండి స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) టీచర్ ను జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఉంటున్నారని తెలిపారు. వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో 2024 మార్గదర్శకాలకు విరుద్ధంగా మల్హర్ మండలం యూపీఎస్ కొండంపేట నుండి ఒక టీచర్ ను కాటారం మండలం ఎంపీపీఎస్ మేడిపల్లి కి అడ్జెస్ట్ చేశారని, అలాగే ఎంపీపీఎస్ మేడిపల్లి నుండి ఒక టీచర్ ను మళ్ళీ మల్హర్ మండలం ఎంపీపీఎస్ తాడిచెర్ల ఎస్సి కాలనీకి అడ్జెస్ట్ చేశారని ఇలా మహాముత్తారం, మల్హర్ మండలాల్లో ఇంకా ఉపాధ్యాయులు అవసరం ఉన్న ఈ రెండు మండలాలు దాటి టీచర్స్ పంపించడంలో ఆంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. ఒక టీచర్ ను అడ్జస్ట్మెంట్ చేయాలంటే దగ్గరలో గల స్కూల్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అలా లేకపోతే దూరప్రాంతాలకు అడ్జెస్ట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కాటారం మండలం ఎంపీయూపీఎస్ అంకుసాపూర్కు తొమ్మిది టీచర్ పోస్టులు మంజూరు కాగా అందులో ఎనిమిది మంది టీచర్ లు జాయిన్ అయ్యారని, కానీ ఇటీవల జరిగిన ప్రమోషన్ లో ఈ పాఠశాలకు ఇంగ్లీష్ టీచర్ ను నియమించలేదన్నారు, పైగా ఈ పాఠశాలలో పని చేస్తున్న హిందీ స్కూల్ అసిస్టెంట్ ను డిప్యూటేషన్ పేరు తో మల్హర్ మండలం రుద్రారం హైస్కూల్ కు అడ్జెస్ట్ చేశారన్నారు. యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్, ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కరీంనగర్ ఉమ్మడి జిల్లా కో-కన్వీనర్ అయితు బాపు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, ఆదివాసీ మహిళా నాయకురాలు రాజమణి, పాల్గొన్నారు.

## విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి




**సుల్తానాబాద్, సెప్టెంబర్ 12 (నినాదం):** పాఠశాలచదువుల నుండివిద్యార్థులకు అన్ని రం గాల్లో ప్రోత్సహించేందుకే మాస్ ఎలక్షన్ ప్రక్రియ ని ర్వహించామని ప్రిన్సిపాల్ డా. గోల్డిబల్బీర్ కౌర్ అ న్నారు. సుల్తానాబాద్ మండలంగర్రెపల్లి గ్రామంలో ని మోడల్ స్కూల్ లో శుక్రవారం మాస్ ఎలక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లా డుతూ,విద్యార్థులలో భారత ఎన్నికల విధానం ప ట్ల అవగాహన కల్పించడానికి, విద్యార్థులలో నా యకత్వ లక్షణాలు పెంపొందించడానికి, సమర్థ వంతమైన పాఠశాల నిర్వహణ కోసం విద్యార్థి నా యకులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కా ర్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కొండయ్య, రవీందర్, శ్రీనివాస్, అనిల్, సంధ్య ఉపాధ్యాయ, ఉపాధ్యా యునీలు పాల్గొన్నారు.

# నిర్దేశిత సమయానికి పనులు పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే బాలు నాయక్**



**చింతపల్లి, సెప్టెంబర్ 12 (నినాదం)** శివన్న గూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం పునరావాస కాలనీలో పనులు నాణ్యతతో చేపట్టడంతో పాటు నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తి చేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆర్ అండ్ ఆర్. కింద నర్సిరెడ్డి గూడెం భూ నిర్వాసితులకు 11 కోట్ల 35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీతో కలిసి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిదంగా హరిజనా పురం గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాన్ని ఆయన మాట్లాడుతూ నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎన్నో ప్రయాసలకోర్చి ఏర్పాటు చేస్తున్నామని, కాలనీలో అన్ని సౌకర్యాలను సకాలంలో కల్పించాలని, ముఖ్యంగా ట్రాన్స్కో అధికారులతో ఇదివరకే 69 లక్షల రూపాయలు డిపాజిట్ చేసినందున పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ పనులకు సంబంధించి అంచనాలను త్వరగా పూర్తిచేసి పనులను ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్య పరిష్కారం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కాలనీలో నిర్వాసితులకు మెరుగైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వీధి దీపాల ఏర్పాటుతోపాటు సంబంధిత గ్రామ పంచాయతీ ద్వారా బిల్లుల చెల్లింపు పై దృష్టి సారించాలని ,సివిల్ పనులు అన్నింటిని నాణ్యతతో నిర్మించాలని, సరైన సమయంలో పనులు పూర్తిచేసి అప్పగించాలన్నారు. సుమారు 257 మంది నిర్వాసితులకు ఈ కాలనీలో ఇప్పటివరకు ప్లాట్లు కేటాయించడం జరిగిందని, తక్కిన 37 మందికి కూడా త్వర లోనే ప్లాట్లు కేటాయిస్తామని, ఇవన్నీ పూర్తి పారదర్శకతతో, లక్కీ డ్రా ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. కాగా శివన్న గూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ముంపు గ్రామాలలో నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకపల్లి, వెంకపల్లి తండాలు ఉన్నాయి. సుమారు 289 మంది నిర్వాసితులకు ప్లాట్లతో పాటు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి ఇవ్వాల్సి ఉంది. ఇందులో భాగంగా చింతపల్లి వద్ద 154 సర్వే నెంబర్ లో సుమారు 28.22 ఎకరాల్లో పునరావాసకాలనీని నిర్మించడం జరుగుతున్నదని ఇందులో భాగంగా ముందుగా 257 మందికి మొదటి విడతన ప్లాట్లు కేటాయించగా, మరో 37 మందికిప్లాట్లు కేటాయించాల్సి ఉందన్నారు. పునరావాస పనులలో భాగంగా విద్యుత్తు ,తాగునీరు, ట్యాంకుల నిర్మాణం, హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ సెంటర్లు, బోర్ వెల్స్ ఏర్పాటు, ఇరిగేషన్ శాఖ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సైడ్ డ్రైన్ల నిర్మాణం, అంతర్గత రహదారులు, అంగన్వాడి కేంద్రం, చౌక ధర దుకాణాల షాపులు, సిసి రోడ్ల నిర్మాణం వంటివి చేపట్టనున్నారు. మొదటి విడతన అంతర్గత రహదారులు, సైడ్ డ్రైన్లు,సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను కనుక్కున్నారు. ఈ సందర్భంగా వారికి చాక్లెట్లను పంపిణీ చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి దేవరకొండ నియోజకవర్గంలో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలం పై చర్చించడమే కాకుండా, దేవరకొండలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ,ఎంపీడీవో సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, జిల్లా అధికార ప్రతినిధి పాల్గొన్నారు.

# మానేరు వరదలో చిక్కుకున్న కూలీలు

**సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన పోలీసులు**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామంలో మానేరు వాగులో ఇసుక నింపడానికి వెళ్లిన ఏడుగురు కూలీలు, 9 ట్రాక్టర్లు అకస్మాత్తుగా ఎగువ నుంచి వచ్చిన వరద మధ్యలో చిక్కుకుపోయారు. మానేరు వరదలోకూలీలు చిక్కుకున్నారనే సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి గ్రామస్తుల సహాయంతో వరదలో చిక్కుకున్న ఏడుగురు వ్యక్తులను తాడు సహాయంతో బయటికి తీసుకువచ్చారు. వరద ఉధృతి పెరుగుతున్న కూడా ప్రాణాలను లెక్కచేయకుండా రోప్ సహాయంతో ఏడుగురు కూలీలు చిక్కుకున్న స్థలంలోకి వెళ్లి వారిని కాపాడిన పీసీ మహేందర్ , హెచ్‌సీ సతీష్ లను భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ ఆర్.రవి, చిట్యాల సీఐ డి.మల్లేశ్ లు శాలువతో సత్కరించి అభినందించారు. ఈ రెస్క్యూ ఆపరేషన్ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఆదేశాలతో వేగంగా చేపట్టిన డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేశ్, ఎస్ఐలు సుధాకర్, శ్రవణ్ లను, సిబ్బంది రమేష్ ,సందీప్ లను గర్మిళ్ళపల్లి గ్రామస్తులు, సురక్షితంగా బయటపడ్డ కూలీలు కృతజ్ఞతలు తెలిపారు.

## షేక్ జావేద్ డాక్టరేట్ పొందటం అభినందనీయం

**-మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు**



**మిర్యాలగూడ సెప్టెంబర్12 (నినాదం):** సామాజిక వాస్తవికతపై డాక్టరేట్ పొందిన షేక్ జావేదును సన్మానించిన మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు శుక్రవారం సన్మానించారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో వేములపల్లి గ్రామ వాస్తవ్యులు షేక్ జావిద్ (ఓరియంటల్ తెలుగు విభాగం) ఉస్మానియా యూనివర్సిటీ నందు పిహెచ్డి తెలుగులో ముస్లింవాద సాహిత్యం సామాజిక వాస్తవికత అనే అంశంపై డాక్టర్ కే. చంద్రశేఖర రావు స్వీయ పర్యవేక్షణలో పీహెచ్డీ గర్వించదగ్గ విషయం అన్నారు . ఉస్మానియా యూనివర్సిటీ గత నెల 28వ తారీకు నాడు పీహెచ్డీ పూర్తి అయిన సమాచారాన్ని యూనివర్సిటీ వారు ప్రకటించారు.. నిన్న అనగా సెప్టెంబర్ 11,2025 నాడు ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి పీహెచ్డీ పట్టా అందుకున్నారు.. తన కార్యాలయంలో అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, చిర్ర మల్లయ్య యాదవ్, కట్ట మల్లేష్ గౌడ్, దైద జాన్సన్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, పవన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..


## గవర్నర్ పర్యటన దృష్ట్యా ప్రజావాణి రద్దు

**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్12( నినాదం) :** రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదీత్య భవన్లో జిల్లా అధికారులతో నిర్వహిస్తున్న సమీక్ష సందర్భంగా ఈ నెల 15 సోమ వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు సమర్పించేందుకు ఎవరు జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు .వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా ఉంటుందని ఆమె పేర్కొన్నరు.

## విద్యార్థులకు అవగాహన



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 12 (నినాదం):** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శుక్రవారం కంప్యూటర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ జె .నాగరాజు కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేశులు తో కలిసి విద్యార్థులకు ఆత్మహత్యల నివారణ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, అధ్యాపకులు శరత్ ,అశోక్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారాలపై నిరంతరం నిఘా

**- కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి**



**కోదాడ, సెప్టెంబర్ 12(నినాదం):** కోదాడ సబ్ డివిజన్ పరిధిలోని కోదాడ హుజూర్నగర్ రెండు నియోజ కవర్గాల్లో ఎవరైనా అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పట్ట ణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ బోర్డర్ నుండి అక్రమంగా ఇసుక లారీలో కానీ ట్రాక్టర్లలో గాని తరలిస్తే వాహనాలను సీజ్ చేసి నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కింద కేసులు నమోదు చేస్తామన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేసిన, పేకాట ఆడిన, పశువుల అక్రమ రవాణా వంటి వాటిపై ఉక్కు పాదం మోపుతమన్నారు. అక్రమ వ్యాపారాలపై గట్టి నిఘా

# ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు యూరియా!

**కేవైసీ చేయకుండానే విక్రయాలు**

**తమ అనాయులకే యూరియా బస్తాలు**

**అన్ని అధికారుల కనుసన్నల్లోనే**



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 13 (నినాదం):** అదును దాటాక యూరియా ఇచ్చి ఏమి లాభమని రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజుల తరబడి యూరి యా కోసం తిరిగినప్పటికీ ఒక బస్తా దొరకడం తెలియదని రాలేదని ఆవేదన చెందు తున్న తరుణంలో ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు ప్రభుత్వం కేటాయించగా ఇదే అదునుగా భావించి ఎరువుల దుకాణదారులు తమకు ఇష్టం వచ్చినట్లు తమ ఖాతాదారులకు మాత్రమే ఇస్తున్నారని పలువురు రైతులు వాపోతు న్నారు. కేవైసీ చేయాల్సిన నిబంధనలు ఉన్నప్ప టికీ ప్రభుత్వం కేటాయించిన యూ రియాను బడా రైతులకు మాత్రమే ఇస్తూ సన్నా చిన్నకారు రైతుల ఆధార్ కార్డులను పక్కనపెట్టి కేవైసీ చేయకుండానే బడా రైతులకు యూరియాని ఇస్తూ అటు తరు వాత వారి ఇండ్లలోకి పోయి కేవైసీ చేసుకున్నట్లు సమాచారం షాపుల వద్ద సన్నా చిన్నకారు రైతులు పడిగాపులు కావాల్సిన దుస్థితి ఏర్పడింది. పర్యవేక్షించాల్సిన వ్యవసాయ అధికారులు యూరియా ఇచ్చాం మాకేం సంబంధంలే అన్నట్లే ఉన్నారని రైతులు అంటున్నారు. సొసైటీల, రైతు వేదికల ద్వారా నైతేనే సన్నచిన్నకారు రైతులకు యూరియా అందుతుందని పలు రైతులు అంటున్నారు.

**కేవైసీ చేయకుంటే షాపుల లైసెన్సులు రద్దు చేస్తాం**

ఇన్చార్జి ఏ డి ఏ, ఏవో, సైదా నాయక్, ఎరువుల దుకాణదారులు యూరియాను విక్రయిం చేటప్పుడు తప్పనిసరిగా కేవైసీ యూరియాను విక్రయించాలని కేవైసీ చేయకుండా యూరియాను విక్రయించిన ట్లయితే ఎరువుల దుకాణాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు 530 కింటాలు, పిఏసిఎస్ సెంటర్లకు 470 క్వింటాళ్ల యూరియాను ఇచ్చామని తెలిపారు. యూరియా కోసం ఆందో ళన చెందుద్దని సరిపడా చేస్తామన్నారు.

## సామాజికవేత బ్లడ్ డోనర్ బాబానాయక్ 29వ సారి రక్తదానం



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 12 ( నినాదం ):** గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామానికి చెందిన సామాజిక వేత్త ప్రముఖ ప్రఖ్యాత బ్లడ్ డోనర్ గుగులోతు బాబా నాయక్ ఈరోజు గారకుంట తండా గ్రామానికి చెందిన ధరావత్ నాగేశ్వరావు అనే వ్యక్తికి ఓపెన్ హార్ట్ సర్జరీ కారణంగా బి నెగిటివ్ బ్లడ్ గ్రూప్ 29వ సారి రక్తదానం చేశారు ఆపదలో ఎవరున్నా కూడా రక్తదానం ప్లేట్ లైట్స్ అన్నదానం అనే కార్యక్రమాలు తరచూ చేయటం మా బాధ్యత అని అన్నారు ఇతరులకు రక్తం ఇవ్వడమే కాకుండా ఈరోజు మా గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ధరావత్ నాగేశ్వరావు అనే వ్యక్తికి బ్లడ్ ఇవ్వడం నాకు నా కుటుంబానికి చాలా ఆనందం వ్యక్తం అయిందని ఆపదలో ఎవరు వచ్చినా కూడా పేద ధనిక కుల మతం అనే భేదం లేకుండా తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు చేస్తున్నానని పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ నాకున్న సమయాన్ని సేవా కార్యక్రమంలో కేటాయిస్తున్నానని వారు అన్నారు.

## రేషన్ నిర్వహణ చేతకాకపోతే రాజీనామా చేయండి

**-అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు : రఘునందన్**



**మునుగోడు సెప్టెంబర్ 12 (నినాదం) :** ప్రతినెల రేషన్ సర్కులను సక్రమంగా లబ్ధిదారులకు సరఫరా చేయకుండా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పబోవని, రేషన్ డీలర్లు సరైన నిర్వహణ చేతకాకపోతే వెంటనే రాజీనామా చేయాలని, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ మాచన రఘునందన్ హెచ్చరించారు. మునుగోడు నియోజకవర్గం. మర్రిగూడ మండల కేంద్రంలో, శుక్రవారం రాష్ట్ర విజిలెన్స్ బృందంతో కలిసి రేషన్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు డీలర్లు రేషన్ ఇవ్వడానికి బదులుగా డబ్బులు ఇచ్చి, బియ్యం కొనుగోలు చేస్తున్నారని, అలాంటి డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు. సమయపాలన ప్రకారం బియ్యం అందించాలని, దుర్వినియోగానికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట విజిలెన్స్ అధికారులు యాదయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి తహసీల్దార్‌ను సత్కరించిన గ్రామ పరిపాలన అధికారులు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 12 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఇటీవల నియమితులైన గ్రామ పరిపాలన అధికారులు శుక్రవారం తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తహసిల్దార్ అధికారికంగా తన విధులను స్వీకరించారు. తహసిల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ గ్రామ పరిపాలన అధికారులు ప్రజలకు సత్వర సేవలు అందించడంలో ముందుండాలని సూచించారు. ప్రతి గ్రామంలో పారదర్శక పరిపాలన అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ ప్రభుత్వ పథకాల అమలు హరితహారం శుభ్రత కార్యక్రమాలు రికార్డుల సంరక్షణ వంటి అంశాలలో చురుకుగా పనిచేయాలని సూచించారు. మొత్తం 29 గ్రామ పంచాయతీలలో కొత్తగా నియమితులైన అధికారులు బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ప్రజలు కూడా వీరి నియామకాన్ని స్వాగతిస్తూ గ్రామాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## చర్చిపై దాడిని ఖండిస్తున్నాం

**మహాదేవపూర్. సెప్టెంబర్ 12, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో చర్చి పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడం పట్ల ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ తీవ్రంగా ఖండించారు. చర్చి పై అర్థ రాత్రి దాడి చేసిన దుండగులను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశం అనీ అన్ని మతాలవారు కులాల వారు ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా జీవించే హక్కు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించారని ప్రార్థన మందిరాల్లో శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీయాలని చూసే వారికి సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఇలాంటి ఘటనలో పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల సదానందం, ఉపాధ్యక్షులు చింతకుంట రామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడిని విజయవంతం చేయండి



**మహాదేవపూర్, సెప్టెంబర్ 12,(నినాదం):** ఈ నెల 15 న నిర్వహించనున్న తహసీల్దార్ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలనీ ఏమార్పిస్, ఏమేస్పి నాయకులు డిమాండ్ చేశారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ విహెచ్ పేస్ ఎంఎస్ పి అనుబంధ సంఘాల మండల కమిటీ సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా మడిపల్లి శ్యాంబాబు మాదిగ అంబాల చంద్రమౌళి మాదిగలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాటి వేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిలదీయడానికి ఈనెల 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడించాలని డిమాండ్ చేశారు .మహాదేవపూర్ మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల నుండి వికలాంగులు వృద్ధులు వితంతులు బీడీ గీత నేత నూతన పెన్షన్ దరులందరూ పెద్ద ఎత్తున ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు వీరగంట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్‌ను సన్మానించిన చెన్నయ్య



**చింతపల్లి, సెప్టెంబర్ 12 (నినాదం):** దేవరకొండ నియోజకవర్గం లో ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మార్నింగ్ వాక్ విత్ పీపుల్ అనే కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు న్యాయవాది బావండ్లపల్లి చెన్నయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి లను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం గొప్ప కార్యక్రమంగా పేర్కొంటూ ప్రజల వద్దకు పాలన అనే దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి పథకాలను ప్రశంసిస్తూ ఎమ్మెల్యే బాలు నాయక్,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు శ్రీకారం చుడుతున్నారని కొనియాడారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## దేవీ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**-బిఆర్ ఎస్ జిల్లా నాయకులు మోత్కూరి సందీప్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 ( నినాదం) :** దేవి నవరాత్రి ఉత్సవాలలో విజయవంతం చేయాలని టిఆర్ఎస్ జిల్లా నాయకులు మోత్కూరు సందీప్ అన్నారు. శనివారం పట్టణంలోని 22వ వార్డు లో 19 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజ నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుంట కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గొబ్బిళ్ళ కరుణాకర్ ,కమిటీ సభ్యులు సతీష్ ,వీరేష్, మహేష్, సాయి, వార్డు మహిళలు పాల్గొన్నారు.

## రోబో ఇసుకతో సిసి రోడ్డు



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 12 (నినాదం న్యూస్):** రోబో ఇసుకతో సిసి రోడ్డు నిర్మాణాన్ని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామంలో నిర్మాణం చేపట్టారు. రోబో ఇసుకను (తయారీ)ఇసుక అని కూడా పిలుస్తుంటారు. గ్రానైట్ శిలలతో రోబో ఇసుకను తయారు చేస్తుంటారు. ఇసుక రేట్లతో పోలిస్తే దీని ధర ఎంతో తక్కువ,మరిపెడ మండలంలో ఆకేరు, పాలేరు వాగు నుండి ఇసుక లభిస్తున్న రోబో ఇసుకను సీసీ రోడ్డు నిర్మాణానికి ఎందుకు వాడుతున్నారో అర్థం కాని ప్రశ్నగా మారింది.! రోబో ఇసుకతో సీసీ రోడ్డు నిర్మించినప్పుడు సమెంటు తక్కువగా కలిపే అవకాశం ఉంటుంది. రోబో ఇసుకతో రోడ్డు నిర్మాణం ఎలా చేయాలో ఇంకా పరిశోధన దశలో ఉన్నట్టు సమాచారం, దీనిపై అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది..

## స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలిచేందుకు కృషి చేయాలి

### పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి

### బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 12 (నినాదం):** స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలి పించేందుకు బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని మున్సిపల్ 15వ వార్డులో మిట్ట పల్లి ప్రవీణ్ కుమార్ ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయాన్ని స్థానిక నేతల తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చే సిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాం గ్రెస్ అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కా లంలోనే పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజల్లో వి శ్వాసం కోల్పోయిందని అని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉండాలని కార్యకర్తల కు పిలుపు నిచ్చారు. బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయిందని కుటుంబతగా దాలతోనే ప్రస్తుతం ఆ పార్టీ నేతలు కొట్టుమిట్టా డుతున్నారని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ తీ సుకు వస్తామని పలుకుతున్నారే తప్ప ఆమోదం పొందింది లేదని ఆరోపించారు. రామగుండం ఎ రువుల కర్మాగారం సాంకేతిక లోపాలతో ఆగిపో యి ఉత్పత్తి జరగడం లేదని త్వరలోనే పూర్తిస్థా యిలో వినియోగం లోకి తెచ్చి నాలుగైదు రోజుల లోనే రైతులకు యూరియా అందించే విధంగా కృ షి చేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అ ధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, పార్టీ శ్రేణులు మీసా అర్జున్ రావు, చింతల లింగారెడ్డి, కడారి అశోక్ రావు, చౌదరి మహేందర్ యాదవ్, కందుల శ్రీని వాస్, కోట నాగేశ్వర్, కామణి రాజేంద్రప్రసాద్, శాతరాజు రమేష్, ఎల్లంకి రాజు, గుడ్ల వెంకటేష్, కొమ్ము చిన్న తిరుపతి యాదవ్, మాటూరి లతా, వేల్పుల భాగ్యలక్ష్మి, మెండే శంకర్, వేగోళం శ్రీని వాస్, లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## యురియా కోసం తప్పని తిప్పలు

### మహిళా రైతుకు చేతి వేళ్లకు తీవ్ర గాయాలు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 12 (నినాదం):** యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పట్లేదు సీజన్ దాటిపోవడంతో యూరియా కోసం ప్రధాని పాట పాడుతున్నారు. యూరియా కోసం లైన్లో నిలబడి చేతి సంఘటనవేలకు తీవ్ర గాయాలు ఆయన సంఘటన శుక్రవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో పిఎసిఎస్ దగ్గర ఇందుకుల గ్రామంలో చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన గామల్ల ఎల్లమ్మ భర్త వెంకన్న యూరియా కొరకు శు క్రవారం ఉదయం నుండే క్యూ లైన్ లో నిలబడడం జరిగింది అప్పటికే భారీ ఎత్తున రైతులు తరలి రావడంతో పి ఎస్ సి ఎస్ ప్రాంగణమంతా రైతులతో నిండిపోయింది దీన్ని గమనించిన పీ ఎస్ సి ఎస్ అధికారులు రైతులకు యూరియా ఇచ్చే క్రమంలో కార్యాలయకిటికీ దగ్గర చేతులు పెట్టి గట్టిగా పట్టుకొని ఉండడం దానితో అధికారులకు పాసుబుక్ ఆధార్ కార్డు చే క్రమంలో అధికారులు నిర్లక్ష్యంగా గట్టిగా కిటికీ కొట్టడంతో ఎల్లమ్మ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. దాంతో మహిళా రైతు అక్కడికక్కడే సమస్యలు పడిపోయింది. 108 వాహనంలో మహిళా రైతును సమీప ఆస్పత్రికి తీసుకుపోయి చేయించారు.

# ఏఐ ల్యాబ్‌తో ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య

### పోటీ ప్రపంచానికి విద్యార్థులు సిద్ధంగా ఉండాలి

### ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో డిజిటల్ క్లాసులు

### ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




**మంథని సెప్టెంబర్ 12( నినాదం):** ఏఐ ల్యాబ్ ద్వారా ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందుతుందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్, ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎల్ఎంఎస్ పుస్తకాల పంపిణీ, టీ ఫైబర్ ద్వారా గ్రామానికి ఏర్పాటు చేసిన సీసీటీవీ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ప్రతి ఇంటికి టి ఫైబర్ కనెక్షన్ అందించామన్నారు. హైదరాబాదులోని ప్రముఖ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మారుమూల ముత్తారం ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యం కల్పించేందుకు ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతికతను అలవాటు చేసుకుంటూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధంగా ఉండాలని చెప్పారు. మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాసలను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని అన్నారు. రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలని అన్నారు. మంథని లో ఉన్న ఫోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని ఆయన సూచించారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ లోని టీ ఫైబర్ ద్వారా హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ కు అనుసంధానమైన టెక్నాలజీని ప్రారంభించారు. అంతకు ముందు మండలంలోని దర్యాపూర్ వద్ద 2 కోట్ల 80 లక్షల, పోతారం వద్ద రెండు కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న సబ్ స్టేషన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ముత్తారం తాసిల్దార్ కార్యాలయంలో 18 మంది కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా ముత్తారం మండలంలోని పలు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల మరమత్తు కోసం రెండు కోట్ల 81 లక్షలతో చేపట్టిన పనులను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ గౌడ్, ఆర్డీవో సురేష్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, తహసిల్దార్, ఎంపిడిఓ, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు మళ్లించండి

### రోడ్డు విస్తరణకు భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం

### మంత్రి శ్రీధర్ బాబుకు వినతి



**మంథని సెప్టెంబర్ 12( నినాదం):** మంథని గోదారి తీరంపై నిర్మించ తలపెట్టిన పెద్దపల్లి జిల్లా మంచిర్యాల జిల్లాల అనుసంధానం చేసే వంతెన నిర్మాణ బైపాస్ రోడ్డును నూతనంగా వేరే చోట నుండి మళ్లిస్తున్నారని అలా కాకుండా ప్రస్తుతం ఉన్న రోడ్డు ద్వారానే బైపాస్ రోడ్డు మళ్లించాలని కోరుతూ రైతులు తమ భూములను స్వచ్ఛందంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి రైతులు వినతి పత్రం అందజేశారు. కొత్తగా నిర్మాణ తలపెట్టిన రోడ్డు ద్వారా ప్రజలకు రైతులకు రహదారి దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని అలా కాకుండా గోదావరి గౌతమేశ్వర ఆలయం పక్క నుండి దారి మళ్లించి ప్రస్తుతం ఉన్న రోడ్డు మార్గాన లింకు కలిపి మంథని బస్ డిపో వరకు తీసుకువస్తే ఇటు పట్టణానికి మెయిన్ రోడ్డు కు దగ్గర అవుతుందని ప్రజలకు వ్యాపారాస్తులకు శివ్వారం పొనూరు నుండి వచ్చే ప్రజలకు మంథని వ్యాపార సముదాయంతో పాటు రవాణా మెరుగయి ప్రతి ఒక్కటి అందుబాటులోకి వస్తాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి రైతులు ఉన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం కోశాధికారిగా రేణుక



**మంథని, సెప్టెంబర్ 12 (నినాదం):** పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం కోశాధికారిగా మంథని పట్టణానికి చెందిన రావికంటి రేణుక నియామకమయ్యారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా ఆర్య వైశ్యసంఘం ప్రధాన కార్యదర్శి లింగమూర్తి నియామకపు ఉత్తర్వులను శుక్రవారం జారీ చేశారు. గతంలో రేణుక సంఘానికి చేసిన సేవలను గుర్తించి వారి అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నలమాసు ప్రభాకర్ అనుమతితో జిల్లా మహిళా సంఘానికి సేవలందించడం కొరకు నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రావికంటి రేణుక మాట్లాడుతూ తన సేవలను గుర్తించి జిల్లా కోశాధికారిగా నియమించిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నలమాసు ప్రభాకర్ కు, నా నియామకానికి సహకరించిన ఆర్యవైశ్య సంఘం మంథని పట్టణ గౌరవాధ్యక్షుడు ఓల్లాల సత్యనారా యణ, నాయకుడు కొమురవెల్లి విజయ్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓల్లాల నాగరాజు పట్టణ ఉపాధ్య క్షుడు రాచర్ల నాగరాజు, మంథని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాల య అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు రాచర్ల తిరుమల లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య మహిళ సంఘం అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రేణుక పేర్కొన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం కోశాధికారిగా రావికంటి రేణుక ఎన్నికవ్వడం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## షీ టీమ్స్, సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 12 (నినాదం) :** ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు గరిడేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో షీటీమ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల పైన, పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై చలిగంటి నరేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు. బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్, ఓటిపి, వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దనీ, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీ పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. ఎవరైనా పాఠశాల పరిసర ప్రాంతాలలో గంజాయి విక్రయించిన సేకరించిన రవాణా చేసిన సరఫరా చేసిన పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని చెప్పారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టినతేదీలను, ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు.

## కరెంట్ షాక్‌తో గేదె మృతి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 12 (నినాదం):** కరెంట్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన సుల్తానాబాద్ కేంద్రంలోని రైసు మిల్లు సమీపంలో జరిగింది. శుక్ర వారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివ పల్లిగ్రామానికి చెందిన తాండ్ర సుమన్ అనే రైతు తన గేదెను రోజువారి మాదిరిగానే మే పేందుకు తోలుకు పోగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. గేద విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని బాధతో తెలి పారు. ప్రతిరోజు 10 లీటర్ల పాలు అమ్ముతూ కుటుంబాన్ని పోషిస్తున్నానని అన్నాడు. ఆర్థికంగా నష్టపోయిన తనను ప్రభుత్వం ఆర్థిక సాయం చే సి ఆదుకోవాలనీ కోరాడు.


## నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలి

### ఎంపీడీవో దివ్యదర్శన్ రావు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 12(నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిబంధన ప్రకారం 400 అడుగులు తగ్గకుండా 600 అడుగులు మించకుండా నిర్మాణం చేపట్టాలని సుల్తానాబాద్ ఎంపీ డీవో దివ్యదర్శనరావు లబ్ధిదా రులకు సూచించారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదా రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడు తూ, ఇండ్ల నిర్మాణం సత్వరమే ప్రారంభించి పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు స్టేజ్ వారిగా డబ్బులు జమచేయబడతాయని జరుపుతుం దని అన్నారు. ఈ నెలాఖరులోగా ప్రారంభం కానీ ఇల్లు రద్దు చేయబడతా యనిఅని చెప్పాడు. అలాగే మేస్త్రీలతో కూడా మాట్లాడి ఎక్కువ సంఖ్య లో ఇండ్లు గుత్త పట్టి ఇళ్ల నిర్మాణాన్ని ఆలస్యం చేయవద్దని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ము 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 అడుగులు మించకుండా పూర్తి చేసుకోవాలని, ఒ కవేళ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించుకున్నట్ల యితే ప్రభుత్వ చెల్లింపులు జరగవు అని అన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కాగజ్ నగర్ నినాదం :** కాగజ్ నగర్ పట్టణం లోని ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో ఆరెగూడ గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలకు ఆహ్వానించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గానికి ముందుండి నడిపే నాయకత్వానికి సరైన నాయకుడు వచ్చారని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నమ్మి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు చేరిన వారిలో దందేరా మోహన్ రావు, నక్క శంకర్, చాపిలే రాజేందర్, రోహిణి అశోక్, కైశెట్టి విజయ్, పోగుల జనార్ధన్, అనుపర్తుల రాజన్న, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరికయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాయకత్వంలో సిర్పూర్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం అని వారు అన్నారు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గణపతి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గజ్జిరామయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం

### -కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ



**కోదాడ, సెప్టెంబర్ 12(నినాదం):** రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ముందు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లువోలు చిట్టిబాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమ్యా గోచరంగా మారిందని సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి పార్టీ పక్షాన రైతులతో కలిసి ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఈ ధర్నాలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లువోలు చిట్టిబాబు, రామారావు, రాధాకృష్ణ, సత్యనారాయణ, నాగేంద్ర చారి, వరప్రసాద్, లక్ష్మయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు..

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి






### కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 12(నినాదం):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని తిర్యాణి మం డలం గిన్నెదరి గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే ప్రజల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపా రు. అవసరమైన మందుల నిల్వలను అందుబా టులో ఉంచుకోవాలని, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించాలని, విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామంలో గల గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు శాతం, తరగతి గదులు, బోధన పద్ధతులు, మధ్యాహ్న భోజన నాణ్యత అంశాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని, 10వ విద్యార్థులకు గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులను ప్రత్యేకంగా బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు గైరహాజరు కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆశ్రమ పాఠశాలలలో గల పాత వస్తువులను తొలగించాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సందర్శించి విద్యార్థినులకు ఆరోగ్య సమస్యలను పరీక్షించి అవసరమైన మందులు అందజేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థినులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేష్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యా యులు కృష్ణారావు, వైద్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానించిన గ్రామ పెద్దలు



**మిర్యాలగూడ సెప్టెంబర్12( నినాదం):** ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వేములపల్లి మండలం లోని శెట్టిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, తెడ్ల రఘు, చల్లభట్ల మాధవరెడ్డి లను శుక్రవారం నాడు శెట్టిపాలెం గ్రామ పెద్దలు అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ నాయక్, మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, రమాదేవి లతో బాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పాఠశాల శాశ్విత దాత చల్లబోట్ల మాధవ రెడ్డి శుక్రవారం నాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, కంపాస్ బాక్స్, పరీక్ష పాడ్ లు అందజేశారు. ఈ కార్యక్రమం లో వేములపల్లి మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ నాయక్, మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు స్వర్ణలత, రమాదేవి, సత్యనారాయణ తెడ్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

## లౌకిక విలువల కోసం పోరాడిన గొప్పవ్యక్తి సీతారాం ఏచూరీ

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు



**కోదాడ, సెప్టెంబర్ 12(నినాదం):** దేశంలో లౌకిక విలువల కోసం పోరాడిన గొప్పవ్యక్తి సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ... విద్యార్థి ఉద్యమాల నుండి దేశ రాజకీయాల్లో మహోన్నతమైన నాయకుడిగా ఎదిగారని ఆయన అన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలు ఎండగట్టడంలో పార్లమెంటరీ పార్లమెంటరీ ఏతర పోరాటాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని వారన్నారు. ఈ లాంటి మహానుభావుని ఆశయ సాధన కోసం మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మండల కమిటీ సభ్యులు జుట్టుకొండ వీరయ్య, సాదే కోటేశ్వరరావు ,గోపతి బిక్షం, గోపతి గోపయ్య ,వెంపటి శ్రీను, కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు, గోపతి శ్రీను ,వెంపటి నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు

## నకిలీ సిగరెట్లు విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మోసపూరితంగా నకిలీ సిగరెట్లు అమ్ముతున్న వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ నరేష్ కుమార్ తెలిపారు. నకిలీ సిగరెట్లు అమ్ముతున్నారనే సమాచారం మేరకు వారిని పట్టుకొని వారి నుంచి గోల్డ్ ఫ్లేక్ కింగ్స్ ,లైట్స్ కింగ్స్ బ్రాండ్లకు చెందిన ఒక లక్ష 57 వేల ఇరవై రూపాయల విలువైన నకిలీ సిగరెట్లు పట్టుకున్నట్లు తెలిపారు. భూపాలపల్లికి చెందిన కొమురవెల్లి దినేష్, గోదావరిఖనికి చెందిన వేణు ప్రసాద్ లను అరెస్ట్ చేశామని, నకిలీ సిగరెట్ల తయారీలో భాగమైన ఇతర వ్యక్తులను కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## టి న్యూస్ రిపోర్టర్‌పై అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి

**హైదరాబాద్,(నినాదం):** ఖమ్మం జిల్లా టీ న్యూస్ రిపోర్టర్‌పై నమోదు చేసిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బిజిగిరి శ్రీనివాస్, సిరికొండ అగస్టీన్‌లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన పోలీసులే, ఒక పాత్రికేయుని విధులకు ఆటంకం కలిగించడం, రాజ్యాంగంలో పేర్కొన్న భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాయడమే అవుతుందని వారు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని అక్రమ కేసును తొలగించాలని వారు తమ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## అక్రమ కేసులు ఎత్తివేయాలి

### టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) ఆధ్వర్యంలో
### లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావుకు వినతి



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్12 (నినాదం):** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలోని పిఏసీఎస్ కేంద్రం వద్ద యూరియా కొరతతో రైతులు పడే కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వీడియో కవరేజ్‌లో ఉన్న టీయూ డబ్ల్యూయుజ (టీజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఓ న్యూస్ ఛానల్ బ్యూరో వెన్నబోయిన సాంబశివరావుపై అదేవిధంగా వీడియో జర్నలిస్టు,4జి కిట్ టెక్నీషియన్ లపై కొనిజర్ల మండల పోలీసులు పెట్టిన అక్రమ కేసులను పున పరిశీలించి తక్షణమే ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ శుక్రవారం టీయూ డబ్ల్యూ యుజె(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిల ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం పోలీస్ కమీషనర్ కార్యాల యంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూజర్నలిస్టులపైన అకారణంగా పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని అడిషనల్ డిసిపిని కోరారు. లేదంటే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళనల కు పిలుపు నిచ్చేందుకు కార్యాచరణ చేస్తామని అన్నారు.ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచే జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఆయన ఖండించారు. కేసులు పెట్టి జర్నలిస్టుల స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి ,శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ ఉదయ్, హరీష్ వనం నాగయ్య చక్రవర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి గుద్దేటి రమేష్ కార్యదర్శి , రాంబాబు , జిల్లా నాయకులు ఆతోటి శ్రీనివాస్ కోటేశ్వరరావు, తిరుపతి శ్రీనివాసు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, సెప్టెంబర్ 12(నినాదం)** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వ యంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లోనూ ముమ్మరంగా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ అమ్మకాలను పరిశీలించాలని ఆదే శించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్‌కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, పోలీసుశాఖ తరఫున విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని,డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్‌డిడక్షన్ కిట్లు తెప్పించామని, అవసరానికి అనుగుణంగా మరిన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## షేర్ వాల్ టెక్నాలజీతో ఇందిరమ్మ ఇల్లు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలన
వేగవంతంగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి
నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 12 ( నినాదం) :** కేవలం 20 రోజుల్లోనే 6 గురి వర్కర్ల సహాయంతో పక్కా గృహ నిర్మాణం చేయవచ్చని నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదవత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్‌లో షేర్ వాల్ టెక్నాలజీ ఆధారంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ముందుగా పట్టణంలోని 20వ వార్డు ఈదమ్మ గుడి సమీపంలో లబ్ధిదారుడు రవిశంకర్‌కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను సందర్శించారు. ప్రస్తుతం ప్లాస్టరింగ్ పనులు జరుగుతున్నాయని అధికారులు వివరించగా, ఇల్లు ఇంకాఎన్నిరోజుల్లో పూర్తవుతుందో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 15 రోజుల్లోనే నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారుడికి అప్పగించాలని ఆయన సూచించారు.తదుపరి 13వ వార్డు నల్లవెల్లి రోడ్డులో బొంద మల్లమ్మకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఇటుకలు అవసరం లేకుండా కేవలం అల్యూమినియం ఫ్రేమ్‌వర్క్, కాంక్రీట్ గోడలతో కేవలం 20 రోజుల్లోనే ఆరుగురు వర్కర్ల సాయంతో పక్కా ఇల్లు నిర్మించవచ్చని ఆయన వివరించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల నిధుల్లోనే ఈ ఇల్లు నిర్మాణం పూర్తి చేయగలమని తెలిపారు. హౌసింగ్ శాఖ పర్యవేక్షణలో ప్రైవేట్ కంపెనీ ద్వారా ఈ ఇళ్లు నిర్మించబడుతున్నాయని, జిల్లాలో పెద్దకొత్తపల్లి, కోడేరు మండలాల్లో మోడల్‌హౌస్‌ల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని కలెక్టర్ గుర్తుచేశారు. నాగర్‌కర్నూల్ పట్టణానికి మొత్తం 442 ఇందిరమ్మ ఇండ్లనిర్మాణం మంజూరైందని, అందులో ఇప్పటివరకు 248 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. మిగిలిన ఇండ్ల పనులను వెంటనే ప్రారంభించి, నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన హౌసింగ్ అధికారులను ఆదేశించారు. నాగర్ కర్నూల్ పట్టణంలో షేర్‌వాల్ టెక్నాలజీతో 10 ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణాలను కొనసాగిస్తున్నట్లు, మున్సిపల్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు ఈ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ సంగప్ప, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, హౌసింగ్ ఏఈ , తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.





## గంజాయి ముఠా అరెస్టు

### సుమారు రూ.43 లక్షల విలువైన
### 86 కిలోల గంజాయి ప్యాకెట్లు స్వాధీనం
### పట్టుబడిన వారిలో ఎన్డీఆర్ఎఫ్ కానిస్టేబుల్




**దమ్మపేట, సెప్టెంబర్ 12(నినాదం):** మండల పరిధిలో పట్వారిగూడెం గ్రామ శివారులో దమ్మపేట పోలీసులు భారీ గంజాయిని పట్టుకున్నారు. అశ్వారావుపేట సీఐ పింగిలి నాగరాజు సూచనలు మేరకు ఎస్సై సాయికిశోర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బందితో కలిసి పట్వారిగూడెం గ్రామ శివారులో వాహ నాలు తనిఖీలు నిర్వహిస్తుండగా పాల్వంచ నుండి దమ్మపేట వైపు వస్తున్నా టాయోటా ఇన్నో వా కారు నకిలీ నెంబర్ ప్లేట్ తో వస్తున్నట్లు పోలీసులు గమనించారు. ఈక్రమంలో వాహనాన్ని ఆపే ప్రయత్నం చేయగా పారిపోతున్న నిందితులను పోలీసులు ఎంతో చాకచక్యంతో ధైర్యంగా వెంబడించి దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో వాహనంతో పాటు నాలుగు సెల్ ఫోన్లు, ఒక ఐడి కార్డు స్వాధీన పరుచుకున్నారు. పట్టుబడిన మొత్తం 4 బస్తాలలో 40 గంజాయి ప్యాకెట్లు ఒక్కొకటి సుమారు 2 కిలోల చొప్పున 85 కిలోల ఉన్నట్లు దాని విలువ 43 లక్షలు అంచనా వేసినట్లు పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. ఐదుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు పరారిలో ఉన్నారని తెలిపారు.

**గంజాయి రావాణాలో సూత్రదరిగా ఎన్డిఆర్ఎఫ్ కానిస్టేబుల్....**

గంజాయి రవాణా లో పట్టుబడిన వారిలో ఎన్డిఆర్ఎఫ్ కానిస్టేబుల్ గా చెన్నై లో పనిచేస్తున్న పి శివకృష్ణ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆయనే గంజాయి రవాణాకు ముఖ్య సూత్రదరిగా వ్యవహరించినట్లు పోలీసులు తెలి పారు. మిగిలిన నలుగురు ముద్దాయిలు తమిళనాడు కు చెందిన జయరామన్ 24,కృష్ణమూర్తి మారియప్పన్ 23, కంద సామీ రంజిత్ 36, రాము వసంత్ 28, సిబో 45 లుగా గుర్తించారు. మరో ముగ్గురు పరారిలో ఉన్నారని వారిలో ఒడిశా, తమిళనాడు, రాజమండ్రి చెందిన వారు ఉన్నారని వారి కోసం గాలింపు చర్యలు చేపట్టమని తెలిపారు. గంజాయి రవాణా ముఠా ఎంతో ధైర్య సాహసాలతో చాకచక్యంగా పట్టుకున్న దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ని, టాస్క్ ఫోర్స్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ కే వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ వీర, లక్ష్మయ్య, రమేష్, రాజేష్ లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ డీఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

## ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి




### ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి, (నినాదం న్యూస్):** పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్, చార్జి షీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరి శోధన చేసి,కోర్టులలో నెరస్తులకు శిక్షలు పడేవి ధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో Investigation and Building the Case File అంశంలపై పోలీసు అధికారుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .... నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని అన్నా రు. కేసుల దర్యాప్తు ఒక సమగ్ర ప్రక్రియ అని ఎఫ్ఐఆర్ నమోదు నుండి చార్జీషీట్ సిద్ధం చేయడం వరకు ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని అన్నారు. కేసు ఫైల్ తయారీలో ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రంగా సిద్ధం చేస్తేనే కోర్టులో న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో, నాన్ గ్రేవ్ ,క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో,గంజాయి మరే ఇతర మత్తు పదార్థాల కేసులలో పక్కా ప్రొసీజర్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి త్వరగతిన కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. సాక్ష్యాలను సేకరించే సమయంలో తీసుకోవా ల్సిన జాగ్రత్తలు,సీసీటీవీ ఫుటేజీ, డిజిటల్ ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాల ప్రాధాన్యం, సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేసే పద్ధతులు, కొత్త చట్టాలకు సంబంధించిన ముఖ్య నిబంధనలు, చార్జ్‌షీట్ ఫైల్‌ను సక్రమంగా సిద్ధం చేసే విధానం, కేసుల దర్యాప్తులో తలెత్తే సవాళ్లు, వాటిని అధిగమించే పద్ధతులపై ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు దర్యాప్తు విధానంలో మరింత నైపుణ్యాన్నిపెంపొందించడానికి ఉపయోగంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణా కార్యక్రమం లో డిఎస్పి రఘు చంధర్, సి.ఐ లు అనిల్ కుమార్, సురేష్, సుధాకర్, రామ్ నర్సింహ రెడ్డి, రవి, కరుణాకర్ , ఎస్.ఐలు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.



## రాజాసాబ్ షూటింగ్ పార్ట్ పూర్తి

### నటి మాళవికా మోహనన్


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా భారీ సినిమాలతో బిజీగా మారిపోయిన ఆయన, ఇప్పుడు ఓ వినూత్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమా సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటి వరకు యాక్షన్, రొమాన్స్, ఫాంటసీ సినిమాల్లో అలరించిన ప్రభాస్, తన కెరీర్‌లో మొదటి సారి హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ–మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్‌తో కలిసి పనిచేయడం తనకు ప్రత్యేక అనుభవంగా మారిందని ఆమె తాజాగా వెల్లడించింది.ప్రభాస్ చాలా శాంతంగా ఉంటారు. ఆయన వయసు నాకంటే ఎక్కువే అయినా, ఆయనను చూస్తే అలానే అనిపించదు. సహజంగా ఉంటారు. 'రాజా సాబ్'లో మా జంట చాలా బాగా వర్కౌట్ అయిందని ఆమె అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.అయితే పనిలో పనిగా మూవీకి సంబంధించిన అప్‌డేట్ కూడా వచ్చింది. సినిమా కూడా పూర్తయ్యింది. కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉందని పేర్కొంది ఈ బ్యూటీ. ప్రస్తుతం మాళవిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ సరసన మాళవికతో పాటు నిధి అగర్వాల్ మరియు రిద్దీ కుమార్ కూడా కథానాయికలుగా నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్లతో వస్తున్న ఈ ఫామిలీ ఎంట్టంల్గ÷నర్‌లో ప్రతి పాత్రకూ ప్రత్యేకత ఉందని యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 23 ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా 'రాజా సాబ్' నుంచి ఫస్ట్ సాంగ్ రాబోతున్నట్లు– బలమైన సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

NINADAM CINEMA

## సోషల్ మీడియాకు దూరంగా అనుష్క

చాలా రోజుల విరామం తర్వాత ఇటీవల 'ఘాటీ'తో పలకరించారు అనుష్క. కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న ఆమె తాజాగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండనున్నట్లు– ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నట్లు– తెలుపుతూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నా. ఎప్పుడూ స్క్రోలింగ్ చేసే లైఫ్‌కు దూరంగా.. నిజమైన ప్రపంచానికి దగ్గరగా ఉండాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందుకువస్తాను' అని తాను రాసిన లెటర్‌ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క (ఆషఠీశ) ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అభిమానులు చర్చించుకుంటున్నారు. ఇటీవల వచ్చిన 'ఘాటీ' ప్రచారంలోనూ స్వీటి పరోక్షంగా పాల్గొన్నారు. రానా, అల్లు అర్జునలతో ఫోన్‌లో మాట్లాడి సినిమా విశేషాలతో పాటు– కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను కొన్ని రోజులుగా ఎక్కడికీ వెళ్లడం లేదని చెప్పారు. ఇంట్లో జరిగే పెళ్లిళ్లకు కూడా హాజరుకావడం లేదన్నారు. త్వరలోనే అందరి ముందుకువస్తానని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. ఇక క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రలో యాక్షన్ -క్రై–మ్ డ్రామాగా 'ఘాటి' రూపొందింది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆ చిత్రం మిశ్రమ ఫలితాన్ని అందుకుంది.




## మిరాయ్ వీఎఫ్ఎక్స్ అద్భుతం

### సోషల్ మీడియాలో ప్రశంసలు

తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఫాంటసీ ఫిల్మ్ 'మిరాయ్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చింది. దీని వీఎఫ్ఎక్స్‌పై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. వీఎఫ్ఎక్స్ వర్క్ అద్భుతంగా ఉందంటూ నెటిజన్లు చిత్రబృందాన్ని అభినందిస్తున్నారు. తాజాగా దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ పోస్ట్ పెట్టారు. దీని విడుదలకు ముందు విశ్వప్రసాద్ పలు ఇంటర్వ్యూల్లో ఈ సినిమా వీఎఫ్ఎక్స్‌పై ధీమా వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. తాజాగా సినిమా విడుదలయ్యాక ఆయన ఇదే విషయాన్ని ప్రస్తావించారు. 'మా టీ–మ్‌ను చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. -ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కూడా నేను వీఎఫ్ఎక్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాను (ఃసశ ÷ఎఎ÷ృ). ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారు. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిజంగా అసాధారణమైన పనిని చేశారు' అంటూ టీ–మ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమా విడుదల సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. మూవీ టీ–మ్‌కు ఆల్ ది బెస్ట్ చెబుతూ అభిమానులు పోస్టులు పెడుతున్నారు. మంచు మనోజ్ కీలక పాత్రలో కనిపించిన ఈ సినిమాకు మంచు విష్ణు ఆల్ ది బెస్ట్ చెప్పారు. మంచి విజయం సాధించాలని కోరుకున్నారు.

## నిర్మాతలకు తడిసి మోపెడవుతున్న వ్యానిటీ ఖర్చు

### బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా ఆసక్తికర కామెంట్స్



ఈ ఆధునిక కాలంలో సినిమా నిర్మించడం మాత్రం నిర్మాతలకు ఖర్చుతో కూడుకున్న పని. నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. మారు తున్న టెక్నాలజీకి, ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా సినిమాలు తెరకెక్కించే నిర్మాతలకు నటీనటులు, ఇతర విషయాల్లో మాత్రం మెయింటైనెన్స్ పెరుగుతూనే ఉంటుంది. నటీనటుల కోసం సాధార ణంగా వ్యానిటీ వ్యాన్ల ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. అయితే వ్యానిటీ– వ్యాన్ల విషయంలో ప్రత్యేకించి కొందరు స్టార్లు డిమాండ్ చేసే తీరు నిర్మాతలకు తలనొప్పిగా మారుతుందన్నాడు బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా. ఓ పోడ్ కాస్ట్‌లో సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో వైరల్ అవుతున్నాయి. కొం దరు స్టార్ యాక్టర్లు సెట్స్‌లోకి ఆరు వ్యానిటీ–వ్యాన్లలో వస్తారు. వ్యానిటీ–వ్యాన్ల గురించి చెబుతూ.. ఓస్టార్ అయితే తన వ్యక్తిగత అవసరాల కోసం మొదటి వ్యాన్‌ను వినియోగిస్తారు(అందులో దిగంబరంగా కూర్చుం టాడు). మరోవ్యాన్ మేకప్, హెయిర్ స్టెయిల్ కోసం వాడుతుం టారు. మూడోవ్యాన్‌ను మీటింగ్స్ కోసం.. నాలుగో వ్యాన్‌ను జిమ్ కోసం పెట్టుకుంటారు. ఇక కొందరు స్టార్లు చెఫ్‌లు పెట్టుకుంటారు.అన్నివ్యాన్లకోసం పనిచేసే సిబ్బందికి షెల్టర్‌గా ఆరోవ్యానిటీ– వ్యాన్‌ను పెట్టు–కుంటారన్నాడు సంజయ్ గుప్తా. ఇక ఓస్టార్ కపుల్ అయితే ఏకంగా సెట్స్‌కు 11 వ్యానిటీ– వ్యాన్లలో వస్తారు. వాళ్లిద్దరూ ఇంట్లో కలిసి భోజనం చేయరు. వాళ్లిద్దరూ భార్య భర్తలు అయినప్పటికీ వారికి విడివిడిగా కిచెన్ వ్యాన్స్ ఉండటం ఆశ్చర్యమేస్తుందన్నాడు సంజయ్ గుప్తా. ఇక ప్రొఫెషనలిజం మెయిం–టైన్ చేయడంలో అమితాబ్ బచ్చన్‌పై ప్రశంసలు కురిపించాడు సంజయ్ గుప్తా. యాక్టర్లు ఆరు వ్యానిటీ– వ్యాన్లను డిమాండ్ చేయడంపై రాకేశ్ రోషన్, ఫరా ఖాన్ గతంలో ఫిర్యాదులు కూడా చేశారని గుర్తు చేశాడు. స్టార్ స్టేటస్‌లో మునిగిపోయే కొందరి నటీనటుల తీరు నిర్మాతలను ఎంతలా ఇబ్బందులకు గురి చేస్తుందో తెలిపేలా సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇపుడు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి..

## దెయ్యం బ్యాక్ డ్రాప్‌లో మరో మూవీ

### బెల్లంకొండ, అనుపమల కిష్కింధపురి




రాఘవ్ (బెల్లంకొండ సాయిశ్రీనివాస్), మైథిలి (అనుపమ) ప్రేమికులు. ఆ ఇద్దరూ మరొక స్నేహితుడు (సుదర్శన్)తో కలిసి ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌసెస్ టూర్స్‌ని నిర్వహిస్తుం టారు. థ్రిల్ కోరుకునే వాళ్లందరినీ కలిపి ఓ పాడుబడిన బంగ్లాల్లోకి తీసుకెళ్లి అక్కడ దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ థ్రిల్ పంచడమే ఆ టూర్ ఉద్దేశం. అలా ఓసారి 11 మందితో కలిసి కిష్కింధపురి అనే ఊరి పరిసరాల్లో ఉన్న సువర్ణమాయ అనే రేడియో స్టేషన్‌కి వెళతారు. 1989 లోనే పాడుబడిన స్టేషన్ అది. అందులోకి అడుగు పెట్టాక రేడియో నుంచి ఓ వాయిస్ వినిపిస్తుంది. అది దెయ్యంలా మారిన వేదవతి వాయిస్ అని ఆ తర్వాత తెలుస్తుంది. సువర్ణమాయలోకి అడుగుపెట్టిన 11మందిలో ఎవ్వరినీ వదిలిపెట్టనని వార్నింగ్ ఇస్తుంది వేదవతి. చెప్పినట్టుగానేవెంటనే ఆ బృందంలో ముగ్గురు చనిపోతారు. ఆ తర్వాత అందులోని ఓ చిన్నారి టార్గెట్ అవుతుంది. అది పసిగట్టిన రాఘవ్ తన ప్రాణాల్ని అడ్డుపెట్టి దెయ్యానికి ఎదురెళతాడు. అసలు ఆ వేదవతి ఎవరు? ఎందుకు దెయ్యంలా మారింది? సువర్ణమాయ స్టేషన్‌తో ఆమెకున్న సంబంధం ఏమిటి? అందులోకి వెళ్లినవాళ్లని ఎందుకు చంపేస్తోంది?అన్నది చిత్ర కథ.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787